

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital




పరువునష్టం కేసులో రాహుల్‌కు బెయిలు 5

పిల్లల్ని కనండి.. 44 వేలు పట్టుకోండి



Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-8-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 187 పేజీలు: 10+4 వెల: 6.50


## 25శాతం పెంచిన ట్రంప్ ప్రభుత్వం

### రష్యా చమురు కొనుగోళ్లపై ప్రతీకారం

**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుకున్నంతపనీ చేసారు. రష్యా కొనుగోళ్లు నిలిపివేయకపోతే 25 శాతం అదనపు సుంకాలు వేస్తామని హెచ్చరించిన ట్రంప్ 24 గంటల్లోనే తన నిర్ణయాన్ని అమలుచేసారు. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విదించిన అమెరికా అధ్యక్షుడు ఇకపై భారత్‌నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికాలో అదనంగా 25శాతం సుంకాలు వసూలుచేస్తారు. అంటే మొత్తం భారత్‌నుంచి వచ్చే ఉత్పత్తులపై 50శాతం సుంకం పడుతుంది. బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకంచేసారు. రష్యా చమురు కొనుగోళ్లపరంగా అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్ 24 గంటల్లో భారత్‌పై భారీ సుంకాలువేస్తానని ముందురోజు హెచ్చరించిన సంగతి తెలిసిందే. రష్యానుంచి ప్రత్యక్షంగా పరోక్షంగా చమురు కొనుగోళ్లు జరుపుతున్నందువల్లనే ఈసుంకాలు వేసామని ట్రంప్ తన కార్యనిర్వాహక ఉత్తర్వుల్లో స్పష్టంగా వెల్లడించారు.ప్రతీకార సుంకాల్లోభాగంగా ఇప్పటికే విధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమలులోకి వస్తుండగా కొత్తగా విదించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపచేస్తున్నట్లు ట్రంప్ తన ఉత్తర్వుల్లో వివరించారు. ఒకవేళ ఈ సుంకాలకు ప్రతీకారంగా భారత్ ఏదేని సుంకాలు వేయాలని ప్రయత్నిస్తే ఈ ట్యారిఫ్‌లను అద్యక్షుడు సవరించవచ్చని శ్వేతసౌధం ఒకప్రకటన విడుదలచేసింది.

దీనిపై కేంద్రం స్పందనకోసం వాణిజ్యవేత్తలు ఎదురుచూ స్తున్నారు. ఇదిలా ఉంటే తాజా పరిణామాలపై కాంగ్రెస్ స్పందించింది. నరేంద్రమోడీ మిత్రుడు డొనాల్డ్‌ట్రంప్ భారత్‌పై మొత్తంగా 50శాతం సుంకం విధించారని విమర్శించింది. ఇప్పటికైనా ప్రధానిమోడీ ధైర్యంచూపించి ట్రంప్ చర్యలక తగిన సమాధానం ఇవ్వాలని కాంగ్రెస్ తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుచేసింది.

# ఆమోదిస్తారా.. దించమంటారా?

## బిసి రిజర్వేషన్లపై ప్రధాని మోడీని సవాల్ చేసిన సిఎం రేవంత్

**రాహుల్‌ను ప్రధానిని చేసి ఒబిసి కోటా సాధిస్తాం**

**ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాంగ్రెస్ మహాధర్నాలో సిఎం**

**ధర్నాకు ఎందుకు రాలేదని బిఆర్‌ఎస్‌ను అడుగుతున్నా..**

**రిజర్వేషన్లు ఇస్తే గుజరాత్‌కు కడుపుమంట ఎందుకని ప్రశ్న**

**కులగణనతో చరిత్ర సృష్టించాం: సిఎం రేవంత్**



ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బుధవారం మహాధర్నాలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు, నాయకులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు6:** ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని తెలంగాణ సిఎం ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి జంతర్ మంతర్ చౌరస్తా నుంచి నేను సూటిగా సవాల్ విసురుతున్నా, మా డిమాండ్‌ను ఆమోదిస్తారా.. లేకపోతే మిమ్మల్ని(ప్రధాని మోడీ) గద్దె దించి ఎర్రకోటపై మూడు రంగుల జెండా ఎగరేస్తాం..మా నాయకుడు రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేసి.. 42 శాతం ఓబీసీ రిజర్వేషన్లు సాధించుకుంటాం అని పేర్కొన్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాంగ్రెస్ చేపట్టిన ధర్నాలో ఆయన ప్రసంగించారు. అయ్యా నరేంద్ర మోదీ... మీ గుజరాత్ నుంచి గుంట భూమి

>>2



ధర్నాలో డి.సిఎం

## 50% సీలింగ్ ఎత్తివేయడానికి ఆర్డినెన్స్: డి.సిఎం భట్టి

**ఎన్నికల కంటే మాకు రిజర్వేషన్లు ముఖ్యం: పిసిసి చీఫ్ మహేష్**

**హైదారాబాద్, ఆగస్టు 6,ప్రభాతవార్త:** ఎన్నికల కంటే రిజర్వేషన్‌లు మాకు ముఖ్యమని తమిళనాడులో ఎనిమిదిసార్లు స్థానిక ఎన్నికలు జరగలేదని, ప్రధానమంత్రి మోడికి బిసిల బాధ తెలియాలని 50శాతం సీలింగ్ ఎత్తివేయాలని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ

>>2


బిసి రిజర్వేషన్ల ధర్నాకు ఇండియా కూటమి ఎంపీల సంఘీభావం 7

బిసి బిల్లు రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు -రాహుల్ గాంధీ 2




బుధవారం న్యూఢిల్లీలో జితన్‌రామ్ మాంజితో భేటీ అయిన డి.సిఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపి మల్లు రవి తదితరులు

## ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్‌ఎంఇ పార్కులు

**మధిరలో రెండు ఏర్పాటుకు సాయం చేయండి**

### కేంద్ర మంత్రి మాంజిని కోరిన డి.సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు6:** తెలంగాణ రాష్ట్రం ఎంఎస్‌ఎంఈ(మైక్రో, చిన్న, మధ్యతరః పరిశ్రమల)రంగ అభివృద్ధిలో మరో అడుగు ముందుకు వేస్తోంది రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రెండు కొత్త ఎంఎస్‌ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందనీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేంద్ర ఎంఎస్‌ఎంఈ మంత్రి జితన్ రామ్ మాంజీ కి వివరించారు.బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని డిప్యూటీ సీఎంతో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ మల్లు రవి, కలిసి విజ్ఞప్తి చేసి లేఖను అందించారు. ఎంఎస్‌ఎంఈ రంగం సమగ్ర ఆర్థిక ప్రగతికి కీలక క్షేత్రంగా మారుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున, ఖమ్మం జిల్లా మధిర మండలంలోని యెండపల్లి, ఎర్రుపాలెం మండలంలోని రెమిడిచర్ల గ్రామాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాం, వరుసగా 85 ఎకరాలు, 60 ఎకరాల్లో ఈ పార్కులు అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. జాతీయ రహదారి 65 (హైదరాబాద్-విజయవాడ కారిడార్)కు సమీపంలో ఉండటంతో, వీటి భౌగోళిక స్థానం వ్యూహాత్మకంగా

>>2

# కామారెడ్డి కాదు.. అది ముస్లిం డిక్లరేషన్

## ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా

**హిందూ సమాజమంతా కాంగ్రెస్‌పై తిరగబడుతుంది: కేంద్ర మంత్రి బండి సంజయ్**



**హైదరాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు 100%రిజర్వేషన్లు కల్పించేందుకే న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తుందే తప్ప బిసిల కోసం కానేకాదు అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌పై కాంగ్రెస్ మాట తప్పిందని మండిపడ్డారు. మైనారిటీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్‌ను అమలు చేయాలనుకుంటుందని,బిసిలను ఘోరంగా మోసం చేస్తుందన్నారు. అందుకే కాంగ్రెస్‌ధర్నాకు బిసిల మద్దతు కరువైందన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో బిసిలకు పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని, తీరా చూస్తే బిసి బిల్లు పేరుతో అందులో 10%రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టాలనుకుంటుందన్నారు. మిగిలిన 32 శాతం రిజర్వేషన్లను మాత్రమే బిసిలకు ఇవ్వాలనుకుంటుందని, వాస్తవానికి మోడీ ప్రభుత్వం ఇప్పటికే బిసిలకు 27 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ తెచ్చిన బిసి బిల్లువల్ల వారికి ఒరిగేది 5 శాతం రిజర్వేషన్లు మాత్రమే అన్నారు. బిసి బిల్లు ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమయ్యారని, అసలు ఇది బిసి డిక్లరేషన్ కానేకాదు అన్నారు. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్ మాత్రమే అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ కు కాంగ్రెస్ తూట్లు పొడిచిందన్నారు. బిసిలను వంచన చేస్తుందని, పక్కా ప్లాన్ ప్రకారమే తెలంగాణలో మెజారిటీ హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర చేస్తుందన్నారు. ఎందుకంటే ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేసి హిందువులను మైనారిటీలుగా చేసే కుట్రకు కాంగ్రెస్ పాల్పడుతుందని మండిపడ్డారు. ఈ విషయంలో మా లైన్ క్లియర్‌గా ఉంది. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం మత రిజర్వేషన్లకు విరుద్ధమని, మొదటి నుండి ముస్లిం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూనే ఉన్నామని స్పష్టం చేశారు. ఇకనైనా బిసిలకే పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని, లేనిపక్షంలో తప్పనిసరిగా ఈ బిల్లును అడ్డుకుని తీరుతామన్నారు. ఇటాంటి విష వృక్షాన్ని తెలంగాణలో అడ్డుకోకపోతే ఈ విష వృక్షం దేశమంతా విస్తరించే ప్రమాదముందని, తక్షణమే ముస్లిం రిజర్వేషన్లను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పి తీరుతామన్నారు. బిసి సామాజికవర్గంతోపాటు యావత్ హిందూ సమాజమంతా కాంగ్రెస్‌పై తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. బిసిలపట్ల కాంగ్రెస్ మొసలి కన్నీరు కారుస్తోందే తప్ప చిత్తశుద్ధి లేనేలేదు. ఈ దేశాన్ని 50 ఏళ్లకుపైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్కసారైనా బలహీనవర్గాల వ్యక్తిని ప్రధానమంత్రిని చేసిందా? ఎమర్జెన్సీ అనంతరం దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌ను ఛీత్కరిస్తే తెలంగాణలోని దళిత, బడుగు, బలహీనవర్గాల ప్రజలు మెదక్ నుండి ఇందిరాగాంధీని ఎంపిగా గెలిపించి ఆమెకు రాజకీయ పునర్జన్మ ప్రసాదిస్తే గెలిచాక కూడా బిసిలకు ప్రధాని, ముఖ్యమంత్రి పదవులు ఇవ్వకుండా ఆ వర్గాల ప్రజలను అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌దే. 1989లో దేశమంతా కాంగ్రెస్ ఘోర ఓటమి పాలైతే ఉమ్మడి ఏపి నుండి కాంగ్రెస్‌కు 39 స్థానాలను తెలుగు ప్రజలు అందించారు. అట్లాగే 2004, 2009లోనూ కాంగ్రెస్‌కు అత్యధిక సంఖ్యలో ఎంపిలను అందించిన తెలుగు ప్రజలను వంచించిన చరిత్ర కాంగ్రెస్‌దే అన్నారు.

బలవంతపు భూసేకరణపై

# తిరగబడ్డ రైతులు

**సరైన పరిహారం ఇవ్వాలని డిమాండ్**



సర్వేను అడ్డుకుంటున్న రైతులు

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** మాకు న్యాయమైన పరిహారం ఇవ్వండి ప్రాజెక్టు నిర్మాణం పనులను ప్రారంభించుకోండి బలవంతపు భూ సేకరణ సర్వే లు ఆపాలంటూ కాను కూర్తి రైతులు అధికారులను వెనక్కి పంపారు. దామరగిద్ద మండలం మల్ రెడ్డి పల్లి గ్రామ శివారులో నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకం భాగంగా బుధవారం రోజు అధికారులు సర్వేకు దిగగా

>>2

## కర్తవ్యభవన్ ప్రారంభించిన ప్రధాని మోడీ

కేంద్రహోంశాఖ సహా పది శాఖలు అక్కడే

5



## సంచలన వ్యాఖ్యల లోగుట్టు ఏమిటో?

**కాంగ్రెస్‌లో కాక పుట్టిస్తున్న రాజగోపాల్‌రెడ్డి కామెంట్లు**

**రాజీనామా చేస్తానంటూ డికెతో సమావేశం**

**హైదరాబాద్,ఆగస్టు 6,ప్రభాతవార్త:** మునుగోడు ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అసంతృప్తి నిట్టూర్పులతో కాంగ్రెస్‌లో కాకపుట్టిస్తున్నారు. బుధవారం కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌తో కాంగ్రెస్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కర్ణాటక, తెలంగాణలోని రాజకీయ పరిస్థితుల గురించి ఇరువురు చర్చించినట్టు సమాచారం.ే తనకు మంత్రి పదవి ఇస్తానని గతంలో హామీ ఇచ్చిన అంశం డికె శివకుమార్ కు రాజగోపాల్‌రెడ్డి గుర్తుచేశారని తెలిసింది. హైకమాండ్‌తో మాట్లాడి ఇచ్చిన హామీని నిలబెట్టుకొనేలా చేయాలని డికెపై బాధ్యత మోపినట్లు సమాచారం.తనకు మంత్రి పదవి రాకపోవడంపై తీవ్ర అసహనంతో ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ తరచూ సిఎం రేవంత్ రెడ్డిపై విమర్శలకు దిగుతున్నారు. వచ్చే 10 ఏళ్ళు నేనే ముఖ్యమంత్రి అంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలను, జర్నలిస్టుల పట్ల రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేసిన అంశంపై రాజగోపాల్‌రెడ్డి స్పందిస్తు తన అసంతృప్తిని వ్యక్తీకరణ చేస్తున్నారు. తన తర్వాత పార్టీలోకి వచ్చిన వారికి కూడా పదవులు ఇస్తున్నారని హైకమాండ్‌ను కూడా టార్గెట్ చేస్తున్నారు. అవసరం అయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కూడా హెచ్చరించారు. కాంగ్రెస్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో గురువారం సమావేశమవుతానని ఆయన తెలిపారు. కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బహిరంగ వేదికలపై కూడా "మంత్రి పదవి కోసం తాను ఎవరి కాళ్లు మొక్కనని తనకంటే జూనియర్లకు మంత్రి పదవులు ఇచ్చారని, తాను

>>2



## రైళ్లలో 'సిసి' నిఘా

**దేశవ్యాప్తంగా 74వేల బోగీల్లో కెమెరాలు**

**తొలివిడతగా 11వేలు ఏర్పాటు**

**కేంద్రమంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్టు6, ప్రభాతవార్త:** భారత రైల్వేలో ప్రయాణికుల భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం భారీ ప్రణాళికను అమలు చేస్తోంది. ఈ మేరకు తొలివిడతగా వివిధ రైల్వేజోన్ పరిధిలో 11,535 రైల్ భోగీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటుచేసినట్లు రైల్వే

>>2

వేలం ధాన్యం వెలవెల..

# ప్రభుత్వ ఖజనా విలవిల



**క్రిమినల్ కేసులు పెట్టినా దారికిరాని మిల్లర్లు**

**రూ.2359.61కోట్లు ధాన్యం ఇంకా చెల్లించని మిల్లులు**

**153 రైసు మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు**

**హైదరాబాద్,ఆగస్టు6,ప్రభాతవార్త:** కస్టమ్ మిల్లింగ్ రైస్ విధానంలో ధాన్యాన్ని బియ్యంగా చేసి సివిల్ సప్లయ్ కార్పొరేషన్ కు అప్పగించడంలో తెలంగాణలోని మిల్లర్లు ఎడతెగని జాప్యం చేస్తూనే ఉన్నారు.మిల్లర్లు, ఏజెన్సీల మధ్య సయోధ్య లేకపోవడంతో రికవరీ కావడం లేదు. గడువు ముగిసినా ధాన్యం అప్పగించలేదు.2022-23 యాసంగిలో సిఎంఆర్ ను సకాలంలో ఇవ్వలేదు. దీంతో సర్కారు అప్పటి ధాన్యం నిల్వలనువేలం పద్ధతిలో కొన్ని ఆ తర్వాత అనేక ఏజెన్సీలకు అప్పగించింది.వారి ద్వారా బియ్యం తిరిగి సేకరించాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఫలించలేదు. అనేక సార్లు గడువు పెంచుతూ వచ్చారు. జూన్ నెలలోగా బియ్యం అప్పగించాలని ఆదేశించినా రాష్ట్రంలో రెండువేల కోట్ల పైచిలుకు బియ్యం ప్రభుత్వంకు రాలేదు. సిఎంఆర్,ధాన్యంబకాయిల రికవరీపై అధికారులు అయోమయంలో ఉన్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ఉన్నతాధికారులకు అందజేశారు. వారి నుంచి సరైన స్పందన, దిశానిర్దేశం కొరవడటంతో ఏటా రూ.వేల కోట్ల విలువైన ధాన్యం మిల్లుల్లోంచి అక్రమంగా తరలుతోంది. సిఎంఆర్ లక్ష్యం కొండలా పేరుకుపోతోంది. ఈఏడాదిఖరీఫ్ సీజన్ ముగిసేనాటికైనా ధాన్యం, సిఎంఆర్ బకాయిల లెక్క కొలిక్కి వస్తుందా? అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వానికి సుమారు పదహారు వందల కోట్ల బకాయిలు అందకుండా పోతున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన వడ్ల నిల్వలను బియ్యంగా మార్చి ఎప్పుడో పక్కదారి పట్టించడంతో వేలం ధాన్యంను అందించలేదని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ప్రభుత్వం గడువు ఇచ్చిన జూన్ 10తో ముగిసింది. అధికారులు రికవరీ యాక్టు కింద కఠిన చర్యలు చేపట్టకుండా నోటీసులతో సరిపెడుతున్నారు.రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన వడ్లను బియ్యం చేసి ఇవ్వడానికి ప్రభుత్వం మిల్లర్లకు కేటాయిస్తోంది. రైస్ మిల్లులు క్వింటాకు 67 కిలోల బియ్యం తిరిగి అప్పగించాలి. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో 86520 మెట్రిక్ టన్నెల్ బకాయి కి గాను జూన్ 10 గడువులోగా 15శాతం అప్పగించారు . మిల్లర్లు అప్పగించింది పోనూ ఇంకా ఇవ్వాల్సిన ధాన్యం5,04,399 మెట్రిక్ టన్నులు. వాటి విలువ రూ.985.19

>>2



కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా బుధవారం నివాళులర్పిస్తున్న ఢిల్లీ సిఎం రేఖ గుప్తా. చిత్రంలో బిజెపి ఎంపి బన్సూరి స్వరాజ్ తదితరులు

## రైళ్లలో 'సిసి' నిఘా

>> శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. బుధవారం ఢిల్లీలో పార్లమెంట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 74వేల భోగీల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళికను రూపొందించామని తెలిపారు. అదేవిధంగా 15వేల లోకోమోటివ్‌లలో (ఇంజిన్లు) సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నాం. పతి రైలు ఇంజిన్‌లో ఆరు కెమెరాలను అమర్చనున్నారు. ఇంజిన్‌కు ముందు, వెనుక, ఇరువైపులా ఒక్కో కెమెరాతో పాటు రెండు క్యాబిన్‌లలో ఒక్కో కెమెరా ఉంటుందని పేర్కొన్నారు. వీటితో పాటు రెండు డెస్క్ మోంటెడ్ మైక్రోఫోన్‌లు కూడా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ప్రతి భోగీల్లో రెండు ప్రవేశ మార్గాల వద్ద రెండేసి చొప్పున మొత్తం నాలుగు కెమెరాలను బిగించనున్నట్లు చెప్పారు. కెమెరాలన్నీ ఉన్నతమైన నాణ్యతా ప్రమాణాలతో ఉంటాయని, ఎస్‌టీక్యూసీ సర్టిఫికేషన్‌తో పాటు ఆర్‌డీఎస్‌ఓ నిర్దేశాలకు అనుగుణంగా వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న రైళ్లలో కూడా ఈ కెమెరాలు స్పష్టమైన ఫుటేజ్‌ను అందిస్తాయి. భోగీల డోర్ల వద్ద ఉండే ఉమ్మడి ప్రదేశాల్లో మాత్రమే కెమెరాలను అమర్చడం వల్ల ప్రయాణికుల వ్యక్తిగత గోప్యతకు ఎలాంటి భంగం వాటిల్లదని వెల్లడించారు. రైళ్లలో అసాంఘిక కార్యకలాపాలు, విధ్వంసం, దొంగతనాలను అరికట్టడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని అన్నారు. నేరాల దర్యాప్తులో కూడా ఈ ఫుటేజ్ ఎంతగానో ఉపయోగ పడుతుంది. సాంకేతికతను ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తున్నామని, భవిష్యత్తులో రియల్ టైమ్ మానిటరింగ్, ఏఐ, ఆధారిత వ్యవస్థలను కూడా పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా తక్కువ, మధ్యతరగతి ఆదాయ వర్గాల ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు రానున్న ఐదేళ్లలో 17,000 నాన్‌ఏసీ (జనరల్/స్లీపర్) కోచ్‌లను అందుబాటులోకి తేనున్నామని, గత ఆర్థిక సంవత్సరంలోనే సుదూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో 1,250 జనరల్ భోగీలను అదనంగా చేర్చినట్లు మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

## బిసి బిల్లు రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు

### కాంగ్రెస్ మహాధర్నాపై రాహుల్ స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు6:** కులగణన ఆధారంగా సామాజిక న్యాయం కోరుతున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వం,కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బీసీ ధర్నాపై ఆయన ఎక్స్ వేదిగా స్పందించారు. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలనే డిమాండ్‌తో ధర్నా జరిగినట్లు చెప్పారు. కాంగ్రెస్ మహాధర్నాకు రాష్ట్రపతి స్పందిస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు అవుతుందన్నారు. ఈ పోరాటం కేవలం తెలంగాణ కోసమే కాదు, దేశంలోని అణగారిన వర్గాలందరి కోసమన్నారు. ధర్నాకు హాజరైన ఇండియా కూటమి నేతలకు ధన్యవాదాలు అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. కాగా, ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హాజరు కాలేకపోయారు. ఇదే రోజు జెఎంఎం నేత సిబు సొరెన్ అంత్యక్రియలకు ఆయన వెళ్లారు.

## రాష్ట్రపతి ఆమోదించేదాకా పోరాటం ఆగదు: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు6:** తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు ఇప్పటికీ రాష్ట్రపతి ఆమోదానికి ఎదురుచూస్తున్నాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలనుకున్న ప్రయత్నాలు విఫలమయ్యాయని, అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా నిరాకరించడంలో కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి ఉండొచ్చన్న అనుమానం ఉందని వెల్లడించారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన కాంగ్రెస్ మహా ధర్నాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అప్పాయింట్‌మెంట్ ఇవ్వొద్దని రాష్ట్రపతిపై ప్రధాని మోదీ ఒత్తిడి తెచ్చారనేది తమ అనుమానమని అన్నారు. రాష్ట్రపతి ఆమోదం లభించేవరకు తమ పోరాటం ఆగదని రేవంత్ స్పష్టం చేశారు. బీసీలకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

## భూసేకరణపై తిరగబడ్డ రైతులు

>> భూ నిర్వాసితులకు న్యాయం చేసేదాకా సర్వే చేయొద్దని అడ్డుకోవడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట కొడంగల్ నాకు రెండు కళ్ళ గా అని చెప్పి ఈ రోజు కొడంగల్ భూనిర్వాసితులకు అధిక ధర చెల్లించి మా నారాయణపేట జిల్లా రైతులకు ఎందుకు తక్కువ ధర ఇస్తున్నారని అధికారులను నిలదీశారు. ఇక్కడ ప్రాంతంలో రైతులకు ఉపాధి కుటుంబాన్ని బతికించుకోవాలన్న వ్యవసాయ భూమి ఒక్కటే దిక్కు భూమి కోల్పోయి భవిషత్ ఎలా బ్రతికేది ప్రాజెక్ట్ కింద భూమిని కోల్పోయిన రైతు కుటుంబానికి కనీసం ఇంటికి ఒక ఉద్యోగం ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో రెవెన్యూ, పోలీస్ అధికారులు వెనుదిరిగారు మధ్యాహ్నం రెండున్నర గంటలకు దామరగిద్ద మండల కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నామని ఆర్డిఓ రామచంద్రనాయక్, డి.ఎస్.పి లింగయ్య తెలిపారు. భూనిర్వస్థల సంఘం అధ్యక్షులు జి వెంకట్రామిరెడ్డి సలహాదారులు గోపాల్ పాల్గొని మాట్లాడుతూ భూ నిర్వాసితులకు న్యాయం చేసే వరకు పనులు ప్రారంభించవద్దని అధికారులకు తెలియజేశారు. మార్కెట్ ధరకనుగుణంగా భూనిర్వశితులకు ఎకరముకు 50 లక్షలు రూపాయలు చొప్పున పరిహారము ఇవ్వాలని కోరారు. అధికారులు సర్వే దిగుతున్నారు అని రైతులకు భూ నిర్వాసితులకు తెలియగానే మల్ రెడ్డి పల్లి, కానుకుర్తి గడి మున్కన్ పల్లి భూ నిర్వాసితులు పెద్ద ఎత్తున మల్ రెడ్డి పల్లి చెరువు దగ్గరికి చేరుకున్నారు మాకు న్యాయం చేసే వరకు సర్వే చేసేది లేదని రైతులు అడ్డంగా కూర్చున్నారు. బలవంతంగా భూమిని సేకరించడాన్ని ఆపాలని అనేక రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని, రైతులకు సరైన పరిహారం చెల్లించాలని వారు కోరుతున్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులు భూమిని కోల్పోతున్న రైతులు న్యాయమైన పరిహారం కోసం ఆందోళన చేస్తున్నారు. రైతులు, రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు బలవంతంగా భూమిని సేకరించడాన్ని వ్యతిరేకిస్తు. వారు భూమిని సేకరించే ముందు రైతుల సమ్మతి తీసుకోవాలని, 2013 భూసేకరణ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## లోగుట్టు ఏమిటో?

>> ప్రజల కోసం పనిచేసినప్పటికీ తనకు మంత్రి పదవి ఇవ్వకుండా మొండి చెయ్యి చూపారని" వ్యాఖ్యానిస్తున్నారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్ లో వివాదాన్ని రేకెత్తించాయి. ఈ వ్యాఖ్యలపై మల్లు రవి స్పందిస్తూరాజగోపాల్ రెడ్డి పార్టీ అంతర్గత వ్యవహారాలపై బహిరంగంగా మాట్లాడటం సరికాదని, ఇటువంటి అంశాలను పార్టీ హైకమాండ్ పరిష్కరిస్తుందని అన్నారు. గురు వారం మరోసారి కోమటిరెడ్డితో భేటీ అయ్యి, సమస్యను సానుకూలంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని అన్నారు. మరోవైపు జూబ్లిహిల్స్ తనను కలిసిన డిజిటల్ మీడియా ప్రతినిధలుతో మాట్లాడుతూ వలసవాదులపై వివాదాస్పదవ్యాఖ్యలు చేశారు. అందులో కూడానర్మగర్భంగా సిఎంను లక్ష్యంగా చేసుకొనే వ్యాఖ్యలు ఉన్నాయి. ఇరువైమంది సీమాంధ్ర పెట్టుబడుదారులు ఇప్పటికి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారుసమయం వచ్చినప్పుడు వారి బండారం బయట పెడతా అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణ సంపద లూటీ విషయంలో, కాంట్రాక్టుల విషయంలో , భూముల విషయంలో, ఇసుక మాఫియా విషయంలో గాని తెలంగాణ ప్రాంతానికి, ప్రజలకు అన్యాయం చేసే య్యం చేసే పని ఎవరు చేసినా బహిరంగంగా మాట్లాడతా అన్నారు. మునుపటి ప్రభుత్వం మాదిరిగా సీమాంధ్ర పెట్టుబడిదారులు వచ్చి తెలంగాణలో కోట్ల రూపాయలు దోచుకుంటామంటే కుదరదు అవసరమైతే ఇంకో పోరాటం చేస్తాం, భయపడేది లేదని అధికారాన్ని అడ్డం పెట్టుకుని దోపిడీ చేస్తమంటే చూస్తూ ఊరుకోం ,పదవుల కోసం దిగజారి ప్రవర్తించేది లేదని, ప్రజల కోసం ఎటువంటి త్యాగమైనా చేస్తామని అన్నారు తెలంగాణ సమాజానికి, పేద ప్రజలకు అండగా ఉండాలి అన్న లక్ష్యంతో రాజకీయాలలో ఉన్నాను, అటువంటి నన్ను మంత్రి పదవి రాలేదని వ్యాఖ్యలు చేసే కొంత మంది వ్యక్తులకు నాది ఒకటే సమాధానం అన్నారు. నేనే బీఆర్ఎస్ లకు పోతే కేసీఆర్ ఎప్పుడో మంత్రి పదవి ఇచ్చే టోడు అన్నారు. పదవుల కోసం పాకులాడే వ్యక్తినైతే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా ఎందుకు చేస్తా అని ప్రశ్నించారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వాన్ని మునుగోడు కాళ్ల దగ్గరకు తీసుకువచ్చాను, పదవి కావాలంటే బీజేపీ నుంచి ఎంపీగా, ఎమ్మెల్యేగా గెలిచి ఉండేవాన్ని అన్నారు. తెలంగాణ డిజిటల్ మీడియా అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసిన సందర్భంగా మాట్లాడుతూ సొంత పార్టీ నేతలపై కూడా విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి పోరాటం చేస్తున్న, ప్రజల పక్షాన పని చేస్తా, తనకు పదవి రావడం 20 నెలలు ఆలస్యమైనా బాధ లేదు కానీ ఈ ప్రభుత్వం లో ఉన్న పెద్దలు భాష మార్చుకుని ప్రజల పక్షాన నిర్ణయాలు తీసుకోవాలని, వీలైనంత త్వరగా ఖాళీగా ఉన్న మంత్రి పదవులు భర్తీ చేయాలని, త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలని సూచించారు.

### వారం - వర్జ్యం

07-08-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి మ.2.24
పూర్వాషాఢ మ.1.57
వర్జ్యం : రా.10.06-11.44
దు.ఉ.10.06-10.57, 2) మ.3.13-4.04
శుభసమయం:ఉ.6.30-7.15
రాహుకాలం - మ.1.30-3.00

### వార్తాఫలం

**మేషం:** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. కుటుంబ సభ్యులతో కలిసి విహారయాత్రలు చేస్తారు.

**వృషభం:** పేరు ప్రఖ్యాతులకోసం విశేషంగా శ్రమిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**మిథునం:** కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. భూవివాదాలు పరిష్కారమవుతాయి.

**కర్కాటకం :** మానసిక వత్తిడులనుండి బయటపడతారు. గృహనిర్మాణాలకు శ్రీకారంచుడతారు.

**సింహం:** నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. నూతన కార్యక్రమాలకు ప్రారంభిస్తారు.

**కన్య :** పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి.

**తుల :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** నూతన ప్రయత్నాలలో పురోగతి సాధిస్తారు. కష్టానికి ఫలితం దక్కుతుంది.

**ధనుస్సు:** పట్టుదలతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు. అప్రయత్నంగా అవకాశాలు పొందుతారు.

**మకరం:** ఉద్యోగ, విద్యావకాశాలు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి కొద్దిపాటి ఒడిదుడుకులుగా ఉంటుంది.

**కుంభం:** కుటుంబసభ్యుల సహాయం అందుకుంటారు. నూతన పెట్టుబడులకు అనుకూల కాలం.

**మీనం :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఆమోదిస్తారా.. దించమంటారా?

>> మేం అడగలేదు.. మీ పోరుబందర్ పోర్టు నుంచి చుక్క నీరు అడగలేదు..మా తెలంగాణ రాష్ట్రంలో మా గడ్డపై మా బలహీన వర్గాల సోదరులకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చుకుంటామని అడిగితే ..మీ గుజరాత్ కు వచ్చిన కడుపుమంట ఏంటి? మా బిల్లులను తుంగలో తొక్కే అధికారం ఎవరిచ్చారు? అని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు న్యాయం చేయాలన్న ఆలోచన మోదీకి లేదు. ఆయన ఆలోచన ఎలా ఉన్నా..ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్ రెడ్డి, రాంచందర్ రావు, బండి సంజయ్‌కు ఏమైంది? మీరు మళ్లీ తెలంగాణకు రారా.. మా బలహీన వర్గాల ఓట్లు అడగరా..? తెలంగాణ రాష్ట్ర ప్రజలతో మీ అవసరం తీరిందా.. మీ బంధం తెగిపోయిందా?పేరు బంధం తెంచుకున్న టీఆరెస్ పేగు బంధం కూడా తెంచుకుందా.. మీరెందుకు మోదీతో అంటకాగుతున్నారు? ఇవాళ ఈ ధర్నాకు మీరెందుకు రాలేదని బీఆరెస్ ని అడుగుతున్నా అని ప్రశ్నించారు. బీజేపీ వాళ్లు మోదీ మోచేతి నీళ్లు తాగుతుండొచ్చు.. కానీ బీఆరెస్ వాళ్ళు మోదీ చెప్పులు మోసి బతుకుతున్నారా? అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ కలవడానికి ఢిల్లీ వచ్చానని ఓ సన్నాసి మాట్లాడిండు.. రేవంత్ జంతర్ మంతర్‌లో డ్రామా చేస్తుండని అంటుండు,మన దీక్ష వాళ్లకు డ్రామాలా కనిపిస్తుంది..ఆయన పేరు డ్రామారావు.. డ్రామా నీ ఇంట్లో ఉంది.. నీ ఒంట్లో ఉంది.. నీ రక్తంలో ఉంది.. ని పేరులో ఉంది మీ మొత్తం కుటుంబమే డ్రామాలు వేసి బతికే కుటుంబం మాకు డ్రామాలు అవసరం లేదు అని వ్యాఖ్యానించారు. మాకు చిత్తశుద్ధి ఉంది. అందుకే కులగణన నిర్వహించాం. వందేళ్ల సమస్యకు ఒక్క ఏడాదిలోనే పరిష్కారం చూపించాం నువ్వా మా చిత్తశుద్ధిని శంకించేది, మీ ఇంట్లోనే ఒకరు బీసీకి అనుకూలమంటే ఒకరు వ్యతిరేకమంటున్నారు.. అటు ఇటు కానివాళ్ళు కూడా నా గురించి మాట్లాడుతున్నరు అని పేర్కొన్నారు. తెలంగాణ మోడల్, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దేశ రాజకీయాల్లో సునామీ సృష్టించబోతుంది ఆ సునామీలో ఎన్డీఏ బంగాళఖాతంలో కలవబోతోంది. మోదీ కుర్చీ దిగబోతున్నారు..అటల్ బిహారీ వాజ్ పయి, ఆరెస్సెస్ చేయలేని పనిని 2029 ఎన్నికల్లో మా నాయకుడు రాహుల్ గాంధీ చేసి చూపిస్తారు అని పేర్కొన్నారు. ఎన్నికల యుద్ధంలో మోదీ ఓడించి గద్దె దింపుతాం. జంతర్ మంతర్ సాక్షిగా ఇదే మా శపథం మోదీ పేరుతోనే ఎన్నికలకు రండి. బీజేపీకి 150 కంటే ఒక్క సీటు ఎక్కువ రానివ్వం, రాహుల్‌ని గెలిపించి దేశానికి ప్రధానిని చేస్తామని అన్నారు. విద్య, ఉద్యోగాలలో, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని.. మా ప్రభుత్వం శాసనసభలో రెండు బిల్లులను ఆమోదించి కేంద్రానికి పంపించామని చెప్పారు. 2018 లో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ బలహీనవర్గాల మీద కక్షగట్టి రిజర్వేషన్లను 50 శాతానికి మించకుండా ఉండేలా తెలంగాణ రాష్ట్రంలో చట్టం తెచ్చారు. ఈనాడు మనం 50శాతానికి పైగా రిజర్వేషన్లు ఇవ్వాలంటే.. ఆనాడు కేసీఆర్ చేసిన చట్టం ఇప్పుడు గుదిబండగా మారిందన్నారు. తెలంగాణలో బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగిస్తూ మా మంత్రివర్గం ఆర్డినెన్స్ పాస్ చేసి గవర్నర్ కు పంపించాం రెండు బిల్లులను, ఆర్డినెన్స్‌ను గవర్నర్ రాష్ట్రపతికి పంపించారని చెప్పారు. రెండు బిల్లులు పంపించి నాలుగు నెలలు పూర్తయినా రాష్ట్రపతి ఆమోదముద్ర పడలేదన్నారు. మోదీ, బీజేపీ ఈ బిల్లులను అడ్డుకుని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తుంటే, గల్లీలో ఉండలేక ఢిల్లీలోనే తేల్చుకుందామని ఇక్కడికి వచ్చాం.. మోదీ మెడలు వంచైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికే ఈ ధర్నా చేపట్టామన్నారు. హైదరాబాద్ లో ధర్నా చేస్తే కేవలం తెలంగాణ రాష్ట్రం లోని రాజకీయ నాయకుల మద్దతు ఉంటుంది, జంతర్ మంతర్ వేదికగా నిర్వహిస్తున్న ఈ ధర్నాకు దేశవ్యాప్తంగా ఇండియా కూటమికి చెందిన నాయకులంతా మద్దతుగా నిలిచారని చెప్పారు. వంద మంది పైగా పార్లమెంటు సభ్యులు, వేలాదిగా తరలివచ్చిన మిమ్మల్ని చూశాక సంపూర్ణ విశ్వాసం కలిగిందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో కులగణన నిర్వహించామని చెప్పారు. వందేళ్లలో 300కు పైగా ముఖ్యమంత్రులు చేయలేనిది.. మీ అందరి సహకారంతో తెలంగాణలో చేయగలిగామని చెప్పారు. ఏ ముఖ్యమంత్రికి రాని అవకాశం తెలంగాణ ముఖ్యమంత్రిగా నాకు ఈ అవకాశం దక్కింది ఇది చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని కులగణతో పాటు బీసీలకు శాతం రిజర్వేషన్ల చట్టాన్ని చేసి ఢిల్లీకి సవాలు విసిరాం, మన పోటీ, సవాల్ రిజర్వేషన్లకు అడ్డుపడ్డ కేసీఆరో, బండి సంజయో, కిషన్ రెడ్డినో , రాంచందర్ రావుతోనో కాదు.. మన సవాల్ ఢిల్లీ మీద.. నరేంద్ర మోదీ మీద.. భారత ప్రభుత్వంపై అని స్పష్టం చేశారు.

## 50% సీలింగ్ ఎత్తివేయడానికి ఆర్డినెన్స్

>> మహేష్‌కుమార్ అన్నారు. బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాలో టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బిడ్డ కిషన్ రెడ్డి ఎస్సీలు ఎస్టీలు బిసిల మద్దతు లేకుండా సికింద్రాబాద్ లో నామినేషన్ వేయగలవా? అని సవాల్ చేశారు. రేవంత్ మొనగాడు ఆయన నిర్ణయంతో మోడీ పరేషాన్ లో ఉండగా కిషన్ రెడ్డి, మిగతా బిజెపి ప్రజా ప్రతినిధులు చోటా మోటా నాయకులు 42 శాతం బిసిరిజర్వేషన్ల ను సపోర్ట్ చేయలేక,వ్యతిరేకించలేక లొసుగులు వెతికే పనిలో పడ్డారని గౌడ్ మండిపడ్డారు. బండి సంజయ్ బిసిల పేరిట గెలిచి సిగ్గు లేకుండా కిషన్ రెడ్డికి వత్తాసు పలుకుతున్నావు . మతాన్ని అడ్డుపెట్టుకొని గెలవడం కిషన్ రెడ్డి తో పాటు బిజెపి నేతలకు అలవాటుగా మారింది. చేతగాని దద్దమ్మలు బిజెపి నేతలని దూషించారు. బిజెపి నేతలు సాయంత్రం అయితే ముస్లింల జపం చేస్తారని అన్నారు. కిషన్ రెడ్డి మీ ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్ లో ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తున్నామన్న వీడియో ఒకసారి చూడని సలహా ఇచ్చారు. ఉత్తరప్రదేశ్‌లో ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తున్నారు దాని గురించి స్టడీ చెయ్ కిషన్ రెడ్డి అని మహేష్‌కుమార్ ఆదేశించారు. ఒక్కమాటలో చెప్పాలంటే రేవంత్ రెడ్డి మొనగాడు అని అభివర్ణించారు. రాజకీయంగా ఓ సంచలన నిర్ణయం తీసుకోవాలంటే దమ్ము, ధైర్యం ఉండాలని అన్నారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కాంగ్రెస్ సైనికుడిలా సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ కినమ్మిన బంటులా సిఎం రేవంత్ రెడ్డి కుల సర్వేకు శ్రీకారం చుట్టారని తెలిపారు. రేవంత్‌రెడ్డి ఏలాంటి చట్టపరమైన అడ్డంకులు ఏర్పడకుండా కుల సర్వేను శాస్త్రీయబద్ధంగా నిర్వహించారు.. తెలంగాణలో కుల సర్వేతో 57 శాతం బిసిలు ఉన్నారని ఆఫీషియల్ డాక్యుమెంట్ ఇవ్వడం ఆషామాషి కాదు,. కులసర్వేతో యావద్దేశానికి దిక్సూచి రోల్ మోడల్ గా తెలంగాణ మారింది. కామారెడ్డి డిక్లరేషన్ కి కట్టుబడి బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు దేశంలో రాహుల్ గాంధీ ఎక్కడ మాట్లాడిన తెలంగాణ కుల సర్వే అంశం లేకుండా మాట్లాడడం లేదని సంతోషం వ్యక్తం చేశారు.

**ఎఐసిసి కార్యదర్శి తెలంగాణ ఇంచార్జీ మీనాక్షినటరాజన్**

వినోభా భావే లాంటి వారు భూములు పంచి గాంధేయవాదం చూపించారని, ప్రస్తుతం సామాజిక హక్కుల ను రేవంత్ రెడ్డి పంచుతున్నారని ఎఐసిసి కార్యదర్శి తెలంగాణ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ అన్నారు. తెలంగాణ రెడ్డి ముఖ్యమంత్రి బిసిల కోసం గళం విప్పారని ఆమె కొనియాడారు. ప్రపంచంలోనే తెలంగాణలో జరిగిన కులగణన మరెక్కడా జరగలేదని కితాబునిచ్చారు మనకు వచ్చే హక్కు కాబట్టే తెలంగాణ ప్రభుత్వం ఇస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరినీ అభివృద్ధి వైపు నడిపించేందుకు రాహుల్ గాంధీ కులగణన నిర్ణయం తీసుకున్నారని ఆమె తెలిపారు. నిజమైన బిసిలకు ఒక్క అవకాశం మిరాకిల్స్ చేసేవారని అప్పుడు ట్రంప్ లాంటి వారికి తెలంగాణ మోడల్



ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బుధవారం మహాధర్నాలో ప్రసంగిస్తున్న ఎన్సీపి ఎంపి సుప్రియా సూలే. చిత్రంలో సిఎం రేవంత్, డిఎంకె ఎంపి కనిమొళి తదితరులు

ఏంటో భారతదేశం విలువ ఏంటో తెలుస్తుందని ఆమె అన్నారు. మన హక్కుల సాధనకోసం కంకణం కట్టుకోవడానికి ఢిల్లీకి వచ్చామని తెలిపారు

**ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మల్లు..** కులగణన, 42శాతం బిసి రిజర్వేషన్‌లతో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారుతోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బిసిల రిజర్వేషన్ బిల్లుకు మద్దతు లభిస్తుందని ఆశిస్తున్నానని భట్టి ఆశాభావం వ్యక్తంచేశారు. తెలంగాణలో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ పెంచాలని మాతో గొంతుకలపడాని కాంగ్రెస్ ఎంపిలతో పాటు, వివిధ రాష్ట్రాలకు చెందిన ఎంపిలు ధర్నా వద్దకు వచ్చి మద్దతు తెలిపారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన చట్టబద్ధమైన పనులు పూర్తి చేసాం, పార్లమెంట్లో చర్చ కోసం మన ఎంపీలు అడ్జెండ్మెంట్ మోషన్ ఇచ్చి మాట్లాడుతున్నారు, రాష్ట్ర ప్రభుత్వం తన పనిని పూర్తి చేసింది కేంద్రమే ఆమోదముద్ర వేయాలి అన్నారు. బిసిల రిజర్వేషన్ అంశం కాంగ్రెస్, బిజెపి పార్టీలకు సంబంధించింది కాదు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినదనీ డిప్యూటీ సీఎం అన్నారు. తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారింది, తెలంగాణ రైజింగ్.. రైజింగ్ అన్నారు. బిల్లు పంపిన తర్వాత ఆర్డినెన్స్ ఏంటని అవగాహన లేని కొందరు నేతలు మాట్లాడుతున్నారు కానీస్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ మించకుండా బిఆర్ఎస్ నేతలు పెట్టిన పరిమితిని తొలగించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా ఆర్డినెన్స్ తెచ్చిందనీ డిప్యూటీ సీఎం వివరించారు.

**బిసి రిజర్వేషన్ పెంచకపోతే బిజెపికి పుట్టగతులు ఉండవు: సీతక్క**

పారిశ్రామికీకరణ,సాంకేతిక యుగంలో బిసి కులవృత్తులకు ఉపాధి కరువయ్యిందని,అందుకే జీవనోపాదులు కష్టంగా మారిన ఆయా వర్గాల జనాభా వెనకబాటు ప్రాతిపదికన ఇతర రంగాల్లోకి వారిని తీసుకొని వచ్చేందుకు చేయూత ఇవ్వడానికి రిజర్వేషన్ కల్పించాల్సిన అవరం ఏర్పడిందని వాస్తవికతను విస్మరించి బిసి రిజర్వేషన్ల పెంపెంపుకు సహకరించకపోతే బిజెపికి దేశరాజకీయ చిత్రపటంపై పుట్టగతులు ఉండవని మంత్రి దనసూరి అనసూయ (సీతక్క) వ్యాఖ్యానించారు. మోడి పేరకే బిసి,ఆయన డీఎన్ ఏలో బిసి వ్యతిరేక భావజాలం ఉందని విమర్శించారు. బిజెపికి వెనకబడిన తరగతుల ఓట్లు కావాలి తప్ప వారి హక్కులు, ఆత్మగౌరవం పట్టవు అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

**మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ..** బిసిలు వెనకబడ్డ వారు కాదు వెనక్కి నెట్టివేయబడ్డ వారు ఎవరంతో.. వారికంతా రావాల్సిందే అని మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపు నిచ్చారు. రాహుల్ గాంధీ గారు ఇచ్చిన మాట ప్రకారం దేశానికే ఆదర్శంగా తెలంగాణలో కులగణన చేశామని తెలిపారు .బిసి 42 శాతం రిజర్వేషన్లు హక్కుగా వారికి దక్కాల్సిందే క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని అసెంబ్లీలో ఆమోదం తెలిపి గవర్నర్ వద్దకు పంపామని అన్నారు. బిజెపి గల్లీలో ఒక మాట, ఢిల్లీలో ఒక మాట మాట్లాడుతున్నారు. అగ్రవర్ణ ముఖ్యమంత్రి, మంత్రులం మీతో పాటు ఇక్కడ ఉన్నామంటే బిసిలకు న్యాయం చేయడం కోసమే అని ఆయన భరోసా ఇచ్చారు. ఖచ్చితంగా బిసిల న్యాయమైన డిమాండ్ నెరవేర్చేందుకు మేమెప్పుడూ మద్దతుగానే ఉంటామని తెలిపారు.

**మంత్రి కొండ సురేఖ..** రాహుల్ గాంధీ పోరాటం వల్లే జనగణన లో కులగణన జరుగుతుందని మంత్రి కొండ సురేఖ అన్నారు. అన్ని రాష్ట్రాల్లో కుల గణన చేయాలి అని డిమాండ్ వస్తోందని ఆమె చెప్పారు 42శాతం బిల్లు ఆమోదం తెలిపే వరకు పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. బండి సంజయ్ బిసి బిడ్డ అంటాడు ఎందుకు బిల్లు గురించి మాట్లాడటం లేదు, ఆర్ కృష్ణయ్య ఎంపి పదవి రాగానే గొంతు మూగపోయిందా అని ప్రశ్నించారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్..** సామాజిక న్యాయంకు చాంఫియన్ కాంగ్రెస్‌పార్టీ రాహుల్‌గాంధీ అని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శాసన సభలో ఆమోదించి పార్లమెంట్ లో ముస్లింల పేరు మీద మోకాలడ్డుతున్నారని, బిఆర్ఎస్ సమగ్ర సర్వే లో పాల్గొనకుండా ముసలి కన్నీరు కారూస్తున్నారని విమర్శించారు. ఇందిరా సహాని కేసులో కోర్టులు గాని న్యాయ స్థానాలు చెప్పిన మనకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకున్న సమాచారం మేరకు మనం అన్ని రకాల రిజర్వేషన్లు అమలు చేసుకునే విధంగా బిల్లులను చట్టం చేసుకున్నామని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగన ధర్నాలో సిఎం రేవంత్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్, ఇండియా కూటమికి చెందిన 70 మందికి పైగా ఎంపీలు, 50 మందికిపైగా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## వేలం ధాన్యం వెలవెల.. ప్రభుత్వ ఖజానా విలవిల

>> కోట్లు. ఇందులో వనపర్తి జిల్లా మిల్లర్ల నుంచి రూ.421.77 కోట్లు, నాగర్ కర్నూల్ జిల్లా నుంచి రూ.222.19 కోట్లు , మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.141.17కోట్లు, నారయణపేటలలో రూ.136.18 కోట్లు జోగులాంబ గద్వాలలో 63.88 కోట్లు రావాల్సి ఉంది. కరీంనగర్ జిల్లాలో 218511 మె.ట ధాన్యం బకాయి ఉండగా 124660 మె.ట మాత్రమే తిరిగి రాబట్టినారు. ఇంకా 93844మె.టధాన్యం బకాయి రావాల్సి ఉంది. నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికీ, సిఎంఆర్ బకాయిలు రూ.300 కోట్లు పేరుకుపోయాయి. రైసు మిల్లర్ల మాయాజాలానికి ప్రభుత్వం చిత్తవుతోంది. ధాన్యం బకాయిలు వసూలు కోసం క్రిమినల్ కేసులు పెట్టినా మిల్లర్లు దారికి రావడంలేదు. తెలంగాణ వ్యాప్తంగా 153 రైసుమిల్లు యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినా ఇంకా రూ.2359.61కోట్ల విలువగలిగిన ధాన్యం చెల్లించడంలేదు.. ప్రభుత్వ ఆదేశాల మేర కు క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నట్లు ఆ శాఖ అధికారులు ప్రకటించడమే కాకుండా 25 జిల్లాలోని రైసుమిల్లులపై కేసులు నమోదు చేవారు. నిజామాబాద్ జిల్లాలో 48 మంది మిల్లర్లు రూ.270 కోట్ల సీఎంఆర్ బకాయిపడ్డారు. వీరిలో 32 మంది కోర్టులను ఆశ్రయించారు. జిల్లాలో సిఎంఆర్ తో పాటు వేలం ధాన్యం బకాయిలు మొత్తం రూ.570 కోట్ల వరకు ఉండటం గమనార్హం. గత పదేళ్ల నుంచి ఈ విషయమై మిల్లర్లపై కేసులు నమోదు చేస్తూ వస్తున్నా. తదనంతరం చర్యలు ఉండటం లేదు. "2024-25" వానాకాలం సంబంధించి 34 శాతం, రబీ సీజన్లో 28 శాతం సిఎంఆర్ మాత్రమే అందింది. ఓ మాజీ ప్రజాప్రతినిధికి చెందిన మిల్లుల నుంచి రూ.60 కోట్ల విలువ చేసే బియ్యం రెండేళ్ల దాటినా అందలేదు. ఈ నేపథ్యంలో అధికారులు రూ.10 కోట్ల జరిమానా విధించారు. అయినా ఎలాంటి స్పందన లేదు. భద్రాద్రి కొత్తగూడెంలో 1 రైసుమిల్లుపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. హనుమకొండ జిల్లాలో 11, జగిత్యాల4, జనగామ2, జయశంకర్‌భూపాలపల్లి2, జోగులాంబగద్వాల 3, కామరెడ్డి2, కరీంనగర్4, ఖమ్మం1, మహబూబాబాద్4, మంచిర్యాల1, మెదక్12, ములుగు1, నాగర్‌కర్నూల్ 6, నల్లగొండ3, నారాయణపేట6, నిర్మల్7, నిజామాబాద్20, పెద్దపల్లి 4, రంగారెడ్డి1, సిద్దిపేట 5, సూర్యపేట 11, వనపర్తి 16, వరంగల్25, యాదాద్రి భువనగిరి 1 చొప్పన కేసులు నమోదైనాయి. సిఎంఆర్ ఇవ్వడంలో జాప్యం చేసే వారికి భవిష్యత్తులోనూ ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు. రాబోయే రోజుల్లో అలాంటి వారికి ధాన్యం కేటాయింపులు సైతం ఉండబోవని స్పష్టం చేస్తున్నారు. రైస్‌మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టడంతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారు. దీంతో మిల్లుల రైస్‌మిల్లుల యాజమాన్యాల్లో వణకుమొదలైంది. అత్యధికంగా వరంగల్ జిల్లాలో 25 రైసుమిల్లులపై క్రిమినల్‌కేసులు నమోదు కాగా, రెండోస్థానంలో నిజామాబాద్ రైసుమిల్లర్లు నిలిచిఉన్నారు. వనపర్తి 16కేసులతో మూడో స్థానంలోఉంది. మెదక్, హనుమకొండ, సూర్యపేటలో 11 చొప్పన క్రిమినల్ కేసులు నమోదైనాయి.

## ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఇ పార్కులు

>> ఉంది. సమీప పట్టణాలు, రైల్వే నెట్‌వర్క్‌లు, పోర్టులతో అనుసంధానం ఉందనీ తెలిపారు. ఈ పార్కుల అభివృద్ధి ద్వారా ఆ ప్రాంత యువతకు, ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు చెందిన యువతకు పారిశ్రామిక అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. ఈ పార్కులు వివిధ తయారీ రంగాలకు అనుకూలంగా అభివృద్ధి చేయబడి, కనీసం 5,000 ప్రత్యక్ష, 15,000 పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించగలవనే అంచనాలతో ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రికి వివరించారు.

ఎంఎస్ఎంఈ-సిడిపి పథకం కింద ఈ పార్కుల అభివృద్ధికి ఆర్థిక సహాయానికి ప్రాజెక్ట్ ప్రతిపాదనలు పంపించేందుకు ముందస్తు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. తెలంగాణలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తుంది. ఎంఎస్ఎంఈ-సిడిపి పథకం కింద కేంద్ర నుంచి ఆర్థిక సహాయం ఆశిస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర మంత్రికి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఎంఎస్ఎంఈ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతిష్టాత్మక ప్రణాళికను రూపొందించింది.

రాష్ట్రంలోని ప్రతి ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో (మొత్తం 119) చిన్న స్థాయి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలతో కూడిన ఎంఎస్ఎంఈ పార్క్‌ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుందనీ, ఈ పార్కులు, చిన్న స్థాయి పారిశ్రామిక సంస్థలు తమ వ్యాపారాలను ప్రారంభించి, నడిపించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అనుకూలమైన పారిశ్రామిక వాతావరణాన్ని అందించనున్నాయి అని కేంద్రమంత్రికి తెలిపారు.

# నేడు గోవాలో జాతీయ ఓబిసి మహాసభ

## హాజరుకానున్న గోవా,మహారాష్ట్ర సిఎంలు: జాజుల వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 6,ప్రభాతవార్త:** గోవా రాష్ట్రంలోని డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆడిటోరియంలో గురువారం పదవ జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాసభకు ముఖ్య అతిథులుగా గోవా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవిస్, మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు నాన్న పటేలే,మాజీమంత్రి,ఎంపీ ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తోపాటు దేశంలోని అఖిల పక్ష పార్టీల నాయకులు, దేశవ్యాప్తంగా ఉన్న సామాజిక ఉద్యమకారులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ నుండి వెయ్యి మంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ జాగృతా దివస్

## సైబర్ నేరాల కట్టడికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని టిజిసిఎస్‌బి డైరక్టర్ శిఖా గోయల్ వెల్లడి




బంజారాహిల్స్‌లోని టిజిసిఎస్‌బి కార్యాలయంలో సైబర్ జాగృతా దివస్ కార్యక్రమంలో ఎన్‌సిసి విద్యార్థులతో కలిసి పాల్గొన్న పోలీసు అధికారులు.

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సైబర్ నేరాలను నివారించేందుకు, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ జాగృతా దివస్ పేరిట ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని పోలీసు విభాగాల్లో గల పాఠశాలలు, కాలేజిలలో 577 సైబర్ అవగాహన కార్యక్రమాలను ఒకేసారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలలో వేలాది మంది విద్యార్థులతో పాటు విద్యావేత్తలు, సైబర్ నేరాలపై అవగాహన కలిగిన నిపుణులు పాల్గొన్ని సైబర్ నేరాలను ఎలా నివారించాలనే దానిపై చర్చాగోష్టి నిర్వహించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. దీంతో పాటు ప్రతీ పోలీసు యూనిట్ తమ పరిధిలోని విద్యా సంస్థలతో కలిపి ముఖ్యమైన అంశాలపై విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, ఐటెంటిటి థెఫ్ట్, లోన్ మోసాలు, ప్రకటనల మోసాలు, ఆన్‌లైన్ భద్రతా మోసాలకు సంబంధించి వాటిపై నిపుణులు విపులంగా వివరించారు. దీంతో పాటు విద్యార్థులకు సైబర్ సేఫ్టీ క్విజ్‌లు, సైబర్ క్రైం అంశాలపై చిన్నపాటి నాటకాలు, రెండు నిమిషాల అవగాహన రీల్స్, పోస్టర్ మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించి వీటిలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ తరహా కార్యక్రమాల వల్ల రేపటి పౌరులైన విద్యార్థుల్లో సైబర్ నేరాలపై మరింత అవగాహన కలుగుతుందని, దీంతో పాటు నేరాల నివారణకు ఎలా వ్యవహరించాలనే దానిపై వారికి మంచి ఆలోచన వస్తుందని టిజిసిఎస్‌బి డైరక్టర్ శిఖా గోయల్ తెలిపారు. ఈ సందర్బంగా అవగాహన కార్యక్రమాల్లో జిల్లా పోలీసు అధికారుల, ఎస్ హెచ్‌ఓలు గెస్ట్ స్పీకర్లుగా వ్యవహరించడంతో పాటు జడ్జిలుగా వుండి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో గెలిచిన పోస్టర్లు, నినాదాలు, ముఖ్యమైన సైబర్ భద్రతా సందేశాలు విద్యాసంస్థల సైబర్ ఫ్రీ వాల్‌లో ప్రదర్శించేందుకు ఆదేశాలు జారీ చేశారు. కాగా బుధవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సైబర్ జాగృతా దివస్‌ను పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాల్లో ముఖ్యాంశాలను సోషల్ మీడియాలో షేర్ చేయనున్నారు. కాగా రాష్ట్రంలో ఒకేరోజు సైబర్ నేరాల నివారణకు సంబంధించి 577 కార్యక్రమాలు జరగడం ఇదే తొలిసారిగా టిజిసిఎస్‌బి డైరక్టర్ శిఖా గోయల్ తెలిపారు. ప్రజలతో మమేకం అయ్యేందుకు దోహదం చేస్తుందని ఆమె తెలిపారు.

# నటుడు విజయ్ దేవరకొండను నాలుగు గంటలు ప్రశ్నించిన ఇడి

## తాను గేమింగ్ యాప్‌నే ప్రమోట్ చేశానని వెల్లడి



**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన బెట్టింగ్ యాప్‌కు సంబంధించి దక్షిణాది సినీతారలను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారించడం కొనసాగుతూనే వుంది. గత నెల 30వ తేదీన ప్రకాష్ రాజ్‌ను ఐదు గంటల పాటు విచారించిన హై దరాబాద్ ఈడీ విభాగం అధికారులు బుధవారం విజయ్ దేవరకొండను నాలుగున్నర గంటలపాటు విచారించారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ తన బ్యాంకుల లావాదేవీలను, తాను ఏ యాప్‌తో ఒప్పందం కుదుర్చు కున్నానో? దాని వివరాలు, ఆ సంస్థ నుంచి తీసుకున్న నగదు వివరాలను ఈడీ అధికారులకు అందజేశారు. కాగా విచారణ అనంతరం విజయ్ దేవరకొండ మీడియాతో మాట్లాడుతూ బెట్టింగ్ యాప్‌లో తన పేరు రావడంతో విచారణకు హాజరైనట్లు తెలిపారు. అయితే భారత్‌లో బెట్టింగ్ యాప్ ఒక్కటే లేదని గేమింగ్ యాప్ కూడా వుందని ఆయన తెలిపారు. తాను బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేయలేదని, ఎ23అనే గేమింగ్ యాప్ కోసం పనిచేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ రెండుయాప్‌లకు ఒకదానితో మరొకదానికి సంబంధంలేదని ఆయన తెలిపారు. దేశంలో చాలా రాష్ట్రాల్లో గేమింగ్ యాప్స్‌కు చట్టబద్దత వుందని, ఈ యాప్స్ నుంచి జీఎస్‌టితో పాటు ఆయా రాష్ట్రాలు స్థానిక పన్నులను కూడా వసూలు చేస్తున్నారని, వీటికి ఆయా రాష్ట్రాలు రిజిస్ట్రేషన్ లైసెన్స్ ఇస్తున్నాయని విజయ్ దేవరకొండ తెలిపారు. కాగా ఇదే కేసులో రానాతో పాటు మంచు లక్ష్మీలను కూడా ఈడీ అధికారులు విచారించనున్నారు.

# గొలుసు చోరీ కేసులో నేరగాడి అరెస్టు

## నిందితుడిపై 26 క్రిమినల్ కేసులున్నట్లు వెల్లడించిన పోలీసులు

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో విఐపి జోన్‌లో కాంగ్రెస్ ఎంపి ఆర్.సుధ గత సోమవారం ఉదయం ఆరున్నర గంటల సమయంలో వాకింగ్ చేస్తుండగా ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కుని రెప్పపాటులో ఉడాయించిన నేరగాడిని పోలీసులు అరెస్టు చేయడంతో పాటు అతని వద్ద నుంచి బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. ఎంపి మెడలో గొలుసును స్నాచింగ్‌కు పాల్పడ్డ నేరగాడిని సోహన్ రావత్ (24)గా గుర్తించారు. నిందితుడు దక్షిణ, తూర్పు ఢిల్లీలోని ఓక్లాకు చెందిన వాడుగా తేలింది. ఢిల్లీలోని చెక్ రిపబ్లిక్ కార్యాలయం సమీ పంలో గల చాణక్యపూరి వద్ద ఫుల్‌ఫేస్ హెల్మెట్ ధరించి స్కూటర్‌పై వచ్చిన రావత్ స్నాచింగ్‌కు పాల్పడగా ఈ సందర్భంగా ఎంపి సుధ మెడకు గాయం అయ్యింది. ఈ ఘటనపై ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి రంగంలో దిగిన ఢిల్లీ పోలీసులు, సౌత్ ఢిల్లీ పోలీసులు నేరగాడిని పట్టుకునేందుకు సంయుక్తంగా ఆపరేషన్ చేబట్టారు.

# కనిమొళిని కలిసిన మంత్రి సీతక్క మేయర్ సుధారాణి

## ఇరు రాష్ట్రాల్లో అమలవుతున్న పథకాల అమలు పురోగతిపై చర్చ



**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :** డి ఎం కే కు చెందిన లోక్ సభ సభ్యురాలు కనిమొళిని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను ఇరువురు నేతలు పంచుకున్నారు. అనంతరం కనిమొళి సీతక్కను తమిళనాడు రావాలని ఆహ్వానించారు. ఈ ఆహ్వానంపట్ల సీతక్క ఎంపికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేంద్ర సర్వీసుల్లో గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ వర్షిణి

**హైదరాబాద్, అగస్టు 6, ప్రభాతవార్త**

తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి అలుగు వర్షిణి కేంద్ర సర్వీసుల్లోకి అడుగుపెడుతున్నారు. నాలుగు సంవత్సరాల పాటు ఆమె కేంద్ర సర్వీసుల్లో కొనసాగనున్నారు. ఈ మేరకు కేంద్రం కేటాయించిన బాధ్యతల్లో మూడు వారాల్లోగా జాయిన్ అవ్వాలని వర్షిణికి ఆదేశాలు అందాయి. కాగా ప్రస్తుతం ఆమె తెలంగాణ ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీగా పనిచేసున్నారు. అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఇందులో భాగంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఇంఛార్జ్ సెక్రటరీగావిధులు నిర్వహిస్తున్నారు.

# కాళేశ్వరంపై అసెంబ్లీలో చర్చ జరగాలి

## కెసిఆర్ ప్రజలకు వాస్తవాలను తెలియజెప్పాలి

## నత్తనడకన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు

## సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న చాడా

**మహబూబ్‌నగర్ బ్యూరో/జడ్చర్ల,ఆగస్టు 6 ప్రభాత వార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై జస్టిస్ పిసి గోష్ కమిషన్ రిపోర్ట్‌పై బయట చర్చలు చేయడం కాదు అసెంబ్లీలో చర్చలు జరగాలని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని గౌడ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సిపిఐ జిల్లా మహాసభల్లో చాడ వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో మాట్లాడుతూ. కాళేశ్వరంపై గోష్ కమిషన్ రిపోర్ట్ పై మంత్రి వర్గం సమావేశమై చర్చించి ఈ అంశంపై అసెంబ్లీలో చర్చించాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. అసెంబ్లీలో కాళేశ్వరంపై తీర్మానం చర్చల్లో అప్పటి ముఖ్యమంత్రి ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ తప్పనిసరిగా పాల్గొని వాస్తవాలను ప్రజలకు తెలపాలని అన్న మంత్రివర్గం ఆమోదం లేకుండా కాళేశ్వరం నిర్మాణం జరిగిందని కాళేశ్వరం కాదు కూలేశ్వరం అయిందా అని, కాళేశ్వరం కమిషన్ కాదు కాంగ్రెస్ కమిషన్ అని బయట రకరకాల చర్చలు జరుగుతున్నాయని బయట చర్చలు కాదు, అసెంబ్లీలో చర్చలు చేస్తే ప్రజలు ఎవరు ఏంటి అనేది గుర్తిస్తారని అన్నారు. బీసీలకు 42 రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో చేస్తుంది ధర్నాకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని కేంద్ర ప్రభుత్వంకూడా ఈ అంశంపై నాన్చకుండా త్వరగా ఆమోదం తెలపాలన్నారు. సినీ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తున్నామని మొండిగా వ్యవహరిస్తున్న నిర్మాతల మండలిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారి సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలని ఆయన డిమాండ్‌చేశారు. సినీ కార్మికుల సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

# నేలరాలిన అరుణతార 'అయోధ్య'

## భారీ ర్యాలీతో సూర్యాపేట నుంచి మణుగూరు చేరుకున్న పార్థివదేహం

## ఘననివాళి అర్పించిన సిపిఐ నేతలు, అభిమానులు



బొల్లోజు అయోధ్యాచారి(ఫైల్)

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, ఆగస్టు 6 :** సూర్యాపేట నేషనల్‌హైవేపై బుధవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ వెళుతున్న సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మంజిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బొల్లోజు అయోధ్యాచారి సంఘటనా స్థలం నుంచి ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందారు. స్వంత వాహనంలో హైదరాబాద్ వెళ్లే క్రమంలో ఎదురుగా వెళుతున్న లారీ బ్రేక్ వేయడంతో అయోధ్య ప్రయాణిస్తున్న కారువేగం అదుపులోకి రాక లారీని ఢీకొని మృతిచెందారు. వాహనం నడుపుతున్న డ్రైవర్ రమేష్ గాయాలపాలు కాగా అతన్ని ఆస్పత్రికి తరలించి వైద్యచికిత్సలు అందిస్తున్నారు. సీపీఐ అంటే అయోధ్య, అయోధ్య అంటే సీపీఐ అనేరీతిన పార్టీకి పర్యాయపదంగా రాజకీయంలో ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన బొల్లోజు అయోధ్యాచారి బుధవారం తెల్లవారు జామున ఓ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఉమ్మడి ఖమ్మంజిల్లా ఓ కరుడుకట్టిన కమ్యూని స్టును కోల్పోయింది. అరుణతారలా వెలుగొందిన అయోధ్య నేలరాలి నింగికి ఎగసిన తరుణాన్ని భారతకమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయ కత్వం జీర్ణించుకోలేకపోయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రామా నుజవరం గ్రామానికి చెందిన బి.అయోధ్యాచారి భారతకమ్యూనిస్టు ఉద్యమంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. ఐదు దశా బ్దాల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని సామాన్య కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా ఎదిగిన తీరు ప్రతి కమ్యూనిస్టుకు స్ఫూర్తినిస్తుందనడంలో అతిశయోక్తిలేదు. వామపక్ష ఉద్యమాలలో భాగంగా భూమికోసం, భుక్తికోసం జరిగిన అనేక పోరా టాలలో మణుగూరు ప్రాంతంలో తానే ముం దుండి నడిపించిన అనేక కార్యక్రమాలు ఆయన భావిరాజకీయ జీవితానికి బంగారు బాటలు వేశాయి. తెలంగాణ ఆవిర్భావం తర్వాత కూడా జరిగిన మూడుశాసనసభ ఎన్నికల్లో స్థానికంగా పినపాక నియోజకవర్గ అభ్యర్థుల గెలుపులో అయోధ్య కీలకపాత్ర పోషించారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన రాజకీయ చైతన్యసారధి, సీపీఐ పార్టీ సీనియర్ నేతల్లో ఒకరిగా ఉంటూ మారుమూల పల్లె నుంచి రాష్ట్రస్థాయి రాజకీయా ల్లో కీలకభూమిక పోషించే స్థాయికి ఎదిగిన అరుణతారగా అయోధ్య చరిత్ర భారతకమ్యూ నిస్టు పార్టీలో చిరకాలం నిలిచిపోతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు. బుధవారం సాయంత్రం భారీ ర్యాలీతో అయోధ్య పార్థివదేహాన్ని మణుగూరు కమ్యూనిస్టు పార్టీ కార్యాలయానికి తరలించిన నేతలు ఆయనకు ఘననివాళి అర్పించారు. సీపీఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షాబీర్‌పాష, మాజీ శాసనస భ్యులు చందా లింగయ్యదొర, తాటి వెంకటేశ్వర్లు, రేగా కాంతారావు, మాజీ జడ్పీటీసీలు పోశం నర్సింహారావు, శ్రీలతారెడ్డి, మాజీ ఎంపీపీ పాయం ప్రమీల, రావులపల్లి రాంప్ర సాద్, సీపీఐ పార్టీ నేతలు సరెడ్డి పుల్లారెడ్డి, రాజబాబు, కాంగ్రెస్‌నేతలు కూచిపూడి బాబు పాల్గొన్నారు.

# సృష్టి కేసులో కొనసాగుతున్న అరెస్ట్‌ల పరంపర

## పోలీసుల అదుపులో తాజాగా మరో 9 మంది ఏజెంట్లు


## మరోసారి డాక్టర్ నమ్రత కస్టడీ కొరుతూ పిటిషన్!

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌లోని యూనివర్సల్ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ కేసులో అరెస్ట్‌ల పరంపర కొనసాగుతుంది. ఇప్పటివరకు 17 మందిని అరెస్ట్ చేసిన గోపాలపురం పోలీసులు తాజాగా బుధవారం మరో 9మందిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు ఈ కేసులో అరెస్టైన నిందితుల సంఖ్య 26కి చేరింది. త్వరలోనే మరికొన్ని అరెస్ట్‌లు ఉంటాయని పోలీసులు పేర్కొన్నారు. సృష్టి అక్రమ సరోగసీ, చైల్డ్ ట్రాఫికింగ్ కేసులో తవ్వేకొద్ది సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయనే చెప్పాలి. ఈ కేసులో తాజాగా మరో షాకింగ్ విషయాన్ని పోలీసులు గుర్తించినట్లు సమాచారం.డాక్టర్ నమ్రత సరోగసీ పేరుతో సుమారు 80మంది శిశువులను విక్రయించినట్లు గుర్తించారు. ఇట్టి విషయాన్ని డాక్టర్ నమ్రత కూడా ఒప్పుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. వేర్వేరు ప్రాంతాల నుంచి పిల్లలను సేకరించామని అందరికీ డబ్బులు ఇచ్చే పిల్లలను కొనుగోలు చేశామని నమ్రత చెప్పిందన్నారు. పిల్లలను కొనుగోలు చేసిన ఏజెంట్ల వివరాలు మాత్రం లేవని డాక్టర్ చెప్పారని, అయితే 80మంది పిల్లల తల్లిదండ్రుల వివరాలపై ఆరా తీసేందుకు డాక్టర్ నమ్రతను మరోసారి కస్టడీకి ఇవ్వాలని గోపాలపురం పోలీసులుకోర్టులో కస్టడీ పిటిషన్ దాఖలు చేసినట్టు సమాచారం. మరోవైపు ఈ కేసులో ఏ16గా ఉన్న నిందితురాలు ఉన్నడాక్టర్ విద్యుల్లతకు సికింద్రాబాద్ కోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది.

**ప్రముఖ డాక్టర్ల పేరుతో లెటర్ హెడ్‌ల వినియోగం..**

సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత తన ఆసుపత్రి అనుమతులు రద్దు అవడం, రెన్యువల్‌కు అనుమతి లభించకపోవడంతో సికింద్రాబాద్‌కు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ పేరుతో లెటర్ హెడ్‌లను వాడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో తన పేరుతో ఉన్న లెటర్ హెడ్ చూసి గైనకాలజిస్ట్ ఆశ్చర్యానికి గురయ్యారట. అక్రమంగా తన పేరుతో ఉన్న లెటర్ హెడ్ వాడినందుకు ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని సదరు డాక్టర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గోపాలపురం పోలీసులు తెలిపారు.

# అన్నారం కోల్డ్ స్టోరేజ్ లో అగ్నిప్రమాదం



**గుమ్మడిదల ఆగస్టు 6,ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల పుర పాలక సంఘ, అన్నారం గ్రామం పరిధిలోని గుబ్బ కోల్డ్ స్టోరేజ్ పరిశ్రమలో బుధవారం సాయంత్రం అగ్నిప్రమాదంసంభవించింది. పరిశ్ర మలో మంటలు ఉవ్వెత్తున ఎగిసి పడటంతో తక్కువ సమయంలో, భారీ ఎత్తున . మంటల కారణంగా దట్టమైన పొగలు చుట్టుపక్కల ప్రాంతాన్ని కమ్మేశాయి . సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ప్రమాద ఘటనకు సంబంధించి సమాచారం ఇవ్వడానికి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికు లతో పాటు పరిశ్రమ యాజమాన్యా ప్రతినిధులు ఎవరు అందుబాటులో లేరు. ఈ విషయమై జిన్నారం సీఐ నయముద్దీన్ మాట్లాడుతూ అగ్నిప్రమాదం జరిగిందని ఫైరింజనులతో మంటను అదుపులోకి తీసుకొచ్చామని అన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

టెండర్ ప్రకటన నం. 68-72-DRM_W_HYB_25 తేది : 04.08.2025 PUB/0940

భారత రాష్ట్రపతి తరపున డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు 26.08.2025 యొక్క 15.00గం. వరకు క్రింది పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ టెండర్‌లు ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నం: 68_DRM_W_HYB_25. పని యొక్క పేరు: A-హైదరాబాద్ డివిజన్: ADEN/KCG యొక్క పరిధి క్రింద సర్వీస్ భవనాలకు పార్కింగ్ షెడ్‌లు మరియు మరుగుదొడ్లు, అంతర్గత సర్వీస్ రోడ్లు, ప్లింత్ రక్షణ పనులు, నీటి సరఫరా ఏర్పాట్లు, కారుతున్న పై కప్పు, డ్రైన్‌కు అభివృద్ధిలు, వర్క్ B-హైదరాబాద్ డివిజన్: ADEN/KRNT యొక్క పరిధి క్రింద సర్వీస్ భవనాలకు పార్కింగ్ షెడ్‌లు మరియు మరుగుదొడ్లు, అంతర్గత సర్వీస్ రోడ్లు, ప్లింత్ రక్షణ పనులు, నీటి సరఫరా ఏర్పాట్లు, కారుతున్న పై కప్పు, డ్రైన్‌కు అభివృద్ధిలు. సుమారు విలువ (రూ.లు): 4,98,10,027.00, బయానా : (రూ): 3,99,100.00.

టెండర్ నం: 69_DRM_W_HYB_25. పని యొక్క పేరు: 2025-26 సంవత్సరానికి ADEN/EII/HYB యొక్క అధీనంలో SSE/W/WS/LGD యొక్క పరిధి క్రింద SC/ల్యాబ్ ఆయిల్ ఫిల్టర్ ప్లాంట్ మరియు STC/SC, స్క్రాప్ డిపో, లాలాగూడ M&E స్టోర్స్, క్యారేజీ వర్క్ షాప్ వద్ద అన్ని సర్వీస్ భవనాల యొక్క వార్షిక మరమ్మతులు/నిర్వహణ. సుమారు విలువ (రూ.లు): 2,30,00,004.00, బయానా : (రూ): 2,65,000.00.

టెండర్ నం: 70_DRM_W_HYB_25. పని యొక్క పేరు: A) CH/LGD వద్ద ఫిజియోథెరపీ వార్డు, OPD మెడికల్ స్టోర్, వార్డ్ నం. 5 & 9 కొరకు న్యూ డక్టబుల్ ఎయిర్ కండిషనింగ్ సిస్టమ్ ఏర్పాటుకు అవసరమైన పునర్నిర్మాణ పనులు-CH B) MoTలో HVAC ఆధారిత సిస్టమ్‌తో AC సిస్టమ్ ఆధారిత ప్రస్తుతం వున్న నాన్-ఇన్వెర్టర్ యొక్క స్థాయి పెంపుదల C) CH/LGD లో గైనిక్ వార్డ్‌లో కొడాల్ లైఫ్ పూర్తయిన AC ప్లాంట్ సిస్టమ్ యొక్క రిప్లేస్‌మెంట్. సుమారు విలువ (రూ.లు): 1,22,51,356.00, బయానా : (రూ): 2,11,300.00.

టెండర్ నం: 71_DRM_W_HYB_25. పని యొక్క పేరు: SC-MUE సెక్షన్: SSE/P.W/NZB పరిధి క్రింద వివిధ లొకేషన్‌ల వద్ద ఫెన్స్ మరమ్మతు పనులకు ప్రతిపాదన. సుమారు విలువ (రూ.లు): 1,57,59,030.00. బయానా : (రూ): 2,28,800.00.

టెండర్ నం: 72_DRM_W_HYB_25. పని యొక్క పేరు: SSE/W/GOC పరిధి క్రింద హైదరాబాద్ భవన్ యొక్క మూడవ అంతస్తుపై ADEE/TRD ఛాంబర్స్ మరియు Sr.DEE/TRD యొక్క ప్రతిపాదిత వసతి సౌకర్యం. 2) రైల్ నిలయం 'బి' బ్లాక్ వద్ద, (జి+1 అంతస్తులు) PCME కార్యాలయం వద్ద లిఫ్ట్ ఏర్పాటు. 3) రైల్ నిలయం, 'బి' బ్లాక్ వద్ద, గ్రౌండ్ ఫ్లోర్ మీడియా ఎడ్రెసింగ్ రూమ్/స్టూడియో పునర్నిర్మాణం. 4) SSE/W/MLY పరిధి క్రింద 7BN/RPSF/MLY వద్ద MT శాఖ యొక్క మైనర్ పనులు మరియు అనుబంధ వర్క్ షాప్ భవనం యొక్క పునర్నిర్మాణం, VC సౌకర్యంతో కాన్ఫరెన్స్ హాల్ యొక్క అప్‌డేటింగ్ మరియు క్లర్క్‌ల డీలింగ్‌కు వ్యక్తిగత డెస్కులతో అడ్మినిస్ట్రేటివ్ భవనం యొక్క పునర్నిర్మాణం. సుమారు విలువ (రూ.లు): 94,04,015.00, బయానా : (రూ): 1,88,100.00.

సీనియర్ DEN/Co-ord/ హైదరాబాద్.

టెండర్ ప్రకటన నం. 05-GS-SC-11-25-OT తేది: 04.08.2025 PUB/0941

భారత రాష్ట్రపతి తరపున CAO/C/RSP/SCR-ENGINEERING/ దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ వారు 26.08.2025 యొక్క 15:00గం. వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా క్రింది పనులకు బహిరంగ టెండర్‌లు ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నం: 05-GS-SC-II-25-OT. పని యొక్క పేరు: అమృత్ స్టేషన్ పథకం క్రింద బాసర (BSX) స్టేషన్ వద్ద లిఫ్టులు మరియు ఎస్కలేటర్‌ల ఏర్పాటు మరియు FOB వెడల్పు 12.00m యొక్క నిర్మాణ ప్రతిపాదన. ప్రకటిత విలువ (రూ): 12,73,97,395.33. బయానా : (రూ): 7,87,000.00.

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ www.ireps.gov.in వీక్షించండి.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్/గతి శక్తి/ హైదరాబాద్.

టెండర్ నం. GTL-EM-09-25-26 తేది: 04.08.2025 PUB/0942

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/గుంతకల్ వారు క్రింది పనులకు ఇ-టెండర్‌లు ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నం: GTL-EM-09-2025-26. పని యొక్క పేరు: గుంతకల్ డివిజన్– TPTY కోచింగ్ నిర్వహణ సౌకర్యాలకు అభివృద్ధిలు విద్యుత్ ఏర్పాట్లు. సుమారు విలువ (రూ): 33,56,402.91.

ముగింపు తేదీ మరియు సమయం : 26.08.2025 15:00గం. వద్ద

టెండర్ బిడ్డింగ్‌కు మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. టెండర్ యొక్క సవరణ ఏదైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది. గమనిక: ఈ ఇ-టెండర్ బిడ్/పాల్గొనటానికి టెండర్‌దారుడు చెల్లుబాటు కలిగివున్న DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) తప్పక కలిగివుండవలెను.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్.

A1159

తదుపరి టెండరు నిబంధనలు /వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad

O. A. No. 417 of 2025

Between:
Axis Bank Ltd., Applicant
And
Mrs. Mutyala Bhargava Teja Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
Mr. Mutyala Bhargava Teja S/o. Venkataramana, Aged about 29 years, Occ: Business R/o. Flat No. 205, Sai Splendid Apts, JV Colony, Gachibowli, Hyderabad - 500032
Also at: Mr. Mutyala Bhargava Teja, C/o. Tech Mahendra, Sez Road, Jubilee Enclave, Madhapur, Hyderabad - 500081. ....Defendant/s

Please take the summons in the above O.A. No. 417/2025 filed by the applicant for recovery of money of Rs.21,33,608/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 09/09/2025.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application; iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 09-09-2025 at 10.30 a.m at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this Day 05th of August, 2025.

(By order of the Court) Sd/- Signature of the Officer Authorised to issue summons

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad

O. A. No. 251 of 2025

AXIS Bank Limited ..Applicant
And
Mr. G Veera Gangadhara Kasi ....Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

Mr. G Veera Gangadhara Kasi S/o.Veerabrahmam Aged About 36 Years, Occ: Private Employ, H. No. 4-32-1170/2/60, 2nd Floor, Shirdi Nagar, Phase 2, Allwyn Colony, Kukatpally, Hyderabad - 500072.
Also at: Mr. G Veera Gangadhara Kasi C/o. Delicatessen Engineering Services Pvt. Ltd., 3rd Floor, Tower Ii Shanta Sriram Tech Park, Survey No. 126, Adjecent to DLF Cyber City Gachibowli, Hyderabad - 500082. ....Defendants

Please take the summons in the above O.A.No. 251/2025 filed by the Applicant for Recovery of money of Rs. 39,88,108/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" Daily Newspaper and posted the matter to 01/09/2025.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application; iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 01-09-2025 at 10.30 a.m at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day 25th of July, 2025.

(By order of the Court)
Sd/- Signature of the Officer Authorised to issue Summons

NMDC Limited
(A Government of India Enterprise)
Khanij Bhavan, 10-3-311/A, Castle Hills, Masab Tank, Hyderabad – 500 028.
Corporate Identity Number (CIN) : L13100TG1958GOI001674

Notice of 67th Annual General Meeting and e-voting information

This Notice is published in supersession of the earlier Notice published on 31st July 2025, in respect of convening of 67th Annual General Meeting of NMDC Limited though video conferencing / other audio visual means.

In this regard, Notice is hereby given that due to administrative reasons, the 67th Annual General Meeting (AGM) of NMDC Limited (the 'Company') will now be convened on **Thursday, 28th August, 2025 at 11:30 A.M. (IST)** through video conferencing (VC)/other audio-visual means (OAVM); instead of Friday, 29th August, 2025 as communicated earlier; to transact the business as set out in the Notice. In compliance with the provisions of the Companies Act, 2013 read with circulars issued by Ministry of Corporate Affairs and SEBI, from time to time, the Notice of 67th AGM and Annual Report containing the financial statements for the financial year 2024-25, Auditors' Report thereon, Board's Report and other documents, have been sent through e-mails on 6th August 2025, to all the Members, whose e-mail IDs are registered with the Company/Depository Participant (DP). The said documents are also available on the Company's website i.e. www.nmdc.co.in, websites of stock exchanges i.e. www.bseindia.com and www.nseindia.com and on the website of NSDL at www.evoting.nsdl.com.

Further, the Company has engaged National Securities Depository Limited (NSDL) to enable the members of the Company to attend the said AGM through VC/OAVM and to cast votes electronically, in respect of the businesses to be transacted at 67th AGM of the Company. Members of the Company holding shares either in physical form or in dematerialized form as on the Cut–off date i.e. **Thursday, 21st August 2025** may cast their vote electronically in respect of business to be transacted at the AGM. The remote e-voting platform will be open for voting from **Monday, 25th August, 2025 (09:00 A.M. IST) to Wednesday, 27th August, 2025 (05:00 P.M. IST).** Remote e-voting module shall be disabled by NSDL for voting thereafter. Those members, who do not cast their vote on the resolutions through remote e-voting during the above period and are otherwise not barred from doing so, shall be eligible to vote through e-voting system during the AGM.

Members who have not registered their email address or who become a member of the Company after dispatch of the Notice of AGM and holds shares as on the Cut-Off date, are requested to register the same with the Depository through their Depository Participant(s) in case the shares are held in electronic form and in case of shares held in physical form, with the Company's Registrar and Share Transfer Agent i.e. M/s Aarthi Consultants Pvt. Ltd., Email: ims@nmdc.co.in, info@aarthiconsultants.com. Any person whose e-mail ID is not registered with the Company/DP, may obtain the user Id and password for e-voting by sending a request at evoting@nsdl.co.in. However, if the member is already registered with NSDL / Remote e-voting, he/she can use his/her existing user id and password for casting the vote. Further, members who have cast their vote by remote e-voting may attend the AGM, but shall not be entitled to vote again at the AGM.

Shri D. Hanumantha Raju (Membership No. FCS: 4044) of M/s D. Hanumantha Raju & Co., Company Secretaries (Firm Registration no. P1990AP015500, has been appointed as the Scrutinizer to scrutinize the remote e-voting process and voting during AGM in a fair and transparent manner.

In case of any queries, Members may refer to the Frequently Asked Questions (FAQs) for shareholders and e-voting user manual available at the download section of NSDL website i.e. www.evoting.nsdl.com or refer to the instructions as mentioned in the Notice of 67th AGM or call on toll free nos.: 1800-1020-990 or 1800-22-44-30 or send a request at evoting@nsdl.co.in.

**Record date:**
The Company has fixed **Thursday, 14th August 2025** as Record date for determining entitlement of shareholders to receive final dividend for the financial year 2024-25 @ ₹ 1/- per equity share, if so approved, at the aforesaid AGM.

**Applicability of TDS on Dividend:**
Members may note that the dividends paid by the company, after 1st April 2020, shall be taxable in the hands of members. The company shall therefore, be required to deduct Tax at Source (TDS) at the time of making the payment of aforesaid Final Dividend. In order to enable us to determine the appropriate TDS rate as applicable, members are requested to submit Form 15G/15H and update their residential status, PAN, Category, as per the Income Tax Act, 1961, with their Depository Participant(s) or with the Company's R&TA at the email id: info@aarthiconsultants.com. If valid PAN of a member is not available, TDS is required to be deducted at a higher rate, as per applicable provisions.

**Attending AGM through VC / OAVM:**
Members will be provided with a facility to attend the AGM through VC/OAVM through the NSDL e-voting system. Members may access by following the steps mentioned for "Access to NSDL e-Voting system" in Notes to Notice. After successful login, with login credentials, Member can see link of "VC/OAVM" placed under "Join meeting" menu against Company name. Members are requested to click on VC/OAVM link placed under Join Meeting menu. The link for VC/OAVM will be available in Shareholder/Member login where the EVEN of Company will be displayed.

**Member Speaker Registration:**
Members who would like to express their views/ask questions during the 67th AGM may register themselves as a Speaker and may send their request from **11th August 2025 (09:00 A.M. IST) to 14th August 2025 (05.00 P.M. IST)** mentioning their name, DP ID and Client ID /folio number, email id, mobile number at: cs@nmdc.co.in.

**Note:** Member(s) are advised to claim unpaid/unclaimed dividend amounts, if any, in respect of Interim dividend for FY 2018-19 and thereafter, by sending a request to the Company's R&TA i.e. M/s Aarthi Consultants Pvt. Ltd. Email: ims@nmdc.co.in, info@aarthiconsultants.com.

For NMDC Limited
Sd/-
Pravin Shekhar
Company Secretary
Membership No. ACS 58775

Place : Hyderabad
Date: 6th August 2025

వార్త

కొట్టినప్పుడు వినిపించే ధ్వనిని బట్టి ఆ పాత్ర గట్టిదా, ఒట్టిదా అనే సంగతి తెలిసిపోయినట్లే మనుషులు బుద్ధిమంతులా, మూర్ఖులా అనే విషయం వారి ఉపన్యాసం ద్వారా తెలిసిపోతుంది.

-డెమొస్తనీస్

# ప్రకృతితో చెలగాటమా?

భరత భూమికైనా, విశ్వక్షేత్రానికైనా ప్రకృతి బీభత్సాలు ఉత్పాతాలు కొత్తేమీకాదు. కానీ శరపరంపరగా ఒకదాని వెంట ఒకటి తరుము కొస్తున్నట్లు ఉరుములు మెరుపులతో ఉత్పాతాలు మీదకొచ్చి పడ్తుంటే బాధపడని వారుండరు. యేటా ప్రకృతి బీభత్సాలు జన సందోహాన్ని అతలాకుతలం చేయడం, ప్రభుత్వాలు ఆదుకోవడం సర్వసాధారణంగా జరిగేదే. చడీ చప్పుడు లేకుండా, ఎలాంటి సంకేతాలు అందకుండా అమాంతం ముందుకొచ్చే ఆకస్మిక వరదలు మరీ ప్రమాదం. కార్చిచ్చులూ అంతే ప్రమాదం. ఉత్తరా ఖండ్‌పై మంగళవారం విరుచుకుపడిన భారీ వరదలతో ఉత్తరకాశీ అల్లకల్లోలమైంది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ఉన్న 'ధరాలీ' గ్రామం తుడిచిపెట్టుకుపోయింది. కుంభ వృష్టికి తోడు మంచు పర్వతాల గ్రేషియర్లు వేడెక్కి కరిగి పోగా పెద్దఎత్తున బయటపడే నీటి ప్రతాపంతో దాదాపు పరిసర ప్రాంతాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకుంటాయి. అక్కడి నైసర్గిక స్వరూపం, వాతావరణ పరిస్థితులు ఇందుకు కారణం. మృతుల సంఖ్య ఐదుగురే అయినా వందలాది మంది వరదల్లో చిక్కుకున్నారు. ఉత్తరాఖండ్ అనగానే వరదలకు ప్రసిద్ధి. వర్షాకాలం, గ్రేషియర్‌ల కరుగుదల, పర్వత ప్రాంతాల్లో అనియంత్రిత అభివృద్ధే భారీ వరదలకు కారణం. ప్రస్తుతం ఎదుర్కొంటున్న భారీ వరదల విషయంలో ముందస్తు హెచ్చరికలు లేవు. పర్యావరణ పరిరక్షణకు తీసుకునే చర్యలేమీ కనపడవు. ఎగువ ప్రాంతాల నుంచి ఒక్కసారిగా ముంచెత్తిన కారణంగా అధికార్లు చేతులెత్తేసారు. ఉత్తరాఖండ్ యేటా ఇలాంటి ప్రకృతి విలయాలను ఎన్నో చూసినా ఈసారి అతిపెద్ద ఉత్పాతాన్నే ఎదుర్కొంది. దేశవ్యాప్తంగా ఇటీవల వచ్చిన సునామీ సంకేతాలు భూకంపాలు, తాజాగా భారీ వర్షాలు, వరదలతో ఆయా ప్రాంతాలు ఇప్పట్లో తేరుకునే పరిస్థితి లేదు. ఉత్తరాఖండ్ విలయంతో 'ధరాలీ' నగరం దాదాపు కనుమరుగైనట్లుగానే ఉంది. శిధిలాల కింద మరికొన్ని ప్రాణాలు కొట్టుమిట్టాడుతున్నాయి. ఖీర్ గంగానది పరివాహక ప్రాంతంలో మంగళవారం ఉదయం మేఘ విస్ఫోటంతో అమాంతం వరదొచ్చి పడింది. బోలెడంత బురదనూ మోసుకొచ్చింది. వరద ఉధృతికి 3,4 అంతస్థుల భవనాలు కుప్పకూలాయి. దాదాపు పాతిక హోటళ్లు కుప్పకూలి, వాటి సామాగ్రి వరదల్లో కొట్టుకుపోయింది. వరదల్లో గల్లంతైన వారి సమాచారం తెలియడం లేదు. వారి ఆవేదన తెలుసుకుని సహకరించే పరిస్థితులు కరువయ్యాయి. హెలికాప్టర్‌ల మీద వెళ్లి ఆహార పదార్థాలు, ప్యాకెట్లు అందించే ఏర్పాటు చేసేందుకు వాతావరణం సహకరించలేనందున సహాయ కార్యక్రమాలు ముందుకు సాగలేదు. కుండపోత వర్షాలతో కొండచరియలు విరిగి పడడంతో 163 రోడ్లు దారులు మూసుకుపోయాయి. దాంతో ఇరుగుపొరుగు రాష్ట్రాలకు వెళ్లే వాహనాలు ఇబ్బందికి గురయ్యాయి. విపత్తులు సంభవించినప్పుడు ఆందోళన పడేవారిని రక్షించడానికి విపత్తుల సంస్థలున్నా, నష్టపరిహారమో, ఆర్థిక సహాయమో అందించగానే ప్రభుత్వ బాధ్యత తీరిపోదు. ప్రకృతి బీభత్సాలను తట్టుకునే స్థాయిలో ఆలోచించాలి. అలాంటి నిర్మాణాలను చేపట్టాలి. అంత తప్ప ఉపద్రవాల నేపథ్యంలో ఊరించే మాటలు చెప్పి ఆనక ఆర్థికభారం సాకుతో మడమ తిప్పటం ఏ మాత్రం మంచిది కాదు. గత యేడాది జూలై 2024లో కేరళ రాష్ట్రం వయనాడ్‌లోనూ ఇలాంటి విలయమే సంభవించింది. కొండచరియలు విరిగిపడ్డాయి. ఎన్నో ప్రాణాలను కబళించింది. 600మందికిపైగా ప్రాణాలు హరించుకుపోయాయి. 2013లో ఉత్తరాఖండ్ వరదలకు భయంకర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వచ్చింది. కేదారనాథ్‌ఆలయ సమీపంలోని గ్లేషియర్ సరస్సు ఒక్కసారిగా కూలిపోవడం వల్ల పెద్ద ఎత్తున వరద తాకిడి ఆ ప్రాంతాన్ని ముంచేసింది. 5,700 మందిని పొట్టన పెట్టుకుంది. ఇంకా ఎంతో మంది ఆచూకీ తెలియలేదు. ప్రకృతి బీభత్సాలను ఆపలేం. ప్రాంతమేదైనా భూమ్యాకాశాల మధ్య ఏర్పడే వాతావరణ అలజడులను పరిగణనలోకి తీసుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోగలిగితేనే అధిక ప్రాణనష్టాన్ని నివారించవచ్చు. సరిగ్గా 20రోజుల నాడు రష్యా కకుమ్ చాట్కాలో పెద్దఎత్తున రెక్టర్ స్కేలుపై 8.8 శక్తివంతమైన భూకంపం జరిగింది. జపాన్, హవాయి, రష్యా దేశాలకు సునామీ హెచ్చరికలు వచ్చాయి. వీటి అలలకు ఆయా ప్రాంతాల ఇల్లు నేలమట్టమయ్యాయి. వీటి పునర్నిర్మాణం విషయంలో ప్రభుత్వాలు వంతులుపోతున్నాయని ఆ ప్రాంత సామాజిక వాతావరణ పర్యావరణ విశ్లేషకులు చెప్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా కొన్ని విషయాల్లో జాగ్రత్తలు పడితేనే రాబోయే రోజుల్లో ధన, ప్రాణ నష్టం జరుగకుండా కాపాడుకోవచ్చును. వయనాడ్ ప్రళయం నేర్పిన అనుభవాలు కానీ ఉత్తరాఖండ్ విలయాల నుండి విపత్తు దళాలు, అధికార్లు నేర్చుకున్న అనుభవాలు కానీ మున్ముందు ప్రమాదాలు తప్పించుకోవడానికి ఉపకరిస్తాయి. వాటిని ఆసరాగా ఆధునిక రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. వచ్చినప్పుడు చూద్దాంలే అన్న ధోరణి ఎవరికీ మంచిది కాదు. కాలయాపన జరిగిన ప్రతిచోట మానవ తప్పిదాన్నే తప్పుపట్టాల్సి ఉంటుంది. అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ముందుగానే ఆధునిక భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరముంది. అంతే కాదు 2075నాటికి దక్షిణాది రాష్ట్రాలు, మరికొన్ని ఉత్పాతాలను విలయాలను చూస్తాయని వాటిని తట్టుకోలేకపో వచ్చునని కొందరు శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఏమైనా కానీ ప్రత్యేక విపత్తు దళాలను ఏర్పాటు చేసుకోవడం మంచిది. ఆధునిక విధానాల్లో 'రిస్క్యూ' ఆపరేషన్లు నిర్వహించి ప్రజల్ని కాపాడే బాధ్యత తీసుకోవాలి.

ఒక పని అంటే గానీ, లేదా దాని వల్ల కలిగే ఫలితాలంటే గానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.



మహాత్మా గాంధీ

భగవద్భక్తి పుస్తకాలు చదవడం వల్ల రాదు. అందులో చెప్పబడినట్టి ధర్మాలు ఆచరిస్తేనే సార్థకత.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### కార్టూన్‌లతోనే సినిమాలు బావున్నాయి

ఆస్తులు అమ్మి, వస్తువులు తాకట్టు పెట్టి ఒక భక్తికి సంకేతంగా నిష్ఠతో, మన ధర్మం గొప్పతనాన్ని అద్భుతంగా మలచిన ఇతివృత్త సంచలనమే ఈ మహావతార్ నరసింహ చిత్రం. ఆమధ్య ఇలాంటి చిత్రమే హనుమాన్. నిజంగా పెద్ద పెద్ద డైరెక్టర్లు తియ్యలేని విధంగా ఈ యువ డైరెక్టర్ అశ్విని కుమార్ అద్వితీయంగా మలిచాడు. కొన్ని కొన్ని చిత్రికరణలు చాలా బావున్నాయి. భూదేవి ఆవిర్భావం, నృసింహ స్వామి యుద్ధం, ముద్దులొలుకు ప్రహ్లాదుని భక్తి, పాటలు, ఒక విభాగం ఏమిటి అన్ని విభాగాలలో ఫస్టు ప్రైజ్ కొట్టేసింది. ఇది సకుటుంబంగా మన వళ్లతో కూడా చూసే చిత్రం అనడంలో సందేహం లేదు. హీరోలతో కాకుండా ఈలా కార్టూన్‌లతోనే బావున్నాయి అనిపించిందనుటలో సందేహము లేదు.

- గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### దొంగకంపెనీల పేరుతో మోసం

దొంగ కంపెనీ పేర్లతో హెచ్‌వన్‌బి వీసాలు, అనేక లక్షలు తీసుకుని అక్కడ ఎమ్‌ఎస్‌లు చేయించి చివరికి జాబ్ దగ్గర వచ్చేసరికి చేతులుఎత్తి జారిపోయే జనాలు. మొన్న టార్గెట్ అనే అమెరికన్ మాల్‌లో పద్నాలుగు వందల సరుకు దొంగిలించి పట్టుబడి బేడీలు రుచి చూసిన మహాతల్లులూ, డాక్టర్ అయినా డ్రగ్ మాదిరి మందులిస్తూ దొరికి కటకటాలు లెక్కపెట్ట పోయే మహానుభావుల్లు అమెరికాలో తయారౌతుంటే "మీరు మాకొద్దు.. మీ దేశానికి పోండి" అని పంపించారు. ఇవే ఇలాగే కొనసాగితే అందర్నీ షిప్పుల్లో పంపడం తథ్యం.

- ఎం.రంగరాజు, నల్గొండ

### ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో 2021లో అప్పటి ప్రభుత్వం సుమారు మూడు కోట్ల రూపాయల నిధులతో మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. గతంలో శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభమైనప్పటికీ, మధ్యలోనే ఆగిపోవడంతో మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయినిరుపయోగంగా మారింది. ఈప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది.

- కామిడి సతీష్ రెడ్డి, జమ్మికుంట

### పిఎం కిసాన్ కార్యక్రమాలను పటిష్టం చేయాలి

పీఎం కిసాన్ లాంటి కార్యక్రమాలను మరింత పటిష్టంగా అమలు చేయడం అవసరం. మరింత సహాయత రైతన్నలకు అవసరం. ఇంకా చెప్పాలి అంటే పీఎం కిసాన్ లాంటి కార్యక్రమంను మరింత విస్తృతం చేయాలి. అందులోని సాంకేతిక సమస్యలను తొలగించి మరింత మందికి సహాయం చేయాలి. ఇక దానితో పాటు పీఎం గోకుల్‌మిషన్‌ను మరింత ప్రోత్సాహకాలు అందించి మరింత పాడిని పెంచాలి. ఇవి చేయడంతో ప్రాథమిక రంగం అందులో వ్యవసాయ రంగం ఎక్కువ వృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ప్రాథమిక రంగ అభివృద్ధే దేశ ప్రగతికి సోపానంగా నిలువనుంది.

-భారత అవినాష్, జనగామ

### చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టాలి

సమాజంలో చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడుల సంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది. యునిసెఫ్ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతం బాలికలు లైంగిక వేధింపులకు గురవుతుండగా, వాటిలో 90శాతం దాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది. ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి. బాధితులు భయంతో మౌనంగాఉంటూ జీవితాంతం ఆ గాయాలతోనే బతకాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. అంతేకాదు, మత్తు పదార్థాలు, అసభ్య వీడియోలు, సోషల్ మీడియా వల్లనూ బాల బాలికలు ప్రమాదంలో పడుతున్నారు. పోక్సో చట్టం వంటి చట్టాలున్నా, అమలు లోపం వల్ల నేరగాళ్లకు శిక్షలు పడటం అరుదుగా మారింది. న్యాయ వ్యవస్థ వేగంగా స్పందించాలి. సమస్య పరిష్కారానికి కొన్ని కీలక చర్యలు అవసరం.

-సి. హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### తెలంగాణకు నీళ్ల శాతం పెంచాలి

గోదావరి బనకచర్ల వివాదం ముదిరి పాకాన పడుతోంది. ఈ బేసిన్‌ల గురించి రైతులు కూడా తెలుసుకుంటున్నారు. చైతన్యవంతులు అవుతున్నారు. అది తెలంగాణ ఉద్యమం ద్వారా వారికి వచ్చిన చైతన్యం ఎందుకంటే ఉద్యమ నినాదమే నీళ్లు, నిధులు, నియామకాలు కావున ఈ నీళ్లు తెలంగాణకే ప్రాణావసరం. తెలంగాణలో గోదావరి 79 శాతం కృష్ణ 68 శాతం పారుతుంది. పారకం ఆధారంగా నీళ్లు ఇచ్చిన తెలంగాణలో గోదావరిలో నీటి వాటా ఎక్కువగా దక్కాలి.

-కె.రామకృష్ణ, హైదరాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'చితి'కిపోతున్న చేనేతలకు దిక్కెవరు?

*తెలంగాణలో చేనేత ఉత్పత్తి వెయ్యి కోట్లు ఉంటుంది. ఐదు శాతం జీఎస్టీ భరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై కేవలం 50కోట్ల వరకు భారం పడుతుంది. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని ఈ ప్రభుత్వం నిలబెట్టుకోదా? చేనేత పద్మశాలి వివిధ కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తామన్న ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎందుకు చేయడంలేదు. రాష్ట్ర శాసనసభలో 2024-25లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో 187కోట్లు మాత్రమే ఇందులో ఉద్యోగుల జీతభత్యాలు, కార్యాలయాల ఖర్చులు పోను మిగిలేది అంతంత మాత్రమే! ఇలా అయితే చేనేతరంగం ఎలా అభివృద్ధి చెందుతుంది? లిక్కర్ పాలసీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం చేనేత రంగానికి ప్రత్యేకపాలసీ, చేనేత సంక్షేమ నిధి, చేనేతకు సం॥36 వేల పెట్టుబడి సహాయం అందించాలి.*



డా॥ చిక్కా దేవదాసు

పడుగు, పేకల బతుకులు విచ్ఛిన్నమై విలవిల్లాడుతున్నాయి. పట్టించుకునేవారి కోసం ఎదురుచూస్తున్నాయి. విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ వస్త్రధారణను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ప్రభుత్వాలు జాతీయచేనేత దినోత్సవాలను జరుపుతున్న వేళ చేనేతల ఆక్రందనలను గుర్తించి చేనేతల బతుకులను బాగు చేయాల్సిన అవశ్యకత ఉంది.

వ్యవసాయ రంగం తర్వాత లక్షలాది ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా చేనేత రంగం దేశంలో 30 లక్షల చేనేత మగ్గాలపై దాదాపు కోటిమంది చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఉంది. ఎలాంటి విద్యుత్ వినియోగం లేకుండా మానవ శ్రమ సృజనాత్మక ఆలోచనతో మనిషి తన చేతుల ద్వారానే పనిచేస్తూ వస్త్రాని తయారు చేస్తారు. పత్తి ద్వారా నూలు వడికి సహజ రంగుల అద్దకంతో పూర్తిస్థాయి ప్రకృతి సహజ సిద్ధమైన సృజనాత్మకత పెట్టుబడిగా చేనేత కార్మికులు తమ సున్నితమైన చేతులతో వేలాది దారాలను క్రమపద్ధతిలో పేర్చి వస్త్రాన్ని తయారు చేస్తారు. చేనేతరంగం కేవలం వస్త్రాల తయారీకి కాకుండా పర్యావరణాన్ని రక్షించ డానికి చేనేత కార్మికుడు ఎంతగానో దోహదపడతాడు. చేనేత కార్మికులను పర్యావరణవేత్తలుగా గౌరవించాల్సిన సమయం ఆసన్నమైంది. చేనేత వస్త్రాల తయారీలో సహజ నూలు ఉపయోగించటం వలన సింథటిక్ బట్టల తయారీలో ఉపయోగించే హానికరమైన రసాయనాలు చేనేత వస్త్రాలకు అవసరం ఉండదు. తద్వారా పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది. చేనేత వస్త్రాలు నేలలో సులభంగా కలిసిపోతాయి. దేశ వస్త్ర ఉత్పత్తులలో తెలంగాణ చేనేత వస్త్రోత్పత్తులకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. రంగుల అద్దకం, ప్రింటింగ్, డిజైన్లు మొదలైన నైపుణ్యతతో ఆధునిక మార్కెట్లో సైతం పోటీ పడుతున్నారు. తెలంగాణ చేనేత కార్మికులు తరతరాల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ప్రజల అవసరాలు, అభిరుచులకు అనుగుణంగా వస్త్రోత్పత్తులు చేస్తూ తమ నైపుణ్యాన్ని ద్విగుణీకృతం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాకతీయుల పరిపాలనతోపాటు అనేక సంస్థానాల మూలంగా చేనేత వస్త్రోత్పత్తులకు చేనేత కళకు మంచి ప్రోత్సాహం లభించింది. ఆ తరువాత నిజాం పరిపాలన చేనేత వస్త్రాల ఉత్పత్తులలో అనేక మార్పులు తెచ్చి అరబ్ దేశాలకు ఎగుమతి చేయడానికి తేలియా రుమాళ్లను ప్రోత్సహించింది. నూలు సరఫరా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయబడ్డాయి. అగ్గిపెట్టెలో ఇమిడే ఆరు గజాల చీర అతి సున్నితంగా వస్త్రం తయారు చేయగల నైపుణ్యం, ఎటువంటి చిత్రాన్నైనా చూసి దానిని వస్త్రంపై నేయటం తెలంగాణ చేనేత నేతగాళ్ల సొంతం. తెలంగాణ రాష్ట్రంలో చేనేతన్నల జీవితాలు అత్యంత దుర్భరంగా, దయనీయంగా మారిపోయాయి. నేడు చేనేత రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. చేనేత మగ్గాన్ని నమ్ముకొని బతుకు లీడుస్తున్న నేతన్నలు పని లేక పస్తులుంటూ, ఆకలిచావులు ఆత్మహత్యలకు గురిఅవుతూ తరతరాల నుంచినమ్ముకున్న చేనేతమగ్గం నేతన్నల పాలిట ఉరిగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక చేనేత రంగం చేనేతన్నల కుటుంబాల జీవితాలలో వెలుగులు నిండుతాయని, ప్రభుత్వం ద్వారా అభివృద్ధి చెందుతామని కోటి ఆశలతో చేనేత కార్మికులు ఎదురుచూశారు. కానీ ఆ విధంగా జరగకపోగా వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. పాలకుల అలసత్వం, అవినీతి, వివక్షతో పూర్తిగా చేనేత రంగాన్ని సమస్యల సుడిగుండంలో నెట్టివేయబడినది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం తమ ఇమేజ్ గొప్పతనం పెంచుకోవడానికే ఉపయోగించుకున్నది తప్పితే చేనేతరంగానికి చేసింది ఏమీలేదు. తెలంగాణ రాష్ట్రంలో చేనేతరంగం ప్రస్తుతం కొనఊపిరిలో ఉంది.



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే చేనేత రంగం చేనేత కార్మికుల బతుకులలో వెలుగులు నిండుతాయి అనుకుంటే గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చేనేత కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే చేనేతను జౌళిశాఖ నుండి విడదీసి చేనేతకువెంటనే ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి రెండువేల కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టి విడుదలచేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20నెలలు గడుస్తున్నా నేతన్నల ఉపాధి కల్పన కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలోనే ఆర్థిక ఇబ్బందులతో పాటు ఉపాధి లేకపోవడం వలన దాదాపు 36 మంది చేనేత కార్మికులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇప్పటివరకు బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందజేయలేదు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు తక్షణమే పది లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో 36 నెలలు ఉన్న 'చేనేతకు చేయూత పొదుపు' పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెల లుగా నిలిపివేసి నేడు 24 నెలలకు కుదించి కొత్తగా 'థ్రిఫ్ట్ పథకం' ప్రవేశపెట్టినట్లు ప్రకటించడం, గత ప్రభుత్వహయాంలో ఉన్న 'నేతన్న బీమా' పథకాన్ని 'నేతన్న భద్రత' పథకంలో వయో పరిమితి పొడిగించిందే తప్ప చేసింది ఏమీలేదు. పథకం పేరు మారిందంతే. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం యారన్ (నూలు) సబ్సిడీ పథకంలో ఉన్నలోపాల కారణంగా నగదు బదిలీ ద్వారా నేతకార్మికులకు 2000 రూపాయలు, అనుబంధ కార్మికుడికి 500రూపాయల చొప్పున గత ప్రభుత్వం 2024 అక్టోబర్, నవంబర్ నెలలు ఇచ్చింది. కానిఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2024 డిసెంబర్ నుండి 2025 డిసెంబర్ వరకు సంవత్సర కాలం నుండి నూలు నగదు పథకాన్ని నిలిపివేసింది. ఇప్పుడు కొత్తగా చేనేత కార్మికుడికి 18 వేల రూపాయలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉంది. గతంలో సంవత్సరానికి రూ.24 వేలు వచ్చే పథకాన్ని రూ.18 వేలకు తగ్గించి కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులను మరోమారు మోసం చేసింది. అయినా ఈపథకం ఇప్పటివరకు అమలు కాలేదు. ప్రభుత్వం ప్రకటించిన 'చేనేత అభయ హస్తం' పథకాలు కొత్తవి కావు. గతంలో ఉన్న పథకాల పేరు మార్చి కోతలు విధించి పాత సీసాలో కొత్త సారా అన్న చందాన గొప్పలు చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను, అధికారంలోనికి వచ్చిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ చేనేత రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న నేతన్నలకు ఉపాధి కల్పన కోసం మహిళా స్వయంసహాయక గ్రూపులో ఉన్న మహిళలకు సంవత్సరానికి రెండు చీరలు చొప్పున ఇస్తామని వాటిని తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్పత్తి చేయించి కార్మికులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇంతకాలం గడిచినా ఎందుకు ఆ పథకాన్ని అమలుచేయలేదు. చేనేత కార్మికులపై ఉన్న రూ.33 కోట్లు రుణాలను మాఫీచేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి సంవత్సర కాలం గడిచినా రుణాలు మాఫీ చేయలేదు? చేనేత కార్మికులకు లక్షరూపాయల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలి. 12సంవత్సరాలు గడిచిపోతున్నా ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు టెస్కోకు ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఏర్పాటు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు ఎన్నికలు నిర్వహించి పాలకమండళ్ళను ఏర్పాటు చేయడం లేదు? భారత్ జోడోయాత్రలో భాగంగా రాహుల్ గాంధీ జడ్చర్ల బహిరంగ సభలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రాగానే చేనేత కార్మికులపై, ఉత్పత్తులపై పడే జీఎస్టీని ప్రభుత్వమే భరిస్తుందనిచెప్పిన ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి ఎందుకు విస్మరించారో. తెలంగాణలో చేనేతఉత్పత్తి వెయ్యి కోట్లు ఉంటుంది. ఐదుశాతం జీఎస్టీ భరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై కేవలం 50కోట్ల వరకు భారం పడుతుంది. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని ఈ ప్రభుత్వం నిలబెట్టుకోదా? చేనేత పద్మశాలి వివిధ కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తామన్న ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎందుకు చేయడంలేదు. రాష్ట్ర శాసన సభలో 2024-25లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో 187 కోట్లు మాత్రమే ఇందులో ఉద్యోగుల జీతభత్యాలు, కార్యాలయాల ఖర్చులు పోను మిగిలేది అంతంత మాత్రమే! ఇలా అయితే చేనేతరంగం ఎలా అభివృద్ధి చెందుతుంది? లిక్కర్కు పాలసీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం చేనేత రంగానికి ప్రత్యేకపాలసీ ఏర్పాటుచేయాలి. ప్రభుత్వం మనదేశంలో మాత్రం చేనేతను ప్రోత్సహించడంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది. దేశవిదేశాల్లో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపే అవకాశాన్ని చ్చేందుకు ప్రభుత్వామే ముందుకు రావాలి. చేనేతల అభివృద్ధికి నడుం కట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ●

# మానసిక వికలాంగులకు రాయితీలు కల్పించాలి


ఆళవందార్ వేణు మాధవ్

భారత పార్లమెంట్ ద్వారా ప్రజల హక్కులను కాపాడటానికి చట్టాలు రూపొందించబడినవి. వీటిలో కార్మికులు స్త్రీలు, బాలలు, వృద్ధులకు ప్రత్యేక హక్కులు కల్పించబడినవి. వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం సమాన హక్కులు, సమాన అవకాశాలు, గౌరవం, వివక్షత నిరోధించడానికి "వికలాంగుల హక్కుల చట్టం2016ను పార్లమెంట్ ఆమోదించింది. ఈచట్టం ప్రకారం అంధత్వం, దృష్టి లోపం, కుష్టు, వినికిడి లోపం, చలనం లేని వైకల్యం, మానసిక వైకల్యం, మానసిక అనారోగ్యం లాంటి లోపాలు గుర్తించబడినవి. ఈ లాంటి లోపాలున్న వ్యక్తులకు ప్రభుత్వాలు, ప్రభుత్వ సంస్థలు వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు కల్పించే బాధ్యత కలదు. 2014 సంవత్సర ఒక నివేదిక ప్రకారం తెలంగాణ మొత్తం రాష్ట్ర జనాభాలో 12.2శాతం వికలాంగుల సంఖ్య ఉందని ఒక అంచనా. వికలాంగులు మానసికంగా కృంగి పోకుండా వారి మనో వికాసం కొరకు, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పునరావాసం కొరకు పింఛన్, ఇతరులపై ఆధారపడకుండా ఉన్నత విద్యలో రిజర్వేషన్లు, రైలు, బస్సులలో ప్రత్యేక రాయితీలు, బ్యాంక్, పోస్ట్ ఆఫీసులలో ప్రత్యేక క్యూలైన్ వసతి కల్పించింది. వికలాంగులు అనగానే ప్రజల మనస్సులో తళుక్కున మెరిసేవారు అంధులు, బధిరులు మాత్రమే. పుట్టుకతో కొంతమంది మానసికంగా శారీరక ఎదుగుదల లేని చాలామంది సమాజం, కుటుంబంలో ఆదరణ లేక ఇతరులకు చెప్పుకోలేని స్థితిలో జీవిస్తున్నారు. ఇలాంటివారిని ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలు గుర్తించి వారికి అవకాశాలు కల్పిస్తున్నాయి. మానసిక వికలాంగులలో మానసిక వైఫల్యం, మానసిక అనారోగ్యం అనే రెండు రకాలు. వీటిలో మానసిక వైఫల్యం పుట్టుకతోవచ్చేది. రెండవది వారు జీవించే స్థితిలో ఉంది. నేడు ఎక్కువగా మానసిక అనారోగ్యంతో బాధ పడుతున్నారు. చదువుల కొరకు తల్లితండ్రులు, విద్యాసంస్థల ఒత్తిడి, ప్రేమ వైఫల్యం, నిరుద్యోగం, పేదరికం, ఐ.టి రంగాల్లో పనిభారం, మాదక ద్రవ్యాల సేవనం, రోడ్డు, రైలు ప్రమాదాల వలన కూడా మానసిక అనారోగ్యం పాలై ఎటువంటి గుర్తింపు, ఆదరణ లేక జీవచ్ఛవాలుగా జీవిస్తున్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎటువంటి సౌకర్యాలు లభించుట లేదు. రైల్వేలలో అన్ని రకాల వికలాంగులతో పాటు వారి అనుచరులకు కూడా రాయితీలు కల్పిస్తున్నారు. తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, విద్యార్థులకు వికలాంగులకు, విలేఖరులకు, బస్‌పాసులు ఇస్తూ రాయితీలు ఇస్తుంది. నగరాల్లో ఉన్న నిపుణుల వద్దకు మానసిక రోగులు చికిత్స కొరకు రావడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పార్లమెంట్ ఆమోదించిన వికలాంగుల చట్టం2016 ప్రకారం మానసిక అనారోగ్యంతో బాధ పడే వారికి రాయితీలు ఇవ్వాలి. దేశంలో అత్యున్నత పార్లమెంట్‌లో ఆమోదించిన చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖచ్చితంగా అమలు పరచాలి. కావున తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నడిపే బస్సులలో మానసిక వైకల్యం గల వారితో పాటు మానసిక అనారోగ్యంతో బాధ పడే వారికి కూడా ప్రత్యేక పాసులు, రాయుతీల్చి ఆదుకోవాలి. ●

# అట్టడుగు వర్గాలకూ రిజర్వేషన్ ఫలాలు

యం.అర్జున్

చారిత్రకంగా భారతీయ సమాజం కుల వ్యవస్థ ఆధారంగా శతాబ్దాలుగా నిర్మితమై ఉంది. ఇది సామాజిక, ఆర్థిక, రాజకీయ గతిశీలతలను ప్రభావితం చేస్తున్నది. ఈ వ్యవస్థను ప్రస్తుతం ఓపెన్ కేటగిరీ (ఒసి), వెనుకబడిన కులాలు (బిసి లేదా ఒబిసి), షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) అనే వర్గాలుగా విభజించారు. బ్రిటిష్ పాలనా కాలంలో 1881 నుండి 1931 వరకు నిర్వహించిన జనగణనలు కుల ఆధారిత జనాభా వివరాల్ని సేకరించాయి. కానీ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి 2011 వరకు జరిగిన జనాభా లెక్కల్లో కులాల వివరాల్ని నమోదుచేయలేదు. కాబట్టి ఆయా సామాజిక వర్గాల వారీగా ఖచ్చితమైన జనాభా శాతాలపై స్పష్టత లేదు. స్వాతంత్ర్య అనంతరం భారత ప్రభుత్వం కుల గణనను నిలిపివేసి, పదేళ్ళకోసారి చేసే జనగణనలో ఎస్సీ, ఎస్టీ గణనపై దృష్టి సారించింది. దీని వల్ల ఒసి, ఒబిసి జనాభా డేటా లభ్యత పరిమితమైందని చెప్పవచ్చు. ఒసి, బిసిల గుర్తింపు సామాజిక, ఆర్థిక స్థితి గతులపై ఆధారపడి ఉంటుంది. ఒసి కేటగిరి సాధారణంగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులతో పాటు రిజర్వేషన్ ప్రయోజనాలు పొందని ఇతర కులాల్ని కూడా సూచిస్తుంది. బిసి లేదా ఒబిసిలు సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులుగా రాజ్యాంగం ఆర్టికల్ 15(4) కింద నిర్వచించబడ్డాయి. కానీ, కుల వర్గీకరణలో కొంత సంక్లిష్టత నెలకొని ఉంది. కేంద్ర జాబితాలో ఒబిసిలుగా గుర్తించబడిన కొన్ని కులాలు వివిధ రాష్ట్రాలలో ఒసి, ఎస్సీ, లేదా ఎస్టీలుగా వర్గీకరించడ్డాయి. ఉదాహరణకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1970వ దశకంవరకు బిసి జాబితాలో లంబాడా సామాజిక వర్గాన్ని ఎస్టీజాబితాలో చేర్చడం జరిగింది. ఒబిసిలను ఏ, బీ, సీ, డీ, ఈ గ్రూపులుగా విభజించారు. తెలంగాణలో మున్నూరు కాపులు బిసి జాబితాలోఉంటే ఆంధ్రప్రదేశ్‌లో కాపులు ఒసి జాబితాలో ఉన్నారు. కర్ణాటకలో రెడ్లు బిసి జాబితాలో ఉంటే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఒసిలుగా ఉన్నారు. ఇలా వివిధ కులాలు కేంద్ర, రాష్ట్రాల జాబితాలు వేర్వేరుగా ఉండటం వల్ల ఒక రాష్ట్రంలో ఒసిలుగా ఉన్నవారు, మరొక రాష్ట్రంలో బిసిలు జాబితాలో ఉన్నారు. ఇక్కడే అసలు దేశంలో ఒసిలెవరు? బిసిలెవరు అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. జన్మ ద్వారా వచ్చిన కులాన్ని మార్చడం సాధ్యం కాదు కానీ, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనకబాటు ఆధారంగా వారికి రిజర్వేషన్ కల్పించి వారి పురోభివృద్ధికి చర్యలు తీసుకోవడం అనివార్యం. అందుకే ప్రభుత్వం కుల, మత, వర్గాలకు అతీతంగా బిసి, ఎస్సీ ఎస్టీ వర్గాలతో పాటు వారి రిజర్వేషన్ ప్రయోజనాలకి భంగం కలగకుండా ఒసిల్లో ఉన్న పేదలకు కూడా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పించింది. రిజర్వేషన్ మినహాయించిన తర్వాత మిగిలిన ఓపెన్ కేటగిరీలో అన్ని సామాజిక వర్గాల వారు సమానంగా పోటీ పడే అవకాశం ఉంటుంది. ఈ అంశంపై సుప్రీం కోర్టులో వాదనలు జరిగినప్పుడు ఈ చట్టానికి అనుకూలంగా తీర్పు రావడం గమనార్హం. 1953




లో ఏర్పాటైన కాకా కలేల్కర్ కమిషన్‌దాదాపు రెండు వేలకు పైగా వెనుకబడిన కులాలను గుర్తించింది. కానీ దాని సిఫార్సులు అమలు కాలేదు. 1979లో ఏర్పాటైన మండల్ కమిషన్ దాదాపు మూడు వేల కులాలను ఒబిసిలుగా వర్గీకరించి, 27శాతం రిజర్వేషన్‌ను కేంద్రప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థలలో సిఫారసు చేసింది. 1990లో వి.పి.సింగ్ ప్రభుత్వం ఈ సిఫారసును అమలు చేసింది. ఇది దేశవ్యాప్తంగా రాజకీయ చర్చలకు కేంద్ర బిందువుగా మారింది. 1992లో ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు 27శాతం రిజర్వేషన్‌ను సమర్థించి, క్రీమీ లేయర్‌ను మినహాయించాలని ఆదేశించింది. తదనంతరం, ఈ రిజర్వేషన్ ప్రభుత్వ విద్య, ఉద్యోగ అవకాశాలకు విస్తరించబడింది. రిజర్వేషన్ విధానం ఒబిసిలకు విద్య, ఉద్యోగ అవకాశాలను మెరుగు పరచడంలో కీలక పాత్ర పోషించింది. అయితే, రాజకీయ రిజర్వేషన్ల విషయంలో ఎస్సీ, ఎస్టీలకు ఉన్నట్లు ఒబిసిలకు చట్ట సభల్లో ప్రత్యేక కోటా లేదు. భారతీయ సమాజంలో ఎస్సీ, ఎస్టీలతో పోల్చితే కొంతవరకు సామాజికంగా, ఆర్థికంగా బిసిలు పురోభివృద్ధి సాధించినందున ఎస్సీ, ఎస్టీ వర్గాలకు దాదాపు జనాభా శాతానికి సమానంగా రిజర్వేషన్ కల్పించినప్పటికి, బిసి జనాభా దామాషా ప్రకారం వారికి రిజర్వేషన్ కల్పించి ఉండక పోవచ్చు. సమకాలీన సందర్భంలో, కుల గణన అనేది ఒక కీలక అంశంగా మారింది. ఈసారి జరగనున్న జనగణనలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈగణన ఆయా సామాజిక వర్గాల జనాభా, ఆర్థిక స్థితిగతులపై స్పష్టతనిచ్చే అవకాశం ఉంటుంది. ఆయా సామాజిక వర్గాలకి పూర్తిస్థాయిలో రిజర్వేషన్ ఫలాలు అందాలంటే క్రీమీ లేయర్ని పకడ్బందీగా అమలు చేయాల్సి ఉంటుంది. ఆర్థికంగా స్థిరపడిన సామాజిక వర్గాలు తరతరాలుగా రిజర్వేషన్ ప్రయోజనాలను పొందడం వల్ల, నిజంగా వెనుకబడిన సమూహాలకు అవకాశాలు తగ్గుతున్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం క్రీమీ లేయర్ ఆదాయ పరిమితిని సమీక్షించడంద్వారా రిజర్వేషన్ ఫలాల్ని అట్టడుగు వర్గాలకు అందించే ప్రయత్నం చేయవచ్చు. రాష్ట్రాలకు ఒబిసి జాబితాలను నిర్వహించే అధికారం 2021లో 105వ రాజ్యాంగ సవరణ ద్వారా పునరుద్ధరించబడింది, కానీ రాజ్యాంగం ప్రకారం జనగణన చేసే అధికారం కేంద్ర ప్రభుత్వం వద్దనే ఉంది. ఒసి, బిసిల గుర్తింపు భారతీయ సమాజంలో సామాజిక న్యాయం, అవకాశాల కల్పనలో కీలకమైన అంశం. వివిధ రాష్ట్రాలలో కుల వర్గీకరణల సంక్లిష్టత, ఓటు బ్యాంకు రాజకీయాలు, క్రీమీ లేయర్ వంటి సవాళ్లు సామాజిక న్యాయ సాధనలో అడ్డంకులుగా ఉన్నాయి. వచ్చే జనగణన ఫలితాలు ఈ సవాళ్లను అధిగమించి, సమానత్వం, సామాజిక న్యాయ సాధనకు దోహదపడాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారుతున్నాయి. ఈ రోజుల్లో కూడా దేశవ్యాప్తంగా ఒసి వర్గంలో కొన్ని కులాలు, బిసిహోదాను, బిసి వర్గంలో ఉన్నకులాలు ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గంలో చేర్చమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీద ఒత్తిడి చేస్తున్న సంఘటనలు నిత్యకృత్యమయ్యాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 78 ఏండ్లు అయినా అట్టడుగు ప్రజలకు ఇంకా పూర్తిస్థాయిలో రిజర్వేషన్ ఫలాలు అందట్లేదు అంటే చట్టాలను పున సమీక్షించుకోవడం కన్నా ముందు క్షేత్రస్థాయిలో వాటి అమలు తీరుపైన ప్రభుత్వాలు, పౌర సమాజం దృష్టి సారించాలి. ●

# పిల్లల్ని కనండి..రూ.44వేలు పట్టుకోండి!



## చైనాలో యువ దంపతులకు జిన్‌పింగ్ సర్కార్ ఆఫర్


**బీజింగ్, ఆగస్టు 6:** ఒకప్పుడు ఒక బిడ్డకంటే ఎక్కువ ఉంటే 12 లక్షల రూపాయలు జరిమానాలు చెల్లించే చైనా పౌరులు ఇప్పుడు పిల్లల్ని కనాలని సంతానం పెంచుకోవాలంటూ ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తోంది. గతంలో చైనా ప్రభుత్వం ఇంటికి ఒకే బిడ్డ ఉండాలంటూ హుకుం జారీచేయడంతో ఎవ్వరూ ముందుకు రాలేదు. దీనివల్ల చైనాలో వృద్ధ జనాభా పెరుగుతోంది. వారి సంక్షేమభారం కూడా ప్రభుత్వం పైనే ఉంది. ఇందుకోసం శ్రామికశక్తిని అనివార్యంగా పెంచేందుకు చైనా ఇప్పుడు యువ జనాభాను ఎక్కువ కోరుతోంది. ఇప్పుడు చైనా ప్రభుత్వం యువకులు ఎక్కువ మంది పిల్లలను కనాలని కోరుకుంటోంది. దీనిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం మూడు సంవత్సరాల లోపు వయసున్న ప్రతి బిడ్డకు 3,600యువాన్లు (రూ. 44,000) ఇవ్వనుంది. ఈ పథకం జనవరి 1 నుంచే వర్తిస్తుంది. ఈ ఏడాది 20 మిలియన్ల కుటుంబాలకు సహాయం చేయడానికి బీజింగ్ 90 బిలియన్ యువాన్లు (లక్ష కోట్ల కంటే ఎక్కువ) ఖర్చు చేయాలని యోచిస్తోంది. గతంలో ఇలాంటి సహాయాన్ని కేవలం స్థానిక ప్రభుత్వాలు మాత్రమే అందించేవి. అయితే, దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి సబ్సిడీ ఇవ్వడం ఇదే మొదటిసారి. ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తున్నప్పటికీ ఇవి జనన రేటును పెద్దగా పెంచకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. జపాన్, దక్షిణ కొరియాలో ఇలాంటి పథకాలు విఫలమయ్యాయి. చైనాలో చాలామంది యువత ఎక్కువ పనిగంటలు, ఖరీదైన ఇల్లు, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి సమస్యల కారణంగా ఒత్తిడికి గురవుతున్నారు. ఈ చిన్న ఆర్థిక సహాయం వారి పెద్ద సమస్యలను పరిష్కరించదు. కొంతమంది తల్లిదండ్రులు ఈ డబ్బును స్వాగతించినా, మరి కొందరు పిల్లలను కనడం గురించి ఇంకా సందేహంలోనే ఉన్నారు. ఒక బిడ్డను పెంచే ఖర్చు చాలాఎక్కువ, సంవత్సరానికి3,600 యువాన్లు కేవలం ఒక చిన్న సహాయం మాత్రమేనని జేన్ లీ చెప్పారు. జేన్‌కు 9 సంవత్సరాలు ఉన్నప్పుడు, అతడి తల్లిదండ్రులు రెండోబిడ్డను కన్నందుకు భారీ జరిమానా చెల్లించారు. ఇప్పుడు 25 సంవత్సరాల వయసున్న జేన్ పిల్లలను కనాలని ఆలోచించడం లేదని చెప్పారు. పిల్లలను కనడం నాకు మరిన్ని కష్టాలను తెస్తుంది. నేను ఒక పెట్టుబడిదారుడిని కాదు, నా బిడ్డకు మంచి జీవితం ఉండకపోవచ్చుఅని జేన్ అన్నారు. చైనా సోషల్ మీడియాలో యువకులు ఒక బిడ్డ పాలసీ సమయంలో వారి తల్లిదండ్రులు కట్టిన జరిమానాల పాత రసీదులను షేర్ చేస్తున్నారు. కష్టపడి చదువుకుంటే జీవితం మెరుగుపడుతుందని చాలా మంది అనుకున్నారు. కానీ ఇప్పుడు వారిలో ఆశలు సన్నగిల్లుతున్నాయని సీఎన్ఎన్ తెలిపింది. ఆస్తుల ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయి. మంచి ఉద్యోగాలు బలమైన కుటుంబ పరిచయాలు ఉన్నవారికి మాత్రమే లభిస్తున్నాయి. చైనా ఒక బిడ్డ పాలసీని రద్దు చేసి ఇప్పుడు ముగ్గురు పిల్లల వరకు కనడానికి అనుమతించినప్పటికీ, జనన రేటు పడిపోతూనే ఉంది. గత మూడు సంవత్సరాలుగా చైనా జనాభా తగ్గుతూ వస్తోంది. పీటర్సన్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ ప్రకారం 2023లో చైనాలో 9 మిలియన్ల జననాలు, 11.1 మిలియన్ల మరణాలు నమోదయ్యాయి. జనాభా తగ్గుదల తిరిగి మార్చలేని స్థాయికి చేరుకుంటోందని ఇనిస్టిట్యూట్ పేర్కొంది. చైనాలో ఒక బిడ్డను పెంచడానికి సగటున 5,38,000 యువాన్లు (రూ. 65 లక్షలు) ఖర్చవుతుంది. ఇది దేశ సగటు ఆదాయానికి ఆరు రెట్లు ఎక్కువ. షాంఘై, బీజింగ్ వంటి నగరాల్లో ఈ ఖర్చు కోటిని దాటిపోతుంది. ఇలాంటి అధిక ఖర్చుల కారణంగా చాలా మంది జంటలు పిల్లలను కనడానికి ఆసక్తి చూపడం లేదు.



## తొలగించిన 65 లక్షల ఓట్ల వివరాలు వెల్లడించాలి

### ఎన్నికల సంఘానికి సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ తర్వాత సుమారు 65 లక్షల మంది ఓటర్లను లిస్టు నుంచి తొలగించిన విషయం తెలిసిందే. అయితే తొలగించిన ఆ 65 లక్షల ఓటర్ల వివరాలను వెల్లడించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఇవాళ సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆగస్టు 12 లేదా 13వ తేదీల్లో బీహార్ 'సర్' ప్రక్రియపై సుప్రీంకోర్టులో మళ్లీ విచారణ జరుగనున్నది. ఈ నేపథ్యంలో తొలగించిన ఓటర్ల వివరాలను బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు చెప్పింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. డిలీట్ చేసిన ఓటర్ల వివరాలను ఇప్పటికే రాజకీయ పార్టీలకు సమర్పించారని, అయితే ఆ వివరాలను బహిరంగంగా వెల్లడించాలని, ఈ కేసులో పిటీషన్ వేసిన అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్‌కు కూడా ఓకాపీని ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. శనివారంలోగా రిప్లై నమోదు చేయాలని, ఎడీఆర్‌కు చెందిన ప్రశాంత్ భూషణ్ దాన్ని పరిశీలిస్తారని, అప్పుడు ఏవిషయాన్ని వెల్లడించాలి, వెల్లడించకూడదో తెలుస్తుందని బెంచ్ తెలిపింది. తొలగించిన 65 లక్షల ఓటర్లు మరణించారా లేక శాశ్వతంగా ఇళ్లు మారారాఅన్న కారణాలు వెల్లడిస్తూ జాబితాను రిలీజ్ చేయాలని ఎడిఆర్ తన అఫిడవిట్‌లో కోరింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజా ఆదేశాలుఇచ్చింది. డిలీట్‌చేసిన లిస్టులో ఉన్న కనీసం 15 మంది బ్రతికే ఉన్నట్లు నిరూపిస్తే, ఈకేసును తీవ్రంగా పరిగణిస్తామని కోర్టు చెప్పింది.



### రష్యా అధినేత పుతిన్‌తో ట్రంప్ ప్రత్యేక రాయబారి

## స్టీవ్ విట్కాఫ్ సమావేశం

### వెల్లడించిన క్రెమ్లిన్

**మాస్కో, ఆగస్టు 6:** ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపుకై ఓ ఒప్పందానికి రావాలంటూ రష్యాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీనిపై నిర్ణయం తీసుకోకపోతే పెద్ద ఎత్తున సుంకాలతో శిక్షిస్తానని హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాల మధ్య ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ నేడు మాస్కో వేదికగా రష్యా అధినేత పుతిన్‌తో సమావేశమయ్యారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ వెల్లడించింది. ఒప్పందం విషయంలో పుతిన్‌కు ట్రంప్ విధించిన గడువు ముగియనున్న నేపథ్యంలో ఈ భేటీ కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్ సైతం ఎదురు దాడులు కొనసాగిస్తుండటంతో ఇటీవల కాలంలో యుద్ధం తీవ్రత మరింత ముదిరింది. యుద్ధం ముగింపు విషయంలో ఇస్తాంబుల్ వేదికగా ఇరుదేశాల మధ్య జరిగిన మూడు రౌండ్ల చర్చలు విఫలమయ్యాయి. తాను అధికారంలోకివస్తే యుద్ధాన్ని తెరదించుతానని పేర్కొన్న డొనాల్డ్ ట్రంప్ ఈ మేరకు ప్రయత్నాలు చేస్తున్నారు. యుద్ధంముగింపుపై తొలుత 50 రోజుల్లోపు ఓ ఒప్పందానికి రావాలని రష్యాను హెచ్చరించిన ఆయన ఇటీవల ఆ గడువును మరింత తగ్గించారు. మరోవైపు అమెరికా కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం 4:30 గంటలకు ట్రంప్ ఓవల్ ఆఫీసులో కీలక ప్రకటన చేయనున్నట్లు సమాచారం. ఒకవేళ రష్యా కాల్పుల విరమణను అంగీకరించకపోతే ఆ దేశంపై ఆంక్షలువిధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత్‌పైనా సుంకాలు పెంచుతానంటూ ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే.



## పరువునష్టం కేసులో రాహుల్‌కు బెయిల్!

**రాంచి,ఆగస్టు 6:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో దాఖలైన పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి బుధవారం ఝార్ఖండ్ లోని చాయ్‌బాసా ఎంపీఎమ్మెల్యే కోర్టుకు ఆయన హాజరయ్యారు. రాహుల్ గాంధీ హాజరు అనంతరం న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2018లో చాయ్‌బాసాలో జరిగిన ఓ బహిరంగ సభలో అప్పటి బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ప్రతిష్ఠకు భంగం కలిగించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి ఈ కేసు దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రత్యేక న్యాయస్థానం, రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా హాజరు కావాలని గతంలో ఆదేశాలు జారీ చేసింది. వాస్తవానికి జూన్ 26న హాజరు కావాల్సి ఉండగా, ఇతర కార్యక్రమాల కారణంగా తేదీని మార్చాలని రాహుల్ తరఫు న్యాయవాది ఝార్ఖండ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దాంతో ఆగస్టు 6న హాజరుకావాలని హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ ఈరోజు విచారణకు హాజరయ్యారు.

## తండ్రీకొడుకుల ఘర్షణ ఆపేందుకువెళ్లిన ఎస్ఐ దారుణ హత్య

**తిరుప్పూరు, ఆగస్టు 6:** తమిళనాడులోని తిరుప్పూర్ జిల్లాలో దారుణం జరిగింది. తండ్రీ కుమారుల మధ్య గొడవను ఆపేందుకు వెళ్లిన సబ్ ఇన్‌స్పెక్టర్‌ను దారుణంగా నరికి చంపారు. ఉడుమల్‌పేట సమీపంలోని కుడిమంగళం గ్రామంలో సోమవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రి గస్తీలోఉన్న ప్రత్యేక సబ్ ఇన్‌స్పెక్టర్ షణ్ముగ వేల్‌కు అత్యవసర కాల్ ఒకటి వచ్చింది. దీంతో వెంటనే ఆయన ఘటనా స్థలానికి వెళ్లారు. స్థానిక అన్నాడిఎంకే ఎమ్మెల్యేకు చెందిన ఒక ప్రైవేట్ ఎస్టేట్‌లో పనిచేసే మూర్తి, ఆయన ఇద్దరు కుమారులు తంగపాండియన్, మణికందన్ మధ్య తీవ్ర వాగ్వివాదం జరుగుతోంది. కొడుకులిద్దరూ కలిసి తండ్రిపై దాడి చేయడంతో షణ్ముగవేల్ జోక్యం చేసుకుని, గాయపడిన మూర్తిని ఆసుపత్రికి తరలించడానికి అంబులెన్స్‌ను పిలిపించారు. ఈ క్రమంలో పెద్ద కొడుకు తంగపాండియన్‌తో షణ్ముగవేల్ మాట్లాడుతుండగా, చిన్న కొడుకు మణికందన్ కొడవలితో ఆయనపై దాడి చేశాడు. ఆ తర్వాత తండ్రి, పెద్ద కొడుకు కూడా ఆ దాడిలో పాల్గొన్నారు. పోలీస్ అధికారిని వెంబడించి నరికి చంపారు. షణ్ముగవేల్ డ్రైవర్ తప్పించుకుని అధికారులకు సమాచారం అందించాడు. ఈ ఘటనలో నిందితులైన ముగ్గురూ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వారికోసం ఐదు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు.

## భారత్‌లాంటి బలమైన మిత్రుడి బంధం తెంచుకోవద్దు

### ట్రంప్‌కు రిపబ్లికన్‌నేత నిక్కీ హేలీ హితవు



**వాషింగ్టన్, ఆగస్టు 6:** భారత్‌లాంటి బలమైన మిత్రుడితో బంధాన్ని తెంచుకోవద్దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నిక్కీ హేలీ హితవు పలికారు. భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ సౌత్ కరోలినారాష్ట్రానికి గవర్నర్‌గా సేవలందించారు. రిపబ్లికన్ నేత అయిన హేలీ గతేడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో పోటీ కోసం ప్రయత్నించారు. అయితే, చివరకు బరిలో నుంచి తప్పుకొని ట్రంప్‌కు మద్దతిచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ యుద్ధానికి పరోక్షంగా సాయపడుతోందంటూ భారత్‌పై ట్రంప్ అక్కసు వెళ్లగక్కుతున్నారు. చమురు కొనుగోళ్లు ఆపకుంటే భారీ మొత్తంలో టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో నిక్కి హేలీ స్పందిస్తూ.. భారత్‌లాంటి బలమైన మిత్రుడితో విభేదాలు వద్దని ట్రంప్‌కు హితవు పలికారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలలో భారత్‌కంటే చైనానే ముందు ఉంటుందని గుర్తుచేశారు. అలాంటి చైనాపై విధించిన టారిఫ్‌లకు 90 రోజుల విరామం ప్రకటించిన ట్రంప్ భారత్‌పై మాత్రం టారిఫ్‌ల మీద టారిఫ్‌లు విధిస్తాననడం సరికాదని హేలీ అభిప్రాయపడ్డారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయకూడదు కానీ, చైనా చేయొచ్చా అంటూ హేలీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

## కర్తవ్యభవన్ ప్రారంభించిన ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** సెంట్రల్ విస్టాలో భాగంగా కొత్తపార్లమెంటు భవనంలోని కేంద్ర ఉమ్మడి సచివాలయ ప్రాజెక్టులోని భాగం అయిన కర్తవ్యభవన్‌ను ప్రధానిమోడీ బుధవారం ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుకింద మొత్తం 10 కార్యాలయ భవనాలు నిర్మించనున్నట్లు కేంద్ర గృహనిర్మాణ పట్టణ ప్రజాపనులశాఖ తెలిపింది. సిసిఎస్-3గా పరిగణిస్తున్న కర్తవ్యభవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాలు,పెట్రోలియంశాఖ, ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వయిజర్ కార్యాలయాలు తరలించనున్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సిసిఎస్-2, సిసిఎస్-3 భవనాలు వచ్చేనెలకి పూర్తికానున్నాయి. సిసిఎస్-10వ భవనం వచ్చే ఏడాది ఏప్రిల్ చివరినాటికి, ఆరు, ఏడుభవనాలు వచ్చే ఏడాది అక్టోబరునాటికి పూర్తవుతాయని సంబంధిత మంత్రిత్వ శాఖ ప్రకటించింది. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టాప్రాజెక్టులో సిద్ధమైన మొట్టమొదటిభవనం కర్తవ్యభవన్. 1950-1970మధ్య నిర్మించిన శాస్త్రిభవన్; కృషిభవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్‌భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలన్నీ సిసిఎస్ ప్రాజెక్టుకింద నిర్మిస్తున్న కొత్తభవనాల్లోకి వచ్చేస్తాయి. నిర్మాణం పూర్తయ్యేవరకూ నాలుగుభవనాలనుంచి పనిచేస్తున్న కార్యాలయాలు రెండేళ్లపాటు కస్తూర్బాగాంధీ మార్గ్, మింట్‌రోడ్, నేతాజీ ప్యాలెస్‌లోని నాలుగు కొత్తభవనాల్లోకి వెళతాయని మంత్రి మనోహర్‌లాల్‌ఖట్టర్ తెలిపారు. కొత్తభవనాల్లో నేషనల్ మ్యూజియం, నేషనల్ ఆర్కైవ్స్, జవహర్ నెహ్రూభవన్, డాక్టర్ అంబేద్కర్ ఆడిటోరియంలున్నాయి. సెంట్రల్ విస్టా పునర్నిర్మాణప్రణాళిక కింద కేంద్రం ఇప్పటికే కొత్తపార్లమెంటుభవనం, ఉపరాష్ట్రపతి ఎన్‌క్లేవ్‌నునిర్మించింది. విజయ్‌చౌక్‌నుంచి ఇండియా గేట్‌వరకూ విస్తరించి ఉన్న కర్తవ్య మార్గాన్ని తిరిగి అభివృద్ధిచేసింది. కామన్ సెంట్రల్ సెక్రటేరియట్‌తోపాటు ప్రభుత్వం ఒక ఎగ్జిక్యూటివ్ ఎంక్లేవ్‌ను కూడా నిర్మిస్తోంది. దీనితో ప్రధానమంత్రి కొత్తకార్యాలయం, కేబినెట్ సెక్రటేరియట్, ఇండియా హౌస్, జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్‌లున్నాయి. ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్ రెండోదశలో ప్రధాన మంత్రి కొత్తనివాసాన్ని సైతం నిర్మించనున్నారు.

## ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యాకోసం పాక్, చైనా కిరాయి సైనికులు: జెలెన్‌స్కీ



**క్యీవ్, ఆగస్టు 6:** ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున చైనా, పాకిస్థాన్‌తో పాటు మరికొన్ని దేశాలకు చెందిన కిరాయి సైనికులు పోరాడుతున్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ సంచలన ఆరోపణలు చేశారు. రష్యా పక్షాన పోరాడుతున్న ఈ విదేశీ కిరాయి మూకలకు తగిన విధంగా బదులిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

జెలెన్‌స్కీ కీలకమైన వోవ్‌చాన్స్క్ యుద్ధ క్షేత్రంలో పర్యటించి, అక్కడి సైనికులతో సమావేశమయ్యారు. ఈ పర్యటన అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియా వేదికగా ఈ వివరాలు వెల్లడించారు. వోవ్‌చాన్స్క్ ప్రాంతంలో దేశాన్ని రక్షిస్తున్న మన సైనికులను కలిశాను. యుద్ధ క్షేత్రంలోని పరిస్థితులు, రక్షణ వ్యూహాలపై కమాండర్లతో చర్చించాను. ఈ సందర్భంగా, రష్యా పక్షాన చైనా, పాకిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌తో పాటు కొన్ని ఆఫ్రికా దేశాలకు చెందిన కిరాయి సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నట్లు మా సైనికులు నివేదించారు. దీనిపై మేము తప్పకుండా స్పందిస్తామని ఆయన పేర్కొన్నారు. దేశం కోసం పోరాడుతున్న సైనికులకు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపి, వారికి ప్రభుత్వ అవార్డులను ప్రదానం చేశారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ యుద్ధ భూమిలో పోరు తీవ్రంగా కొనసాగుతోంది. ఆగస్టు 5న ఒక్కరోజే రష్యా, ఉక్రెయిన్ దళాల మధ్య 143 సార్లు భీకర ఘర్షణలు జరిగినట్లు ఉక్రెయిన్ సాయుధదళాల జనరల్ తెలిపారు. ముఖ్యంగా పోక్రోవ్స్క్ సెక్టార్‌లో అత్యంత తీవ్రమైన దాడులు జరిగినట్లు ఆగస్టు 6న ఉదయం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. గత 24 గంటల్లో రష్యాదళాలు రెండు క్షిపణిదాడులు,107 వైమానిక దాడులు చేశాయని, ఉక్రెయిన్ సైనిక స్థావరాలు, జనావాసాలపై 147 గైడెడ్ బాంబులను ప్రయోగించాయని ఆ నివేదిక వివరించింది. రష్యా దాడులకు ప్రతిగా, తమ వైమానిక, క్షిపణి దళాలు రష్యాకు చెందిన 14 లక్ష్యాలను ధ్వంసం చేశాయని ఉక్రెయిన్ సైన్యం తెలిపింది. వీటిలో శత్రువుల కమాండ్ పోస్టులు, సైనిక స్థావరాలు, ఆయుధాగారాలు ఉన్నట్లు స్పష్టం చేసింది.

## మొహాలి ఆక్సిజన్ సిలిండర్ ప్లాంట్‌లో భారీ పేలుడు

### ఇద్దరు కార్మికులు మృతి, మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**మొహాలి, ఆగస్టు 6:** మొహాలి పారిశ్రామిక ప్రాంతంలో బుధవారం ఉదయం ఆక్సిజన్ సిలిండర్ ఫిల్లింగ్‌కేంద్రాలో భారీ పేలుడు సంభవించింది ఇద్దరు కార్మికులు చనిపోగా మరో ముగ్గురుకి తీవ్ర గాయాలయ్యాయి. ఉద్యోగులు సిలిండర్ ఫిల్లింగ్, లోడింగ్‌లో మునిగి ఉండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సిలిండర్లు వైద్య రంగంలో ఆక్సిజన్ సిలిండర్లుగా వినియోగిస్తారు. ఒక సిలిండర్ హఠాత్తుగా పేలిపోవడంతోనే ఈదుర్ఘటన జరిగింది. దీనితో భారీ ఎత్తున మంటలు చెలరేగి ఇతర సిలిండర్లను తాకడంతో ఫ్యాక్టరీలో భారీపేలుడు సంభవించింది. సమీపంలోని కట్టడాలకు కూడా భారీ నష్టం వాటిల్లింది. అత్యవసర స్పందన దళాలు అగ్నిమాపక యూనిట్లు పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది హుటాహుటిన స్పాట్‌కువెళ్లారు. గాయాలపాలయిన వారిని వెంటనే ఫేజ్6లోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. సిటీఎస్పీ సిరివెన్నెల మాట్లాడుతూ ప్రాథమిక దర్యాప్తులో పేలుడుకు గల కారణాలు నిర్ధారిస్తామన్నారు. బహుశా గ్యాస్ లీకేజి కారణంగా ఈప్రమాదం జరిగిఉంటుందని చెప్పారు. ఆప్రాంతంలోని కంబాలి గ్రామ సరిహద్దులవరకూ కూడా సిలిండర్ శకలాలు గాలిలోకి ఎగిరి పడినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. బాధితుల శరీరాలుకూడా ముక్కలుగా తెగిపడ్డాయి.

మృతదేహం విడి భాగాలు పేలుడుస్థలంలో చెల్లాచెదురుగా పడిఉన్నాయి. సమీపం లోని పారిశ్రామిక యూనిట్లలోకూడా ఈ పేలుడుధాటికి స్వల్ప నష్టం జరిగిందని చెపుతున్నారు. ప్రమాదంతో ఈప్రాంతం మొత్తం ఎలాంటి కార్యకలాపాలు లేకుండా నిలిపివేసారు. ఫోరెన్సిక్ బృందాలు, ఫైర్‌సేఫ్టీ అధికారులు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిపుణులు సంఘటన ప్రాంతంలో క్లూలకోసం కృషిచేస్తున్నారు. ఈప్రాంతంలో పేలుడు సంభవించే ప్రమాదకర సామగ్రి ఏదీ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశాలు జారీచేసారు.


## డోజ్ మాజీ ఉద్యోగిపై ఇద్దరు యువకుల దాడి!

**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికా రాజధాని వాషింగ్టన్ డిసిలో జరిగిన ఒక ఘటన ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపుతోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) మాజీ ఉద్యోగి ఎడ్వర్డ్ కోరిస్టీన్‌పై జరిగిన దాడి కలకల రేపింది. ఈ ఘటనకు సంబంధించి 15 ఏళ్ల వయసున్న ఇద్దరు బాలురను పోలీసులు అరెస్ట్ చేశారు. కోరిస్టీన్ అలియాస్ బిగ్ బాల్స్ డోజ్‌లో గుర్తింపు పొందారు. నగరంలోని లోగాన్ సర్కిల్ పరిసరాల్లో కోరిస్టీన్, ఆయన సహచరిపై దాడిజరిగింది. కొందరు టీనేజర్లు వారి కారును దొంగిలించడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో కోరిస్టీన్ తన సహచరిని కారులోకి నెట్టి వారిని ఎదుర్కొన్నారు. దీంతో వారు ఆయనపై దాడికి పాల్పడ్డారు. సమీపంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు జోక్యం చేసుకోవడంతో దుండగులు పారిపోయారు. మెట్రోపాలిటన్ పోలీస్ డిపార్ట్‌మెంట్ మేరీల్యాండ్‌కు చెందిన ఇద్దరు 15 యేళ్ల టీనేజర్లను కార్‌జాకింగ్ ఆరోపణలపై అరెస్టు చేసింది. దీనిపై ట్రంప్ మాట్లాడుతూ డిసి దీనిని త్వరగా సరిదిద్దుకోకపోతే నగరాలను ఫెడరల్ నియంత్రణలోకి తీసుకోవాల్సి వస్తుందని పోస్ట్ చేశారు.

వాషింగ్టన్‌లో నేరాలు నియంత్రణలో లేవని ట్రంప్ ఆవేదన వ్యక్తంచేశారు. వాషింగ్టన్ డిసికి రాష్ట్ర హోదా లేకపోవడంతో ఫెడరల్ పర్యవేక్షణ కొరవడుతోంది. ఫలితంగా నేరాలు పెచ్చుమీరుతున్నాయని చెబుతున్నారు. గతేడాది కూడా 14 ఏళ్ల కుర్రాడు కార్‌జాకింగ్‌లో ఒక లిఫ్ట్ డ్రైవర్‌ను చంపినట్టు ఆరోపణలు ఎదుర్కొన్నాడు. ఈ దాడిపై దర్యాప్తు కొనసాగుతోందని, మరికొంతమంది నిందితుల కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## సంక్షిప్తంగా..

### కాలిఫోర్నియాలో వేగంగా వ్యాపిస్తున్న భారీ కార్చిచ్చు!



**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికాలోని సెంట్రల్ కాలిఫోర్నియాలో ఈ నెల 1న అంటుకున్న భారీ కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తోంది. 'గిఫోర్డ్'గా పేర్కొన్న ఈ కార్చిచ్చు ప్రస్తుతం 65 వేల ఎకరాలకు పైగా విస్తరించింది. భారీగా మంటలు ఎగసిపడుతుండటంతో చుట్టుపక్కల దట్టమైన పొగ వ్యాపించింది. లాస్‌ఏంజెలెస్, వెంచురా, కార్న్ వంటి దక్షిణ కాలిఫోర్నియా కౌంటీల్లోని నివాసితులతో పాటు పొరుగున ఉన్న లాస్‌వేగాస్‌లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో పలు సూచనలు చేశారు. ప్రభావం ఎక్కువగా ఉండే శాంటామారియా వంటి ప్రాంతాల్లోని వారిని తరలిస్తున్నారు. మరోవైపు మంటలను అదుపు చేసేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. సోమవారం నాటికి 3 శాతం మాత్రమే అదుపులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

### తమిళనాడు మత్స్యకారులను విడిపించండి: స్టాలిన్



**చెన్నై, ఆగస్టు 6:** శ్రీలంక నౌకాదళం అరెస్టుచేసిన తమిళనాడు మత్స్యకారులను విడిపించేందుకు దౌత్యపరంగా కృషిచేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేంద్ర విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్‌కు లేఖరాసారు. శ్రీలంక నావికాదళం 13 మంది తమిళనాడు మత్స్యకారులను తమ జలాల్లోకి ప్రవేశించారని అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం శ్రీలంక అధికారులు మొత్తం 173 ఫిషింగ్ పడవలతోపాటు 80 మంది మత్స్యకారులను అరెస్టుచేసారు. ఈ అరెస్టులవల్ల వారి కుటుంబాల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిన్నదని చెపుతున్నారు. అంతేకాకుండా కుటుంబాల్లో ఆందోళన కూడాప ఎరిగిందని తక్షణమే దౌత్యపరమైన చర్చలు, సంప్రదింపులతో వారి పడవలు, మత్స్యకారులందరినీ విడుదలచేయించాలని కోరారు. అంతకుముందు గతనెలలో కూడా స్టాలిన్ జైశంకర్‌కు ఇదే సమస్యపై మూడు లేఖలు రాసారు.

### సింహంతో చెలగాటమాడితే అంతే!

**భావ్‌నగర్, ఆగస్టు 6:** ఆహారం తింటున్న సింహానికి అత్యంత సమీపంగా వెళ్లి వీడియో తీసుకునేందుకు ప్రయత్నించి ప్రాణాల మీదకు తెచ్చుకున్న యువకుడి సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ వివరాల్లోకి వెళితే గుజరాత్‌లోని భావనగర్ జిల్లాలో ఈ సంఘటన చోటుచేసుకుంది. అడవిలో ఒక సింహం తాను వేటాడిన జంతువును తింటోంది. ఆ సమయంలో ఓ యువకుడు తన ఫోన్ చేతిలో పట్టుకుని నెమ్మదిగా దాని దగ్గరికి వెళ్లాడు. ఆ మృగరాజుతో ఓ క్లోజప్ వీడియో తీయాలన్నది అతని ఉద్దేశం. మొదట తన ఆహారంలో నిమగ్నమైన సింహం, కాసేపటికి తన దగ్గరికి వస్తున్న వ్యక్తిని గమనించింది. వెంటనే తీవ్ర ఆగ్రహానికిలోనైన సింహం, పెద్దగా గర్జిస్తూ ఆ యువకుడి వైపు దూసుకొచ్చింది. దీంతో భయపడిపోయిన ఆ యువకుడు, నెమ్మదిగా వెనక్కి అడుగులు వేస్తూ అక్కడి నుంచి తప్పుకున్నాడు. అదృష్టవశాత్తూ సింహం తన ఆహారం వద్దకు తిరిగి వెళ్లిపోవడంతో అతను సురక్షితంగా బయటపడ్డాడు. ఆ సమయంలో చుట్టుపక్కల ఉన్నవారు భయంతో కేకలు వేయడం వీడియోలో వినిపించింది.

### పక్షి ఢీకొట్టడంతో విమానం క్యాబిన్ మొత్తం పొగలు

**ప్యారిస్, ఆగస్టు 6:** పారిస్ వెళ్తున్న ఒక విమానం ముక్కు భాగాన్ని పక్షిఢీకొనడంతో క్యాబిన్ మొత్తం పొగతో నిండిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. అనంతరం విమానం బయలుదేరిన 20 నిమిషాలకే వెనక్కి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఆర్‌టిడాట్‌కామ్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. అందులో ఒక ప్రయాణికుడు ఆక్సిజన్ మాస్క్ పట్టుకుని భయపడుతుండటం కనిపిస్తుంది. ఐబేరియా విమానం ఐబి579 మాడ్రిడ్‌లోని అడోల్ఫో సువారెజ్ మాడ్రిడ్‌బారాజాస్ విమానాశ్రయం నుంచి బయలుదేరింది. గాల్లోకి ఎగిరిన 20 నిమిషాలకే ఒక పెద్ద పక్షి విమానం ముక్కు భాగాన్ని బలంగా ఢీకొంది. దీంతో విమానాన్ని వెనక్కి మళ్లించి అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. విమానంలో ఉన్న ప్రయాణికుడు జియాన్‌కార్లో సాండోవల్ ఈ భయానక దృశ్యాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మొదట అది సాధారణ గాలి దుమారం అనుకున్నాం, కానీ తర్వాత భయానక శబ్దాలు వినిపించడం మొదలైంది. ఏదో జరిగిందని మాకు అర్థమైందని ఆయన పేర్కొన్నారు.



బుధవారం యూరియ కోసం బారులు తీరిన రైతులు

## దుబ్బాకలో యూరియా తిప్పలు

**దుబ్బాక, ఆగస్టు 6, ప్రభాతవార్త :** యూరియ కోసం రైతులు గత మూడురోజులుగా పడిగాపు కాస్తున్న యూరియ అందడంలో జ్యాపం జరుగుతోంది. వర్ష కాలంలో రైతులు అధిక మొత్తంలో వరి, అలాగే మొక్కజోన్న, పత్తిసాగు కోసం యూరియ అధికంగా అవసరంఉండగా తగినంతగా యూరియ రైతులకు అందుబాటులో లేకపోయింది. దుబ్బాక మండల పరిధిలోని వ్యవసాయ సహకార సంఘంకార్యాలయం ఎదుట బుధవారం రైతులు యూరియ కోసం ఉదయం నుండి రాత్రి వరకు బారులు తీరారు. ప్రతి రోజు కేవలం 556 బస్తాల యూరియ మాత్రమే దుబ్బాకకు దిగుమతి అవుతోంది కాని ఇది రైతులకు సరిపోవడం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.



## వైఆర్‌పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

**హైదరాబాద్,ఆగస్టు 6 ప్రభాతవార్త:**వైఆర్‌పి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు,ఛైర్మన్ ఎలిశాల రవిప్రసాద్ బుధవారం మాధాపూర్‌లోని వైష్ణవి గ్రూప్ కార్పోరేట్ కార్యాలయంలోజరిగిన ఒక కార్యక్రమంలో రూ.9లక్షల విలువైన స్కాలర్‌షిప్‌ను 40మంది విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్కాలర్‌షిప్‌ను పొందిన వారిలో ఎంబిబిఎస్, ఇంజనీరింగ్, స్కూల్, ప్రాథమిక విద్యను అభ్యసించేవారు ఉన్నారు. విద్యా, ప్రతిభ.ఆర్థికస్థితి ఆధారంగా చేసుకుని ఎంపిక చేసి విద్యార్థులకు అందచేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇంత వరకు వైఆర్‌పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాతోపాటు ఇతర రాష్ట్రాల్లో 350 విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్‌లను అందచేసినట్లు తెలిపారు. తమ సంస్థద్వారా ఆర్థిక సాయం అందుకున్నవారిలో డాక్టర్లు, ఇంజనీర్లు, పోలీసు అధికారులు,ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు తెలిపారు. విద్యే సమాజాన్ని మార్చగలశక్తివంతమైన సాధనమని, మీకు మేకు ఇచ్చే సహాయాన్ని మీరు భవిష్యత్తులో మరొకరికి అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానవ హక్కుల సంఘం ఛైర్మన్,జస్టిస్ షమీమ్ అక్తర్, రిటైర్డ్ ఐఏఎస్ ఎం. జగదీశ్వర్‌లు సంస్థ చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు.



బుధవారం జయశంకర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి తదితరులు

## జయశంకర్ చిత్రపటానికి స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి నివాళి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు6:** తెలంగాణ జాతిపిత ప్రొపెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధే ఆశయంగా, శ్వాసగా యావజ్జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్ అని పేర్కొన్నారు. మండలి ఛైర్మన్ మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా జీవించిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే త్యాగం చేసారని వివరించారు. మన నీళ్లు మనకు, మన ఉద్యోగాలు మనకు అని గర్జించిన ధీశాలి ఆయన అని తెలిపారు. తెలంగాణ ఆవశ్యకతను యువతకు అర్థం అయ్యేలారచనలు చేసి, రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిగా నిలిచారని చెప్పారు. జయశంకర్ జీవితం నేటి యువతకు ఆదర్శమని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వారి సేవలను గుర్తించి, వారి పేరుని భూపాలపల్లి జిల్లాకు, వ్యవసాయ యూనివర్సిటికీ పెట్టి గౌరవించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహాచార్యులు, శాసనసభ అధికారులు, ఉద్యోగులు, చైర్మన్‌పేషీ అధికారులు పాల్గొన్నారు.

## దోస్త్‌లో స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తి

**హైదరాబాద్,ఆగస్టు 6 ప్రభాతవార్త:** తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి దోస్త్ 2025-26 స్పెషల్ కేటాయింపు పూర్తయ్యిందని, మొత్తం 54,048 మంది విద్యార్థులలు సీట్లు పొందినట్లు తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైరనమన్, కాలేజ్ విద్యాశాఖ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో మొత్తం సీట్లు పోందిన అభ్యర్థుల సంఖ్య 54,048కాగా మొదటి ప్రాధాన్యతలతో సీట్లు పొందిన వారు44,889 మంది సీట్లు పొందినట్లు చెప్పారు.రెండో ప్రాధాన్యత లేదా ఇతర ప్రాధాన్యలతో సీట్లు పొందిన వారు 9159 మంది, తక్కువ వెబ్ ఆప్షన్ ఇవ్వడంతో సీట్లు లభించని అభ్యర్థులు 3290 మంది ఉన్నట్లు తెలిపారు. స్పెషల్ ఫేజ్‌లో వెబ్ ఆప్షన్లు ఇచ్చిన అభ్యర్థుల సంఖ్య మొత్తం 57,338 మంది ఉన్నట్లు తెలిపారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 8న ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలన్నారు. ప్రభుత్వం లేదా విశ్వవిద్యాలయ కళాశాలల్లో సీట్లుపొందిన వారు ఈ పాస్ ఫీజు రీయంబర్స్ మెంట్ అర్హత ఉన్నవారు రూ,500 లేదా 1000చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన వారికి ఓటీపీ ఆధారంగా పూర్తి స్థాయి ధృవీకరణ జరుగుతుందని ఈ నెల 8లోగా తప్పనిసరిగా రిపోర్టు చేయక పోతే వారికి కేటాయించిన సీట్లు రద్దు అవుతాయన్నారు. కామర్స్‌లో 22,328, ఫిజికల్ సైన్సెస్‌లో 12,211,లైఫ్ సెన్సెస్‌లో 10,435, ఆర్ట్స్‌లో 8979, ఇతర కోర్సుల్లో 95 మంది సీట్లు పొందినట్లు చెప్పారు.

## బీహార్‌లో ఓట్లను తొలగించే కుట్రపన్నుతోన్న బిజెపి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**హైదరాబాద్,ఆగస్టు 6,ప్రభాతవార్త:** బీహార్ రాష్ట్రంలో జరుగబోతున్న ఎన్నికల్లో తనకు వ్యతిరే కంగా వున్న ఓట్లను తొలగించి, అక్రమ పద్ధతుల్లో అధికారంలోకి రావాలని బిజెపి కుట్రపన్నుతోందని సీపిఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి జాన్ వెస్లీ ఆరోపించారు.బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీహార్‌లో సుమారు 64 లక్షల ఓట్లను ఎన్నికల కమిషన్ తొలగించిందని,. ఇందులో అత్యధికంగా మైనారిటీలు, ప్రతిపక్షాలకు సంబంధించిన ఓట్లే ఉన్నాయని, బీజెపికి వ్యతిరేకంగా ఓట్లేస్తారని భావించి తొలగించిందన్నారు.ఎస్సీ నియోజకవర్గాలలో 40నుండి 60 శాతం ఓట్లను తీసేసిందన్న ఆయన ఎన్నికల కమిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అండదండలతో బిజెపి ఆ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కుట్రపన్నుతోందని ఆయన ఆరోపించారు.దీన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆగస్టు 8న తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఐ(ఎం) పార్టీ పిలుపునిస్తోందని,ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

## రెండు చోట్ల 14.4కేజీల గంజాయి స్వాధీనం

**హైదరాబాద్,ఆగస్టు6 ప్రభాతవార్త :**ఇంటర్ మీడియట్ చదువుతూ హోటల్లో వెయిటర్‌గా పనిచేస్తూ గంజాయి సరఫరా చేస్తున్న సునీల్ నాయక్(20) ఎక్సైజ్ సిబ్బంది పట్టుకుని అతని వద్ద నుంచి 14 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. ఒరిస్సా నుంచి కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి సరఫరా జరుగుతుందన్న సమాచారం మేరకు నిఘాపెట్టిన అధికా రులు సికింద్రాబాద్ వేస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలో సునీల్‌ను తనిఖీ చేయగా అతని వద్ద గంజాయి లభించింది. దాని విలువ రూ.7 లక్షల ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

మరో కేసులో సికింద్రాబాద్ క్లాక్‌టవర్‌వద్ద జుర్రు ప్రవీణ్ అనే వ్యక్తి వద్ద నుంచి 400 గ్రాముల గంజాయిని డిటిఎఫ్ సీఐ సౌజన్య టీం పట్టుకున్నారు.

# జాతీయ చేనేత దినోత్సవం నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు

### 33మంది నేత కార్మికులు,డిజైనర్లు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులకు ఎంపిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు6:** రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 33 మంది నేత కార్మికులు, డిజైనర్లకు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులు ప్రదానం చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత, పవర్‌లూమ్ కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి పలు కార్యక్రమాలను అమలు చేసింది. అన్ని శాఖలు, కార్పొరేషన్లు, సంస్థలు టిజిఎస్‌సిఓ ద్వారా వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. 2025-26లో ఇప్పటివరకు రూ.587.26 కోట్ల విలువైన ఆర్డర్లు ఇచ్చింది. ఇందిరా మహిళ శక్తి స్వయం సహాయక బృందాలకు ఏడాదికి రెండు సార్లు ఉచితంగా చీరల పంపిణీ. 65 లక్షల మంది మహిళలకు పంపిణీ చేసేందుకు 131 మ్యాక్స్, 56 చిన్నతరహా పరిశ్రమలలో చీరలు తయారు చేయిస్తున్నారు. రూ.50 కోట్ల కార్పస్ ఫండ్‌తో గత ఏడాది టిజిఎస్‌సిఓ నోడల్ ఏజెన్సీగా వేములవాడలో యార్న్ డిపోను ఏర్పాటు చేసింది. కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని హైదరాబాద్‌లో నెలకొల్పింది. చేనేత కార్మికులకు రూ.లక్ష వరకు రుణ మాఫీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేసింది. ఈ పథకానికి రూ.33 కోట్లు మంజూరు చేసింది. తెలంగాణ నేతన్న అభయహస్తం (నేతన్న పొదుపు- (థ్రిఫ్ట్ ఫండ్)లో భాగంగా కార్మికుల డబుల్ మద్దతు జీతం నుండి 8శాతం పొదుపు చేస్తే, ప్రభుత్వం వారి జీతానికి డబుల్ మద్దతుగా ఇస్తుంది. ఈ పథకంతో దాదాపు 36,133 మంది కార్మికులు లబ్ధి పొందుతున్నారు. పవర్‌లూమ్ కార్మికుల థ్రిఫ్ట్ ఫండ్ పథకంలో దాదాపు 15 వేల మంది లబ్ధిపొందుతున్నారు. ఈ ఏడాది బడ్జెట్లో ఈ పథకానికి రూ.30 కోట్లు కేటాయించారు. తెలంగాణ నేతన్న భద్రత పథకం కింద చనిపోయిన చేనేత, అనుబంధ కార్మికుల కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థిక సాయం అందజేస్తుంది. తెలంగాణ నేతన్నకు భరోసా పథకాన్ని కూడా ప్రభుత్వం అమలు చేస్తోంది. కార్మికులకు ప్రోత్సాహకంగా సంవత్సరానికి రూ.18 వేలు, అనుబంధ కార్మికులకు రూ.6వేలు అందిస్తుంది. ఈ ఏడాది రూ.12.20 కోట్ల పరిపాలనా అనుమతి కూడా ఇచ్చింది. **కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపికైన వారి జాబితా:** కరీంనగర్- తుమ్మ రామస్వామి,కరీంనగర్- గుర్రం కొండయ్య, మంచిర్యాల-లిక్కి శంకరయ్య, వరంగల్-కందె నర్సింగరావు,జనగాం-గ్యాదవల్లి విజయ ప్రకాశ్, రాజన్న సిరిసిల్ల- ఎల్లిరేణు, రంగారెడ్డి-గంజం శ్రీనివాస్, రంగారెడ్డి- గుర్రం చంద్రమౌళి,హైదరాబాద్-కర్నాటి రమేశ్,సిద్దిపేట-జిందం రాజేశం, సిద్దిపేట-బైరి శ్రీనివాస్,సిద్దిపేట-మంతరి వెంకటేశం,యాదాద్రి భువనగిరి-గూడ పవన్,యాదాద్రి భువనగిరి-కొలను శంకర్,యాదాద్రి భువనగిరి-సామల భాస్కర్, యాదాద్రి భువనగిరి-మంగళపల్లి శ్రీహరి,యాదాద్రి భువనగిరి-చెలిమల కృష్ణ, నల్గొండ-కర్నాటి సదర్శన,నల్గొండ- చిలుకూరి శ్రీనివాసులు,నల్గొండ-చిట్టిపోలు ధనుంజయ,నల్గొండ-గజుల అనిల్,నల్గొండ-గుర్రం యాదయ్య,నల్గొండ-మునగపాటి శ్రీనివాస్, నల్గొండ కర్నాటి కృష్ణయ్య, నల్గొండ-అవరి రవీంద్ర, నారాయణపేట- జన్ను ఆంజనేయులు, నారాయణపేట-యాంగల్ ఆంజనేయులు,జోగులాంబ గద్వాల్-సూర్య వెంకటేష్,జోగులాంబ గద్వాల్-లక్ష్మీ,వనపర్తి-దేవరకొండ సీతన్న,వనపర్తి-శిలబుద్దన్న, వనపర్తి-మహంకాళి సులోచన,వనపర్తి-సారంగి రాములు ఉన్నారు.

### రాజీవ్‌స్వగృహ ప్లాట్లకు భారీ స్పందన

## ప్రభుత్వానికి రూ.100కోట్ల ఆదాయం

**హైదరాబాద్,ఆగస్టు 6 ప్రభాతవార్త:**సొంత ఇల్లు అనేది ప్రతీ ఒక్కరి కల. దీనిని నెరవేర్చుకోవడానికి చాలా మంది తమ సంపాదనలో సేవింగ్స్ చేసుకొని ప్లాట్ లేదా ఇండిపెండెంట్ హౌస్‌లను కొనుగోలు చేస్తుంటారు. అయితే ప్రభుత్వం కొన్ని ప్లాట్లను తక్కువ ధరలకు వేలం వేసి విక్రయిస్తున్నారు. దీనిలో భాగంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని రాజీవ్ స్వగృహ ప్లాట్లకు వేలం వేయగా దాదాపు రూ.100 కోట్ల వరకు ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని బహదూర్‌పల్లిలో ఉన్న రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలానికి అనూహ్యమైన స్పందన లభించింది. ఈ విషయాన్ని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం వెల్లడించారు. మంగళవారం జరిగిన బహిరంగ వేలంపాటలో మొత్తం 68 ప్లాట్లకు గాను.. తొలి రోజు 50 ప్లాట్లకు వేలం నిర్వహించారు. రాత్రి 8 గంటల వరకు జరిగిన ఈ వేలంపాటలో గరిష్టంగా చదరపు గజం ధర రూ. 46,500 పలికినట్లు గౌతం తెలిపారు. వేలం నిర్వహించిన 50 ప్లాట్ల విక్రయం ద్వారా సుమారు రూ. 100 కోట్ల మేర ఆదాయం వచ్చిందని మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం తెలిపారు.సుమారు 119 మంది ఈ ప్లాట్లను కొనుగోలు చేయడానికి పోటీ పడ్డారు. సగటున ప్రతీ ఒక్క ప్లాట్‌కు 30 మందికి పైగా పోటీ పడ్డారంటే.. వీటికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. అంతే కాకుండా.. ఈ ప్లాట్లు ఔటర్ రింగ్ రోడ్డుకు(ఓఆర్ఆర్) అతి సమీపంలో ఉండటం కూడా ఈ భారీ డిమాండ్‌కు ఒక కారణంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న నిపుణులు చెబుతున్నారు. వేలంలో విక్రయించబడిన ఈ ప్లాట్లు 200 నుంచి 1000 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయి.వీటిలో కార్నర్ ఫ్లాట్‌కు రూ. 30,000.. మిడిల్, ఇతర ఫ్లాట్లకు రూ. 27,000 కనీస ధరగా నిర్ణయించారు.ఈ వేలంలో కార్నర్ ప్లాట్లకు అత్యధిక ధర పలకడం విశేషం.

## ముస్లిం రిజర్వేషన్లను తీసేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### కాంగ్రెస్ వైఫల్యాలన్నీ బిజెపిపై నెట్టే ప్రయత్నం: ఎన్.రాంచందర్ రావు



బుధవారం గోదావరిఖనిలో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** బీసీలపై కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, 42శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లిం రిజర్వేషన్లను తీసేసి, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. గోదావరిఖనిలోని బల్మూరి అమరేందర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢల్లీలో బీసీ రిజర్వేషన్ల విషయంలో ధర్నా చేపట్టారని, కామారెడ్డిలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఢల్లీకి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించిన సమయంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యని పిలిచారని, మరి కర్ణాటక రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పరిస్థితి గురించి రేవంత్ రెడ్డి సిద్ధరామయ్యని అడగాలని అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ నాయకులు పదేపదే బీజేపీపై అభాండాలు వేస్తూ, తమ వైఫల్యాలన్నీ బీజేపీపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లపై బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు బీజేపీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు భేషరతుగా మద్దతు తెలిపారని, ఆ తర్వాత బిల్లు పాస్ అయి 6 నెలలు గడిచిందని, అంతకంటే ముందు స్థానిక సంస్థల, పంచాయతీల గడువు తీరి ఏడాది గడిచిపోయిందని, అయినా స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లిం రిజర్వేషన్లు ఇస్తామని ప్రయత్నం చేస్తోందని, దీంతో అస్కలెన బీసీలకు 42 నుంచి 32 శాతానికి పడిపోనున్నాయని అన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటోందని, కానీ ఆ 42 శాతాల్లో 10 శాతం ముస్లింలను చేర్చి, బీసీ జాబితాలోకి మతపరమైన రిజర్వేషన్లను చొప్పించడం ద్వారా అస్కలెన బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తోందని అన్నారు. గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం 4 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు ఇచ్చి, బీసీ రిజర్వేషన్లను కుదించిందని, దీనిపై కేసు ఇంకా కోర్టులో పెండిరగ్‌లో ఉందని అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 10 శాతం రాజకీయ ముస్లిం రిజర్వేషన్లు పెంచి బీసీలకు రావాల్సిన రిజర్వేషన్లు రానివ్వకుండా కుట్ర చేస్తోంది. గతంలో హెచ్‌ఎంసిలో 50 బీసీ రిజర్వ్ డివిజన్లలో 35 పైగా సీటు ఎంఐఎం పార్టీ గెలిచిందని, దీంతో అస్కలెన బీసీలకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, బిజెపి రాష్ట్ర నాయకులు గోమాస శ్రీనివాస్, ధర్మపురి, జక్కుల నరహరి తదితరులున్నారు.

## ఇందిరమ్మ పాలన కాదు..బకాయిల పాలన: ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నడిచేది ఇందిరమ్మ పాలనకాదని, బకాయల పాలన అని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. బుధవారంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గతంలో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, కౌన్సిలర్లు తమ ఊరు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు కాంట్రాక్టులు చేశారన్నారు. ప్రస్తుతం సుమారు రూ.600 కోట్లు బకాయిలు ఉన్నాయి. ఈ రూ.600 కోట్లు తక్షణమే, బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, రాష్ట్రంలో 54,000 మంది మధ్యాహ్న భోజనం వండే మహిళలకు నెలకు కేవలం రూ.3,000 మాత్రమే ఇస్తున్నారు. ఆ మొత్తం కూడా ఇప్పటివరకు చెల్లించలేదని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్యాహ్న భోజనం వండే మహిళలకు ప్రస్తుతం ఇస్తున్న రూ.3,000 స్థానంలో కాంగ్రెస్ నెలకు రూ.5,000 ఇస్తుందని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ గెలిచిన తర్వాత ఇప్పటివరకు రూ.5,000 ఇవ్వడం కాదు కదా నెలకు రూ.3,000 కూడా గత ఏడు నెలలుగా చెల్లించలేకపోతున్నారు. ఈ మొత్తాన్ని తక్షణం విడుదల చేయాలన్నారు.

## బిసిని సిఎం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్‌కు లేదు

### కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలి

### ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల్ శంకర్



**హైదరాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ ఎలాంటి దుష్ప్రచారం చేసుకుంటుందో రాష్ట్రంలోని బిసిలు అన్నీ గమనిస్తున్నారని ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ పేర్కొన్నారు. బుధవారం బిజెపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం లేదన్నారు ఈ విషయాన్ని శాసనసభలో బిల్లు పెట్టిన సందర్భంలోనే మేము స్పష్టంగా చెప్పామని, బిసి రిజర్వేషన్ల బిల్లు పెట్టినట్టే పెట్టి, ముస్లింలను బిసి రిజర్వేషన్లలో చేర్చి, ఆ బిల్లును సమర్థించకుండా తప్పించుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఇక్కడ బిల్లు పెడతారు, భవిష్యత్తులో ఢిల్లీలో ధర్నా చేస్తారు అని అప్పుడే చెప్పానని అన్నారు. మేము చెప్పినదే ఈరోజు కాంగ్రెస్ చేస్తున్న నాటకాల రూపంలో నిజమవుతుందని, శాసనసభలో ముస్లింలు లేనట్లుగా 42 శాతం బిసిలకు రిజర్వేషన్లు ఇస్తామా అనే ప్రశ్నకు ఇప్పటికీ కాంగ్రెస్ సమాధానం ఇవ్వలేదన్నారు. ముస్లింలకు 10 శాతం కట్టబెట్టాలన్న ఆలోచనతోనే నడుస్తుందని, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు అమలయ్యాయి, ఇప్పుడు 42 శాతం పేరుతో రిజర్వేషన్లు పెరిగినట్లు చెప్పి, అందులో 10 శాతం ముస్లింలకు కేటాయించడం వల్ల బిసిలకు మిగిలేది 32 శాతమే అన్నారు. అంటే 2014లో ఉన్న 34 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు 32 శాతానికి తగ్గుతున్నాయని, ఇది ఏ రకమైన వ్యవహారమో ఈరోజు రాష్ట్రంలో బిసిలు అర్థం చేసుకున్నారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో సంవత్సరానికి రూ.20,000 కోట్ల బిసి సబ్ ప్లాన్ నిధులు కేటాయిస్తామని చెప్పారు. రెండు బడ్జెట్లు పూర్తయ్యినా, నయాపైసా కూడా విడుదల కాలేదు. 50 ఏళ్లపాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక బిసిని ప్రధాని చేయాలన్న ఆలోచన చేసిందా? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కసారి అయినా బిసిని ముఖ్యమంత్రిగా చేయాలన్న ఆలోచన కూడా చేయలేదు. నాలుగు ముఖ్యమంత్రులను మార్చినప్పుడు, ఒక్కసారి అయినా బిసికి అవకాశం ఇవ్వలేదన్నారు.

## మరో రూ.5 వేల కోట్ల రుణం చేసిన సర్కార్

**హైదరాబాద్, అగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ తాజాగా మరో రూ.5 వేల కోట్లు అప్పు తెచ్చింది. ఈ మేరకు ఈ మొత్తాన్ని ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టడం ద్వారా సేకరించింది. రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) నిర్వహించిన ఈ వేలంలో పాల్గొని రాష్ట్ర ఆర్థికశాఖ ఈ 5 వేల కోట్లను సేకరించింది. సెక్యూరిటీ బాండ్లు పెట్టి ఇప్పుడు రూ.5 వేల కోట్లు తీసుకున్నట్టు రిజర్వ్ బ్యాంక్ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ రుణంలో 19 ఏండ్లకు 7.19 శాతం వార్షిక వడ్డీతో రూ.1,000 కోట్లు, 22 ఏండ్లకు 7.21 శాతం వార్షిక వడ్డీతో మరో రూ.1,000 కోట్లు, 23 ఏండ్లకు 7.21 శాతం వార్షిక వడ్డీతో ఇంకో రూ.2 వేల కోట్లు, 24 ఏండ్లకు 7.19 శాతం వార్షిక వడ్డీతో రూ.1,000 కోట్లు తీసుకున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ నెలాఖరు వరకూ తొలి త్రైమాసికంలో రూ.17,400 కోట్లు రుణ సమీకరణ చేసింది.తదుపరి జూలై నుండి సెప్టెంబరు వరకూ కలిగిన రెండో త్రైమాసికంలో రూ.12 వేల కోట్లు రుణం తీసుకుంటామని రిజర్వ్ బ్యాంక్‌కు ప్రతిపాదనలు పంపింది. అయితే, ఈ క్వార్టర్‌లో ఒక్క జూలై నెలలోనే రూ.8.500కోట్లు సేకరించింది. ఇప్పుడు తొలివారంలోనే ఆర్బీఐనుంచి మరో రూ.5వేల కోట్లు రుణం సేకరించింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఐదునెలలు కూడా గడవక ముందే రూ.30,900కోట్లు రుణ సమీకరణ చేసింది.



## ఎసిబికి చిక్కిన జగిత్యాల జిల్లా ఆర్టీఒ

### రూ.22వేల లంచం తీసుకుంటుండగా పట్టివేత

**జగిత్యాల రూరల్, ప్రభాతవార్త:**జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి లో గల ఆర్టిఓ కార్యాలయంలో బుధవారం రోజున ఆర్టీఏ అధికారి బద్రు నాయక్ తన వ్యక్తిగత డ్రైవర్ ద్వారా ఒక వ్యక్తి నుంచి రూ. 22,000 రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డాడు వివరాలు ఇలా ఉన్నాయి కోరుట్లకు చెందిన శశిధర్ అనే వ్యక్తి జెసిబి కి సరైన పత్రాలు లేవని డిటిఓ వెహికల్ ని సీజ్ చేయడంతో పాటు బాధితుడు ఫోన్ కూడా తీసుకున్నారు వెహికల్ పై ఎలాంటి కేసు కాకుండా ఫోన్ తిరిగి ఇవ్వడానికి 40,000 లంచం డిమాండ్ చేయగా 35వేల రూపాయలకు బేరం కుదుర్చుకున్నారు ఇందుకుగాను 2025 ఆగష్టు 4వ తేదీన 13 వేల రూపాయలను చెల్లించగా మిగతా 22వేల రూపాయలను బాధితుడు ఆగష్టు 6వ తేదీ బుధవారం రోజున ఆర్టీఏ అధికారి తన వ్యక్తిగత డ్రైవర్ ద్వారా లంచం తీసుకుంటుండగా పక్క సమాచారంతో అవినీతి నిరోధకశాఖ ఏసీబీ అధికారులు కార్యాలయం ముట్టడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా సాక్షాదారాలతో బద్రు నాయక్‌ను డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని బద్రునాయక్ పై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు ఏసీబీ డి.ఎస్.పి విజయ్ కుమార్ తెలిపారు ఈ సంఘటనతో జిల్లా ఆర్టీఏ కార్యాలయంలో ఉద్రిక్తత నెలకొంది.

## డిజిపి అర్థ వార్షిక క్రైం రివ్యూ మీటింగ్

### పలు అంశాలపై ప్రశంసలు, మరికొన్నింటిపై కీలక సూచనలు

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** డిజిపి జితేందర్ బుధవారం నాడు అర్థ వార్షిక క్రైం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, పర్సనల్ విభాగం అదనపు డిజి అనిల్ కుమార్, సిఐడి చీఫ్ చారు సిన్హా,రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల కొత్వాళ్లు సుధీర్‌బాబు, అవినాష్ మొహంతి, పి అండ్ ఎల్ ఐజి రమేష్, ఐజి చంద్రశేఖర్ రెడ్డితో పాటు డిఐజి తఫ్సీర్ ఇక్బాల్ అన్ని రేంజిల డిఐజిలు, జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి గడచిన ఆరు నెలల కాలంలో రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులతో పాటు నేరాల నివారణకు పోలీసులు తీసుకున్న చర్యలను ప్రశంసించారు. శాంతి భద్రతలు సవ్యంగా వుండడంతో పా టు అనేక కేటగిరిల్లో నేరాల తగ్గుదల వుందని డిజిపి తెలిపారు. ప్రతీ జిల్లాలో నేరాల విష యంలో తీసుకోవాల్సిన చర్యల గురించి డిజిపి వివరిం చారు. దీంతో పాటు సైబర్ నేరాల కట్టడికి, ఆర్థిక నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను కూడా డిజిపి వివరించారు, విజిబుల్ పోలీసింగ్ వల్ల చాలా వరకు నేరాలను నివారించవచ్చని ఆయన తెలిపారు. ప్రజల భద్రతకు మరింత కష్టపడి పనిచేయాలని, మహిళల భద్రతకు పెద్ద పీట వేయాల ని, మనుషుల అక్రమ రవాణాను నిరోధించా లని, షీ బృందాలు, భరోసా కేంద్రాలు పటిష్టంగా వుంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించ వచ్చని డిజిపి తెలిపారు. సమావేశం చివరి దశలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్ సైబర్ నేరాలకు తమ విభాగం తీసుకుంటున్న చర్యలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సైబర్ నేరాల వల్ల అమాయకులు మోసపోతున్న తీరు, వీటిని ఎలా అరికట్టవచ్చు అనే దాని పై ఆమె పోలీసు అధికారులకు వివరించారు.

## రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానాల అమలు తీరుపై సిఎస్ సమీక్ష

**కేంద్ర కేబినెట్ కార్యదర్శి స్వయంగా పర్యవేక్షణ: కేంద్ర ప్రభుత్వ అధికారి**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు6:**రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానాల అమలు తీరుపై బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో, రాష్ట్రంలో వ్యాపార సౌలభ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో వివిధ సంస్కరణల అమలు స్థితిని ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, నియంత్రణ ప్రక్రియలను సరళీకృతం చేయడం ద్వారా మరింత మెరుగుదలకు గణనీయమైన అవకాశం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి, ఉపాధి అవకాశాలను సృష్టించడానికి ఈ ప్రయత్నాలు చాలా కీల కమని ఆయన అన్నారు. వివిధ సంస్కరణల అమలుపై కేంద్ర ప్రభుత్వం సూచించిన గడువును ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారిణి, టాస్క్‌ఫోర్స్ సభ్యురాలు సుకృతి లిఖి సుల భతర వాణిజ్యవిధానంలో అమలు జరుగుతున్న సంస్కరణలలో రాష్ట్ర పనితీరును ప్రశంసించారు,ఈ సమావేశంలో రవాణా, రోడ్లు, భవనాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, ఐటీఈ సీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్,హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, కార్మిక, ఉపాధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె.శ్రీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిసి రిజర్వేషన్ ధర్నాకు ఇండియాకూటమి ఎంపిల సంఘీభావం

### దక్షిణాది ప్రజలు పోరాడితే కేంద్రంలోని పేదల శత్రువుల ఓటమి ఖాయం : బీహార్ ఎంపి పప్పుయాదవ్

### కరుణానిధి తరహాలో చరిత్రలో రేవంత్ పేరు లిఖించబడుతోంది: ఎన్‌సిసి ఎంపి సుప్రియా సూలె

### తమిళనాడు తరహాలో రిజర్వేషన్ పెంపు కోసం తెలంగాణలో పోరాటం: లోక్‌సభ ఎంపి కనిమొళి

**హైదరాబాద్,ఆగస్టు 6,ప్రభాతవార్త:** తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి పై ప్రశంసల వర్షం కురిపించారు పలు జాతీయ పార్టీల నాయకులు. నేడు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్లపై పార్లమెంటు చట్టబద్ధత చేయాల్సిన అంశంపై రాష్ట్ర, జాతీయ కాంగ్రెస్ నాయకులు చేపట్టిన ధర్నాలో ఇండియా కూటమి నేతలు ఎంపిలు మద్దతు ప్రకటించారు. దక్షిణాది ప్రజలు మార్పు కోసం పోరాడినప్పుడు కేంద్రంలో ఉన్న పేదల శత్రువులు ఓడిపోవడం ఖాయం అని బిహార్ కు చెందిన ఎంపీ పప్పు యాదవ్ చెప్పారు . బుధవారం జంతర్‌మంతర్‌లో జరిగిన ధర్నాలో ఇండియా కూటమికి చెందిన ఎంపిలు వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పప్పు మాట్లా డుతూ దేశంలో మార్పు, సామాజిక న్యాయం, పోరాటాలు దక్షిణ భారత దేశం నుంచే మొదలవుతాయని ఉప్పువేశారు. ఇవాళ జరుగుతున్న బిసి రిజర్వేషన్ల పోరాటం ఉన్నత, బలహీన వర్గాల మధ్య కాదని సామాజిక మార్పు కోసమేనన్నారు. పెరియార్, అంబేద్కర్, పూలేల స్ఫూర్తి ఎవరికైనా ఉంటే అది కేవలం రాహుల్ గాంధీకి మాత్రమేనన్నారు. రాహుల్ గాంధీ పోరాటం కుర్చీకోసం కాదని ఒబిసిల కోసం అని చెప్పారు. పోరాటం చేసే ధీమా చనిపోయేంత ధైర్యం రాహుల్ గాంధీసొంతం అన్నారు. కొట్లాడితేనే ఒబిసి వాటా దక్కుతుందని చెప్పారు.తమిళనాడు తరహాలో రిజర్వేషన్ పెంపుకోసం తెలంగాణ పోరాటం చేస్తున్నదని తెలంగాణ వెనుకబడుల ఆర్థిక సామాజిక అభ్యున్నతికి ఎఐడిఎంకె మద్దతుగా పార్లమెంట్‌లో నిలుస్తోందని లోక్‌సభ ఎంపి కనిమొళి అన్నారు. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు.తర తరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన చెందారు. తమిళనా డులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నా యని అన్నారు. పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందని తెలిపారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏకైక రాష్ట్రం తమిళనాడని తెలిపారు.బిసి రిజర్వేషన్లు పెంపుకు తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు డిఎంకె మద్దతు ఇస్తోందని అఆన్నరు. సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో మద్దతు ఉంటుందని ఆయన చెప్పారు. పార్లమెంటు లో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి మద్దతు ఉంటుందని తెలిపారు. ఎన్సీపీ నేత సుప్రియా సూలె మాట్లాడుతూ రేవంత్ జీరో నుంచి మొదలు పెట్టి కార్యకర్త నుంచి సిఎం అయిన విధానం గొప్పదని కొనియాడారు.గతంలో దేశంలోనే తొలిసారిగా 69శాతం రిజర్వేషన్లను కరుణానిధి అమలు చేసారని సూలె అన్నారు. అంబేద్కర్, కరుణానిధి పేర్లు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించినట్టు రేవంత్ పేరు కూడా చరిత్రలో నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు. పీడితుల, బడుగు బర్గాల తరపున రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటం వృథాగా పోదని చెప్పారు.

## నాపై హత్యకు కుట్ర చేసినా పట్టించుకోలే.. పార్టీ ఏనాడు నాకు అండగా నిలువలే..

### రూ. 100 కోట్లకు అమ్ముడుపోని నాకు ఇతర పార్టీలోకి వెళ్లే దుస్థితి తెచ్చారు..

### మీడియా సమావేశంలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి బలమైన పునాదులు వేసిన తనకు పార్టీ ఏనాడూ అండగా నిలువ లేదని చివరకు తనపై హత్యకు కుట్ర చేస్తున్నారని పేర్కొన్న కూడా పార్టీ పట్టించుకోలేదని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఒక దళితుడు ఉంటే ఇంకొక దళితుడితో పనేంటి అన్నట్టు.. దళితుడు ఒక్కడు ఉండడమే ఎక్కువ అన్నట్టు.. ఈనాడు తన పై నమ్మిన పెద్దలే వెన్నుపోటు పొడిచారని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన అనంతరం తొలిసారి పలు ఘాటు వ్యాఖ్యలు చేశారు. తన పోరాటాన్ని ప్రజలలో కనిపించకుండా నోరునొక్కే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. అచ్చంపేటలో జరిగే అక్రమాలకు కుంభకోణాలకు నా గళాన్ని వినిపిస్తా నేను పోరాటం మొదలెడుతా.. అంటే తనను అడ్డగిస్తున్నారని, తనకు ప్రజల పక్షాన కొట్లాడడం అన్నా, మాట్లాడడం అన్నా ఇష్టమన్నారు. అలాంటి వాడిని కుక్కిన పేనోలే ఉండమంటే తన వల్ల కాదనీ , పార్టీ పేరు చెప్పి ప్రజల వద్దకి వెళ్ళినా అడగాలని ఆపాలని ప్రయత్నాలు చేస్తున్నారనీ,ఇన్నాళ్ల తాను పార్టీ కోసం చేసిన సేవలు ఇవాళపార్టీ పెద్దలు మరిచారని ఆరోపించారు.రూ.100కోట్లకు అమ్ముడుపోని తనకు ఈనాడు వేరే పార్టీలో చేరే దుస్థితి కల్పించారని ఆవేదన వ్యక్తం చేస్తారు.

## కుప్పకూలిన వైద్యరవాణా విమానం: నలుగురు ప్రయాణీకులు మృతి

**నార్త్ ఆరిజోనా(యుఎస్ఎ),ఆగస్టు 6:** ఉత్తర అరిజోనాలోని నవాజో నేషన్‌లో ఒక వైద్య రవాణా విమానం కూలిపోయిన ఘటన చోటుచేసుకుంది. విమానంలో ఉన్నట్టుండి మంటలు చెలరేగడంతో నలుగురు ప్రయాణికులు మృతి చెందినట్లు అక్కడి అధికారులు తెలిపారు. చిన్లే మున్సిపల్ విమానాశ్రయం సమీపంలో మధ్యాహ్నం 12:40 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. విమానంలో ముగ్గురు వైద్య సిబ్బంది ఒక పేషెంట్‌ను తీసుకెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుందని వెల్లడించారు. అయితే, ప్రమాదానికి గల కారణం తెలియరాలేదు. న్యూ మెక్సికోలోని అల్బుకెర్కీ నుండి బయలుదేరిన సిఎస్ఐ ఏవియేషన్ కంపెనీకి చెందిన ఈ విమానం, ఫీనిక్స్‌కు ఈశాన్యంగా 300 మైళ్లు (483 కిలోమీటర్లు) దూరంలో ఉన్న చిన్లేలోని విమానాశ్రయానికి సమీపంలో జరిగినట్లు తెలుస్తోంది. చిన్లే విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుండగా కూలిపోయిందని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు ఒక తెలిపారు. విమానం ల్యాండ్ అయ్యే సమయంలో దురదృష్టవశాత్తు ఏదో తప్పు జరగడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని జిల్లా పోలీసు కమాండర్ ఎమ్మెట్ యాజ్జీ వెల్లడించారు. ఈ ఘటనపై జాతీయ రవాణా భద్రతా బోర్డు, ఎఫ్ఎఎదర్యాప్తు చేస్తున్నాయని తెలిపారు. ఈ విషయంపై నవజో నేషన్ అధ్యక్షుడు బుయు నైగ్రెన్ సోషల్ మీడియాలో విచారం వ్యక్తం చేశారు. విమాన ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోవడం బాధకారమన్నారు. కాగా, జనవరిలో ఫిలడెల్ఫియాలో ఒక వైద్య రవాణా విమానం కూలిపోయి ఎనిమిది మంది మరణించారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్న జాతీయ రవాణా భద్రతా బోర్డు, ఆ విమానంలోని వాయిస్ రికార్డర్ పనిచేయడం లేదని తెలిపింది.



## ఫిలిప్పీన్స్ కు తెలంగాణ నుండి 2 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి

### తెలంగాణ సోనా,మొక్కజొన్నపై ఫిలిప్పీన్ ఆసక్తి

### ఢిల్లీలో ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖామంత్రి ఫ్రాన్సిస్కో పి.టి లారెల్ జూనియర్‌తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటి


**హైదరాబాద్, ఆగస్టు 6,ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రం నుండి ఫిలిప్పీన్ దేశానికి రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎగుమతి చేయనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం దేశ రాజధాని కొత్త ఢిల్లీలో ఫిలిప్పీన్ వ్యవసాయ శాఖామంత్రి ఫ్రాన్సిస్కో పి.టి లారెల్ జూనియర్ తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పౌర సరఫరాల కార్యదర్శి డి.ఎస్ చౌహాన్‌తో కలసి భేటి అయ్యారు.తెలంగాణ సోనారకం ధాన్యం,మొక్కజొన్న ఆహార ఉత్పత్తుల దిగుమతి కోసం ఫిలిప్పీన్స్ ఆసక్తితో ఉన్నారని ఆయన వివరించారు.ఈ నేపద్యంలో ఆ దేశంతోటివాణిజ్య సంబంధాలు బలోపేతం అయ్యేలా చర్చలు జరుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే బియ్యం ఎగుమతి తో తెలంగాణా రాష్ట్రం వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ బియ్యానికి ఫిలిప్పీన్ లో డిమాండ్ ఉందని ఆ దేశానికి సరిపడా 2.00 మిలియన్ మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం ఉంటుందని ఈ భేటీలో ఫిలిప్పీన్ మంత్రి పేర్కొన్నారన్నారు.తెలంగాణా నుండి బియ్యంతో పాటు ధాన్యం,మొక్కజొన్నల ఎగుమతి చేస్తూ వాణిజ్య సంబందాలు బలోపేతం చేసే దిశగా మా భేటి జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.తెలంగాణా కు చెందిన సోనా(ఆర్.ఎన్.ఆర్ 15048) ఎగుమతి చేసే ప్రతిపాదనకు ఫిలిప్పీన్ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.సానుకూల సహృద్భావ మధ్య జరిగిన భేటి తెలంగాణాఫిలిప్పీన్‌ల మధ్య మరింత మైత్రిని పెంపొందింప చేసిందన్నారు. తెలంగాణను సందర్శించాలన్న తమ అహ్వానానికి ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# పిసి ఘోష్ కమిషన్ నివేదికలో దోషులు ఎవరు?

### ఎంపీ ఈటల రాజేందర్‌పై కాంగ్రెస్ బురదజల్లే ప్రయత్నం

### కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలకు బిజెపి జంకదు

### ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి సీతారాంనాయక్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ సీతారాంనాయక్, సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర పని కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిటీ ఘోష్ నివేదిక ద్వారా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి, మాజీ ఎంపీ సీతారాంనాయక్ ఆరోపించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లోని బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు- మేడ్చల్ ఇంచార్జ్-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై నియమించిన పినాకి చంద్ర ఘోష్ కమిషన్ నివేదికపై ఆయన సుదర్శన్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డిపై నిప్పులు కక్కారు. రేవంత్‌రెడ్డి తప్పులను ప్రశ్నిస్తూ కంటిమీద కునుకు లేకుండా చేస్తూ బీసీ నేతగా ఎదిగిన ఎంపీ ఈటల రాజేందర్‌ను కాళేశ్వరంలో ఇరుకించి రాజకీయ లబ్ది పొందడానికి కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అహంకార, కుటుంబ, నియంతపాలన, అవినీతికి పరాకాష్ట కేసీఆర్ కుటుంబమని అంతకంటే పదిరెట్ల అసమర్థుడు రేవంత్‌రెడ్డి పాలన చూసిన తెలంగాణ ప్రజలకు రాష్ట్రంలో బిజెపి, తెలంగాణ రాష్ట్రసాధనలో కీలకంగా పనిచేసిన బలహీనవర్గాల ఆత్మగౌరవ ప్రతీక లాంటి ఈటల రాజేందర్ ప్రతిష్టను దెబ్బతీసి ప్రయత్నం చేస్తున్న రేవంత్‌రెడ్డి సర్కార్‌కు తగిన గుణపాఠం తప్పదన్నారు. కేసీఆర్ హాయంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన రాజేందర్ గత ఆర్థికశాఖ కార్యదర్శి రామకృష్ణారెడ్డి సూచనల మేరకు వ్యవహరించారని బిల్లుల మంజూరులో ఆయన బాధ్యత వహించాలని ఘోష్ నివేదికలో ప్రస్తుత చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు పేరు లేకపోవడం గమన్హాం అన్నారు. కుంభకోణాల కాంగ్రెస్‌పార్టీకి బిజెపిని విమర్శించే అర్హత లేదని, రాజీవ్‌గాంధీ హయాంలో జరిగిన బోఫోర్స్, బొగ్గు, దాణా కుంభకోణాలు జరిగాయని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, కాంగ్రెస్ ప్రేరేపిక ఘోష్ కమిషన్ నివేధికలో ఏవమి తేల్చలేదని, నిందితులు ఎవరో ప్రజలకు తెలియాలని ఆయన డిమాండ్ చేశారు. 420 హామీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి వాగ్దానాలను విస్మరించి ప్రజల దృష్టిని మరల్చేందుకే పిసి ఘోష్ కమిషన్ నివేదికను ముందుకు తెస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం అవినీతిపై కమిటీల పేరుతో కాలయాపన చేయడం తప్ప రేవంత్‌రెడ్డి సర్కార్ ఏలాంటి చర్యలు తీసుకోలేదని సీబీఐ చేత విచారణ జరిపిస్తే నిజాలు బయటకు వస్తాయని మాజీ ఎంపీ సీతారాంనాయక్ పేర్కొన్నారు. ఈసమావేశంలో బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, మాజీ ఎంపిటిసి ఏనుగు లక్ష్మారెడ్డి, ఘట్‌కేసర్, పోచారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, సురేశ్‌నాయక్, నాయకులు కృష్ణగౌడ్, మల్లిఖార్జున్, జైపాల్‌రెడ్డి, రమేశ్‌నాయ కుడు, సత్యనారాయణ, ఏనుగు మచ్చేంధర్‌రెడ్డి, మహేశ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ క్రీడా పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభకు అభినందన

### రెండు స్వర్ణపతకాలు సాధించడంపై

### బిసి సంక్షేమశాఖ హర్షం

**హైదరాబాద్,ఆగస్టు6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రస్థాయిలో పోటీల్లో విజయం సాధించి స్వర్ణపతాకాలు అందుకున్న ఇద్దరు గురుకుల విద్యార్థులను బుధవారం రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యదర్శి శ్రీధర్ ఘనంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల హన్మకొండ జవహర్‌లాల నెహ్రూ స్టేడియంలో జరిగిన పోటీల్లో గురుకుల కళాశాల్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 200, 400 మీటర్ల పరుగుపందెంలో వరుసగా రెండు పతకాలు విద్యార్థి శివకుమార్ సొంత చేసుకున్నట్లు వివరించారు. 600మీటర్ల పందెంలో మహబూబ్‌నగర్‌లోని గురుకుల కళాశాల్లో చదువుతున్న భరత్‌కు విజయాన్ని వరించిందన్నారు. తెలంగాణ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రభుత్వం స్టేట్ స్పోర్ట్స్ పాలసీని తెచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రాబోయే కాలంలో జాతీయ, అంతర్జాతీయ వేదికల్లో పతకాలు అందుకోవాలని ఎంజెపి కార్యదర్శి సైదులు ఆకాంక్షించారు. విద్యార్థుల ఆసక్తి మేరకు క్రీడల్లో శిక్షణ, ప్రోత్సాహం, ఆర్థికసహకారం అందిస్తున్నట్లు వెల్లడించారు.

# ఇంకా 2.10 లక్షల టన్నులు రావాలి

### లోటు యూరియాను ఈనెల కేటాయింపుతో సరఫరా చేయాలి:

### కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు రాష్ట్ర మంత్రి తుమ్మల వినతిపత్రం

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్రానికి కేటాయించిన యూరియాలో ఇంకా 2.10 లక్షల టన్నులు రావాల్సి ఉందని, ఆ మేరకు కొరత ఉందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఢిల్లీలో బుధవారం కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాకు వినతిపత్రం సమర్పించారు. ఎప్రిల్ నుండి జులై వరకు ఏర్పడిన లోటు యూరియాను ఈ నెల కేటాయింపులతో పాటే కలిపి సరఫరా చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 1.09 లక్షల టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, సరఫరాలో ఆలస్యం తలెత్తితే రైతులు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలకు రాష్ట్రానికి 1.70 లక్షల టన్నుల యూరియాను కేటాయించిందని దాన్ని తక్షణమే సరఫరా చేయాలని చెప్పారు. ఎప్రిల్ నుండి జులై వరకు రావాల్సిన యూరియాలో 2.10 లక్షల టన్నులు కొరత ఏర్పడిందన్నారు. ఈ యూరియాను కూడా ఆగస్టు నెల కేటాయింపులతో పాటే సరఫరా చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా క్రూడ్ పామాయిల్ పై దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మరో మంత్రిని కోరారు. క్రూడ్ పామాయిల్ పై దిగుమతి సుంకాన్ని 27.5 శాతం నుండి 16.5 శాతం తగ్గించడం వలన ఆయిల్ పామ్ గెలల ధర తగ్గడంతో పాటు, ఇది ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహకానికి అడ్డంకిగా మారనుందని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# రైతులకు సాంకేతిక ఫలాలు

### సాగులో ప్రయోగాలు, ఆవిష్కరణలు

### ప్రతి జిల్లాలో రైతు విజ్ఞాన కేంద్రం

### తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రైతులకు పంటల సాగులో ఆధునిక సాంకేతికను అందుబాటులో తెచ్చేందుకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆధునిక సాంకేతికత ద్వారా సాగులో ప్రయోగాలు, ఆవిష్కరణల ఫలాలను అందించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా ప్రతి జిల్లాలో రైతు విజ్ఞాన కేంద్రం (ఆర్‌వీకే) స్థాపించాలని నిర్ణయించింది. రైతులకు వాతావరణ మార్పులపై అవగాహన కల్పించడం, పంటల మార్పిడి ఆవశ్యకతను వివరించడం, నేరుగా వరి విత్తనం వేయడం, పత్తిలో కలుపు మొక్కల నివారణ వంటి వాటిని ప్రోత్సహించాలని భావిస్తోంది. అదేవిధంగా డ్రోన్లు, యంత్రాల వినియోగం, కృత్రిమ మేధ, రోబోటిక్స్ వంటి ఆదునిక సాంకేతిక సేవలను అందించాలని యోచిస్తోంది. వీటన్నింటి అమలుకు ప్రత్యేకంగా రైతు విజ్ఞాన కేంద్రాల ఏర్పాటుపై వ్యవసాయ అధికారులు దృష్టిసారిం చారు. దీనిపై ప్రతిపాదనలు రూపొందించాలని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ప్రభుత్వం ఆదేశించింది. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం తొమ్మిది ఏరువాక కేంద్రాలు, ఎనిమిది కృషి విజ్ఞాన కేంద్రాలు పనిచేస్తున్నాయి. కొత్త వాటితో పాటు, ఈ కృషి విజ్ఞా కేంద్రాలను రైతు విజ్ఞాన కేంద్రాలుగా మారుస్తారు. ఈ విధంగా రాష్ట్రంలో మరో 15 జిల్లాల్లో కొత్తగా రైతు విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆర్‌వీకేలు అందుబాటులోకి వస్తాయి. వీటిని ఏర్పాటు చేయడంతోపాటు ప్రతి కేంద్రంలో ఆరుగురు చొప్పున శాస్త్రవేత్తలను నియమిస్తారు. ఇతర సహాయ సిబ్బంది ఉంటారు. రైతు విజ్ఞాన కేంద్రాల ద్వారా ప్రయోగశాలలు ఏర్పాటు చేస్తారు.

వాటికి అనుబంధంగా విత్తన, సాగు క్షేత్రాలు ఉంటాయి. వాటిలో డ్రోన్లు, యంత్రాలపై శిక్షణ ఇస్తారు. నిత్యం రైతు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తూ రైతులకు అధునాత సాగు విధానాలపై అవగాహన కల్పిస్తారు. తద్వారా రైతులు సాగుచేసిన పంటలు అధిక దిగుబడులు వచ్చేలా, ఫలితంగా వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.

## కెసిఆర్ చెప్పినట్లుగానే జాగృతి ముందుకెళ్లింది: కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు6:** బీసీల కోసం జాగృతి తరపున అనేక పోరాటాలు నిర్వహించబోతున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. తెలంగాణ అస్తిత్వం, వనరులు, సాంస్క ృతిక వైరుధ్య పరిరక్షణ కోసం ఏర్పాటైనదే జాగృతి అని చెప్పారు. తెలంగాణ సమయంలో కేసీఆర్ చెప్పినట్టుగా జాగృతి ముందుకెళ్లిందని తెలిపారు. జయశంకర్ సార్ ఆలోచనలను తు.చ. తప్పకుండా పాటించామని చెప్పారు. ఈ నెల 15లోపు జాగృతి నూతన కమిటీల ఏర్పాటు ఉంటుందని కవిత తెలిపారు.

## స్టేజీపై మాజీ హోంమంత్రికే అవమానమా: హారీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు6:** మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ మహిళా సభ్యురాలి పట్ల ఇంత కర్కశంగా, అవమానకరంగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్టేజి పైన ఉన్న మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ప్రోటోకాల్ పాటించడం లేదని మంత్రి శ్రీధర్ బాబుపై సీరియస్ అయ్యారని, అదే సమయంలో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారన్నారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని హరీష్ రావు ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యాలకు పాల్పడడం దుర్మార్గమన్నారు.

# తెలంగాణ ఆత్మ కొత్తపల్లి జయశంకర్

### తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వి.నిత్యానందరావు




బుధవారం జయశంకర్ చిత్రపటానికి పూలమాలతో ఘననివాళులర్పిస్తున్న నిత్యానందరావు, హనుమంతరావు, శ్రీనివాస్‌గౌడ్ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది

**నాంపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ఒక తాత్త్వికుడుగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆలోచనాత్మక ఉద్యమం, సాకారానికి మూలకారకుడు, విద్యావేత్త, ప్రజల్లో చైతన్యం ప్రోదిగొల్పిన చైతన్యయోధుడు తెలంగాణ ఆత్మ కొత్తపల్లి జయశంకర్ సార్ అని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వి.నిత్యానందరావు అన్నారు. బుధవారం ఉదయం నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయంలో జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నిత్యానందరావు విశ్వవిద్యాలయ సిబ్బందితో, విద్యార్థులతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రసంగించారు. ప్రజలకు తెలంగాణ రాష్ట్రమొక భౌగోళిక హక్కుమాత్రమే కాదని, సామాజిన న్యాయం, ఆర్థిక స్వావలంబన, మన ఆత్మగౌరవమని నినదించిన ఉద్యమ మహోన్నతుడు ఆయనని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హను మంతరావు, ప్రజాసంబంధాల అధికారి శ్రీనివాస్‌గౌడ్, డిప్యూటీ రిజిస్ట్రార్ జగదీష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపుపై పునరాలోచన చేయాలి:

### నిర్మలా సీతారామ్‌తో సమావేశమైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు6:** బుధవారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపుపై పునరాలోచన చేయాలని నిర్మలాసీతారామన్‌ను కోరినట్లు మంత్రి తెలిపారు. ముడి పామాయిల్‌పై 2018 లో 44శాతం ఉన్న దిగుమతి సుంకాన్ని 27శాతం వరకు తగ్గిస్తూ వచ్చారని మంత్రి తుమ్మల వివరించారు.ఇటీవల 27.5 శాతం నుంచి 16.5 శాతానికి సుంకం తగ్గించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సుంకాల తగ్గింపు ప్రభావంతెలంగాణ ఆయిల్‌పామ్ రైతులపై తీవ్రంగా పడుతుందని చెప్పుకొచ్చారు.

## ధర్నాలో గాంధీ కుటుంబాన్ని పొగడడానికే సమయం సరిపోయింది: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద పెట్టుకున్న సభలో గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సమయం సరిపోయిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకునేందుకు, గాంధీ కుటుంబం అనుగ్రహం పొందాలన్న లక్ష్యంతో రేవంత్ రెడ్డి ఢిల్లీ సభ పెట్టుకున్నారనేది స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

## రాజకీయాలకు దూరంగా ఉంటున్నా..మెగాస్టార్ చిరంజీవి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు6:** రక్తదానం అనగానే నేను గుర్తొస్తున్నానంటే అది నా పూర్వజన్మ సుకృతం" అని మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు. ఫీనిక్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌లో మాట్లాడుతూ చిరంజీవి ఈ వ్యాఖ్యలు చేశారు. కొంత కాలంగా తాను రాజకీయాలకు దూరంగా ఉంటున్నానని ఈ సందర్భంగా చిరంజీవి తెలిపారు.అయితే, ఇటీవల ఓ రాజకీయ నాయకుడు తనను అకారణంగా దూషించారని చెప్పారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నారాయణమూర్తి, విమల, క్రాంతికిరణ్, జూలకంటి, నరసింహారావు తదితర అతిథులు

# ప్రజాచైతన్య యుద్ధ నౌక గద్దర్

### ప్రజాదర్శకుడు, నటుడు ఆర్.నారాయణమూర్తి

### వైభవంగా అధికారికంగా జరిగిన గద్దర్ వర్ధంతి

**రవీంద్రభారతి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** తన రచనలు, ఆట పాటలతో ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని నింపి ముందుకు నడిపించిన ప్రజా వాగ్గేయకారుడు, యుద్ధనౌన గద్దర్ అని ప్రముఖ ప్రజా దర్శకుడు, నటుడు ఆర్.నారాయణమూర్తి అన్నారు. గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బుధవారం ప్రభుత్వపరంగా రోజంతా జరిగిన గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని గద్దర్ యాదిలో పేరిట రెండవ వర్ధంతి కార్యక్రమంలో నారాయణమూర్తి పాల్గొని మాట్లాడారు. ఫౌండేషన్ స్థాపకుడు క్రాంతికిరణ్ నిర్వహణలో గద్దర్ పాటలు, ఆయన రచించిన అనేకగేతాలు ఉద్యమ పాటలతో రవీంద్రభారతి మార్మోగిపోయింది. ఈ సందర్భంగా నారాయణమూర్తి గద్దర్ తన జీవితాంతం బడుగు బలహీన నిమ్నవర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడుతూ తన పాట మాటలతో ఉద్యమాలను ఉవ్వెత్తున రేకెత్తించారని గుర్తుచేశారు. ముఖ్యంగా మార్క్స సిద్ధాంతం, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని సమ్మిళితంచేసి సమాజమార్పు కోసం జీవితానే అంకితం చేసిన తెలంగాణ ఉద్యమకారుడునని ప్రశంసించారు.

గద్దర్‌ను స్మరించుకొంటూ తెలంగాణ ప్రజాప్రభుత్వం ఆయన పేరున సినిమా అవార్డులు ఇవ్వడం శ్లాఘనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాగాయకుడు జయరాజ్, తెలంగాణ సాంస్కృతిక సారధి ఛైర్‌పర్సన్ విమల, సుల్తాన్ యాదగిరి కవి నర్సిరెడ్డి సిపిఎం నాయకుడు జూలకంటి రంగారెడ్డి, నరసింహారావు తదితరులు పాల్గొని ప్రసంగించి గద్దర్‌కు ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా గద్దర్‌పై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

# ఎనలేని సంతృప్తి ఇచ్చే రక్తదానం : చిరంజీవి




**రక్తదానం** ఎనలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం అనగానే నా పేరు గుర్తుకు రావడం ఎన్నో జన్మల పుణ్యఫలం: మెగాస్టార్ చిరంజీవి 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ఫీనిక్స్ ఫౌండేషన్, చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా మెగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సూపర్ హీరో తేజా సజ్జా, హీరోయిన్‌సంయుక్త అతిథులుగా హాజరయ్యారు. ఈరోజు నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమంలో 800 మంది రక్తదానం చేస్తున్నారు. సేకరించిన రక్తాన్ని ఇండియన్ ఆర్మీకి డొనేట్ చేయనున్నారు.ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ,ఈ అద్భుతమైన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక నమస్కారాలు. నాకు అత్యంత ఆప్తుడైన సురేష్ చుక్కపల్లి వారు చేస్తున్న అనేక సామాజిక కార్యక్రమాలతో పాటు గత రెండేళ్లుగా ఈ బ్లడ్ డొనేషన్ కూడా మొదలుపెట్టి నా హృదయానికి మరింత దగ్గర అయ్యారు. ఇంత చక్కటి కార్యక్రమం చేస్తున్న నా మిత్రుడు సురేష్‌కి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమానికి విచ్చేయడమే కాకుండా బ్లడ్ డొనేట్ చేసిన బిడ్డ లాంటి తేజకి హృదయపూర్వక ధన్యవాదాలు. ఇప్పుడే కాదు తన ఎన్నోసార్లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సంయుక్తకి, చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవికి మిగతా అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. రక్తదానం చేస్తున్న దాతలు అందరికీ నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. రక్తదానం చేయడం అనేది ఎనలేని సంతృప్తిని ఇస్తుంది. దాని వలన ఒక ప్రాణం నిలబడుతుంది. నేను ఇది ఎన్నో ఏళ్లుగా అనుభవిస్తున్న గొప్ప ఫీలింగ్. రక్తదానం గురించి నేను ఎన్నోసార్లు చెప్పాను. కానీ కొత్త జనరేషన్ కొత్త యువత వస్తుంది కాబట్టి ఈ విషయాన్ని మళ్లీ మళ్లీ చెప్పాల్సిన ఆవశ్యకత ఉంది. ఒక జర్నలిస్ట్ రాసిన ఆర్టికల్ చదివిన తర్వాతే నాకు బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన వచ్చింది.

ఆయనను ఇప్పటివరకూ చూడలేదు కానీ, ఎప్పుడూ గుర్తుచేసుకుంటూనే ఉంటాను. దాదాపు 27 ఏళ్ల క్రితం రక్తం దొరకక అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిసిన తర్వాత ఎందుకు రక్తం దొరకడం లేదు అనే ఒక ఆలోచన నన్ను ఎప్పుడు తొలుస్తూ ఉండేది. మన అభిమానుల్ని బ్లడ్ డొనేషన్ వైపు మళ్లించగలిగితే గనుక ఒక అత్యంత శక్తివంతమైన సామాజిక సేవ వైపు నడిపినట్లుగా ఉంటుందని, దాని ద్వారా వారికి కూడా ఒక మంచి సంతృప్తి వస్తుంది కదా, ఒక మంచి పనికి నాంది పలికిన వాడిని అవుతానని ఆరోజు ఇచ్చిన పిలుపు.. ఈరోజు లక్షల మంది రక్తదానం వైపు కదిలించింది. ఇది నాకు చాలా గర్వకారణంగా ఉంది. రక్తదానం అనగానే నా పేరు స్ఫురించడం అనేది దేవుడు నాకు ఇచ్చిన గొప్ప అవకాశం గా భావిస్తున్నాను. ఎన్నో జన్మలుగా చేసిన పుణ్యఫలంగా భావిస్తున్నాను.హీరో తేజ సజ్జామాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవికి, ఈ కార్యక్రమానికివిచ్చేసిన అందరికీ నమస్కారం. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన సురేష్ చుక్కపల్లికి హృదయపూర్వక ధన్యవాదాలు. రక్తదాతలందరికీ ధన్యవాదాలు అన్నారు. హీరోయిన్ సంయుక్త మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులకు ధన్యవాదాలు. నేను చిరంజీవి కి పెద్ద అభిమానిని. ఆయనతో ఈ వేదిక పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈరోజు ఇంతమందిరక్తదానం చేయడానికి మూల కారణమైన చిరంజీవి కి ధన్యవాదాలు.ఫీనిక్స్ గ్రూప్‌చైర్మన్‌సురేష్ చుక్కపల్లి మాట్లాడుతూ,అందరికీ నమస్కారం. మాఅన్నచిరంజీవి, తేజ, సంయుక్త అందరికీ ధన్యవాదాలు.



## ప్రభాస్ హారర్ సినిమాకి షాకింగ్ రన్ టైంతో ఫుటేజ్!

**పాన్ ఇండియా** స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో తన కెరీర్ లో ఫస్ట్ ఎవర్ హారర్ సినిమాగా చేస్తున్న చిత్రం 'ది రాజా సాబ్" కూడా ఒకటి. దర్శకుడు మారుతీతో చేస్తున్న ఈ సినిమా పట్ల కూడా ఇపుడు మంచి హైప్ నెలకొనగా చిత్ర యూనిట్ సినిమా ఆఖరి దశకి తీసుకొస్తున్నారు. అయితే ఇది వరకు తెరకెక్కించిన ఫుటేజ్ మొత్తంపై నిర్మాత రివీల్ చేసిన అంశం ఒకింత షాకింగ్ అని చెప్పాలి.మరి అంత ఫుటేజ్ నుంచి ఎలాంటి సన్నివేశాలు తీసి విడుదల చేస్తారో చూడాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో టీజీ విశ్వప్రసాద్ నిర్మాణం వహిస్తున్నారు .

## అందరి హృదయాలు దోచే 'బకాసుర రెస్టారెంట్'

**వైవిధ్యమైన** పాత్రలతో..
విభిన్న చిత్రాలతో కమెడియన్‌గా, నటుడిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రవీణ్. ఆయన తొలిసారిగా హీరోగా నటిస్తున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్'. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం హారర్ థ్రిల్లర్, కామెడీ, ఎమోషన్ అన్నీ రకాల అంశాల మేళవింపుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఎస్‌జే శివ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ నెల 8న చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా నటుడు ప్రవీణ్‌తో జరిపిన ఇంటర్వ్యూ ఇది..

**'బకాసుర రెస్టారెంట్' ఎలాంటి క?**

ఈ సినిమా ఐదు పాత్రలతో నడుస్తుంది. ఇందులో కథను నడిపించే పరమేష్ అనే పాత్రలో నేను కనిపిస్తాను. నా పాత్రలో ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఎమోషన్ కూడా ఉంటుంది. నా పాత్రకు ఉండే ఓ యాంబిషన్ ఎలా ఫుల్‌ఫిల్ అయ్యింది అనేది ఆసక్తికరంగా ఉంటుంది. మీ పాత్ర చుట్టే కథ నడవడం, మీరు హీరోగా నటించడం వల్ల ఎమైనా ప్రెజర్‌గా ఫీలవుతున్నారా? నిజం చెప్పాలంటే ఇది కొంచెం బరువే. పర్‌ఫార్మెన్స్ వైజ్ నాది రెగ్యులర్ పాత్ర కాదు. కథలో హారర్, థ్రిల్లర్, మైథాలజీ ఇలా అన్నీ మిక్స్ అయ్యాయి. ఐదు పాత్రలున్న కథను నడిపించే పాత్ర కావడంతో కాస్త టెన్షన్‌గానే ఉంది. అయితే సినిమాను దర్శకుడుఎంతో క్లారిటీగా తెరకెక్కించాడు.అయితే సినిమానుమంచి ప్రమోషన్‌తో బయటికి తీసుకరావాల్సిన బాధ్యత నాపై ఉంది. ఈ విషయంలోనాకుసినీపరిశ్రమలోని అందరూ సహకరిస్తున్నారు.



ప్రవీణ్

**ఈ సినిమాలో మీ పాత్రలోఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందా?**
ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటుఎమోషన్‌కూడా ఉంటుంది. నా పాత్రలో ఎమోషన్‌ను పండించడమే నాకు చాలెంజింగ్‌గా అనిపించింది. ఓ పెయిన్‌ఫుల్ ఎమోషన్‌తోనే ఈ కథ ఎండ్ అవుతుంది.

**తిండిబోతు దెయ్యం మిమ్ములను ఇబ్బంది పెడుతుందా?** ఇదొక కాన్సెప్ట్ కథ. ఆ తిండిబోతు దెయ్యం పెట్టే ఇబ్బంది చాలా ఎంటర్‌టైనింగ్‌గా.. ఎమోషన్‌ల్‌గా ఉంటుంది.

**కమెడియన్‌గా హీరోగామారితే కమెడియన్‌గా అవకాశాలురావని అంటుంటారు?**
-అలాంటిదేమీ లేదు. అసలు నేను హీరోగా ఫీలయితే అలాంటి ఫీలింగ్ అందరిలో వస్తుంది. **దిల్ రాజు ఈ సినిమాను పంపిణీ చేస్తున్నారని తెలిసింది?**
-శిరీష్ సినిమా చూసి మంచి కథను ఎంచుకున్నారు అన్నారు. సినిమా ఆయనకు బాగా నచ్చింది. అందుకే ఎస్వీసీ ద్వారా విడుదల చేస్తున్నాం.

**సినిమాలో ఉండే స్పెషాలిటీ ఏమిటి?**
-ముఖ్యంగా పతాక సన్నివేశాలు చాలా ఎమోషనల్‌గా ఉంటాయి. ఈ కైండ్ ఆఫ్ ఎమోషన్ ఈ సినిమాలో కూడా ఉంటుంది. ఇది అందరి హృదయాలకు హత్తుకుంటుంది.

## 'బ్యాడ్‌గర్ల్జ్' టైటిల్ లాంచ్




30 రోజుల్లో ప్రేమించడంఎలా నినివరాతో వంచి జయాన్ని అందుకున్న డైరెక్టర్‌మున్నా ధులిపూడి నుంచి వస్తున్నమరో చిత్రం 'బ్యాడ్ గాళ్జ్'. కానీ లా మంచోళ్లు అనేది ట్యాగ్ లైన్. అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ చిత్రంలో రోహన్ సూర్య, ఎమియన్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ప్రశ్విత ఎంటర్ టైన్‌మెంట్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై శశిధర్ నల్లా, ఎమ్మాడి సోమ నర్సయ్య,రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్‌ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ లిరిసిస్ట్ చంద్రబోస్ సాహిత్యం అందిస్తున్నఈచిత్రానికి అనూప్‌రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంటైటిల్ మోషన్ పోస్టం ను ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించిన గ్రాండ్ ప్రెస్‌మీట్‌లో దర్శకులు చందూ మొండేటి, శివ నిర్వాణ, కృష్ణ చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొని రివీల్ చేశారు. డైరెక్టర్ కృష్ణచైతన్య మాట్లాడుతూ ,మున్నా చాలా సరదాగా ఉంటాడు. చాలా కొద్ది మంది దర్శకులే కొత్తవాళ్లని పెట్టుకుని సినిమా చేస్తారు. నా మిత్రుడు మున్నా కష్టానికి తగిన ఫలితం రావాలి. అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అద్భుతంగా ఉంటుంది. చంద్రబోస్ పేరు ఉంటే చాలు. మొయిన్ 15 ఏళ్ల క్రితమే హీరో అవుతా అని చెప్పాడు. డైరెక్టర్ పవన్‌కి అప్పగించి నటుడిని చేశా. అక్కడి నుంచి మంచి క్యారెక్టర్స్ చేస్తూ ఇక్కడి వరకు వచ్చాడు. టీమ్ మొత్తానికి ఆల్ ది బెస్ట్‌శివ నిర్వాణ మాట్లాడుతూ,బ్యాడ్ గాళ్స్ మూవీ మంచి సక్సెస్ సాధించాలి. టీమ్ మొత్తానికి ఆల్‌ది బెస్ట్. నలుగురు కొత్త అమ్మాయిలను పెట్టి చేయడం నిజంగా సాహసమే. ఇంత యంగ్ టాలెంట్‌తో కాన్సెప్ట్ ఫిల్మ్‌ను తీస్తున్న మున్నా ముక్కుసూటి మనిషి. ఈ సినిమా అతడికి మంచి విజయాన్ని అందిస్తుంది. నిర్మాతలందరికీ మంచి డబ్బులు రావాలి. ఈ సినిమాకు రెండు మెయిన్ పిల్లర్స్ అనూప్, చంద్రబోస్. నీలి నీలి ఆకాశం ఎంతగానో వైరల్ అయింది. ఒక పాటతోనే మున్నా అందరికీ తెలిశాడు. అలాంటి పాట ఈ సినిమాలో కూడా ఒకటి ఉంది. ఈసినిమా మంచి విజయం సాధించాలి.కమెడియన్ భద్రం మాట్లాడుతూ, . ఈ సినిమా అందరికీ మంచి గుర్తింపు తీసుకురావాలని కోరుకుంటున్నా అని అన్నారు. డైరెక్టర్ చందూ మొండేటి మాట్లాడుతూ, ఈ సినిమాలో ఈ సినిమా పెద్దహిట్ అవ్వాలి.అందరికీ ఆల్‌ది బెస్ట్ అని అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ 30రోజుల్లో ప్రేమించడం ఎలా తర్వాత నేను మున్నాగారితో కలిసి వర్క్ చేస్తున్నా. ఈ సినిమా కూడా అద్భుతమైన చిత్రం అవుతుంది. నీలినీలి ఆకాశం బ్యానర్‌లో మున్నాతో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది. ఆల్ ది బెస్ట్ టు అవర్ టీమ్ అని అన్నారు. . ఈ కథను ఐదారుగురు పెద్ద నిర్మాతలకు చెప్పాను. కొత్త అమ్మాయిలతో మార్కెట్ అవుతుందా అని అడిగారు. అందుకే నేను, నా క్లాస్‌మేట్స్ డబ్బులు పెట్టి ఈ సినిమా తీశాం. బాగా చదువుకున్నవాళ్ల కథ ఇది.అమ్మాయిలను పేరెంట్స్ భయంతో పెంచుతాం. అమ్మాయిలను భయంతో కాదు ధైర్యంతో పెంచాలి అని చెప్పే కథ ఇది. అమ్మాయిలను అమ్మోరులా పెంచాలి. స్కూల్లో అమ్మాయిలను తమను తాము కాపాడుకునే సెల్ఫ్ డిఫెన్స్ ఒక సబ్జెక్ట్‌లా పెట్టాలి. మా మూవీ టీమ్ నుంచి అన్ని రాష్ట్రాల సీఎంలకు, కేంద్రప్రభుత్వానికి రిక్వెస్ట్ చేస్తున్నా. ఈ బ్యానర్ పెట్టడానికి కారణం డైరెక్టర్ మారుతి వాళ్ల స్ఫూర్తితోనే బ్యానర్ పెట్టాం. ట్రైలర్, సాంగ్స్ నచ్చితేనే మా సినిమా చూడండి. నీలినీలి ఆకాశంలాంటి సాంగ్ ఉంది. డైరెక్టర్ బుచ్చిబాబుకు ఈ కథ చెబితే ఇది చిన్నసినిమా కాదు చాలా మంచి సినిమా అవుతుందని ప్రోత్సహించాడు. సుకుమార్ గారికి టైటిల్ చెబితే అదిరిపోయిందన్నారు. ఈ నలుగురు అమ్మాయిలను లైఫ్‌లో మర్చిపోలేను. రేణూ దేశాయ్ గారు ఇందులో ఒక మంచి క్యారెక్టర్ చేశారు. నెక్ట్స్ ఈవెంట్స్‌లో ఆమె పాల్గొంటారు.

## 'జీ5' 2025లో మరో సూపర్ హిట్



**'సట్టముం నీతియుం'** సిరీస్‌కు ఇంత పెద్ద విజయాన్ని అందించిన చేసిన తెలుగు ప్రేక్షకులకుథాంక్స్.. సక్సెస్ మీట్‌లో నిర్మాత శశికళ ప్రభాకరన్‌భారతదేశంలోని అతిపెద్దస్వదేశీ ఓటిటి ప్లాట్‌ఫారమ్ అయిన జీ52025లోమరోసూపర్‌హిట్ ప్రీమియర్ తో ఆడియెన్స్ ముందుకు రాబో తోంది. సంక్రాంతికి వస్తున్నం, రాబిన్‌హుడ్, భైరవం వంటి వరుస తెలుగు సూపర్ హిట్‌లను అందించిన తర్వాత జీ5 తెలుగు ఇప్పుడు మరో అద్భుతమైన సిరీస్‌ను అందించింది. శరవణన్ ప్రధాన పాత్రలో నటించిన 'సట్టముం నీతియుం' సిరీస్‌ను జీ5 తెలుగు ప్రేక్షకులకు అందించింది. 18 క్రియేటర్స్ బ్యానర్ మీద ఈ సిరీస్‌ను శశికళ ప్రభాకరన్ నిర్మించారు. షో రన్నర్‌గా సూర్య ప్రతాప్. ఎస్ వ్యవహరించారు. బాలాజీ సెల్వరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సిరీస్ తెలుగులో రీసెంట్‌గా స్ట్రీమింగ్ అయి మిలియన్ల స్ట్రీమింగ్ మినిట్స్‌తో దూసుకుపోతోంది. ఈ క్రమంలో 'సట్టముమ్ నీతియుమ్' సక్సెస్ మీట్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు.శశికళ మాట్లాడుతూ,నిర్మాతగా ఇలా స్టేజ్ మీద మాట్లాడుతుండటం కొత్తగా ఉంది. యాంకర్‌గా ఎన్నో సార్లు మైక్ పట్టుకున్నా కూడా ఈ రోజు ఇలా కొత్తగా అనిపిస్తోంది. ఇదంతా కూడా నా భర్త ప్రభాకరణ్ వల్లే సాధ్యమైంది. ఈ సిరీస్ అందరినీ ఆకట్టుకుంటోంది.

ఈ సిరీస్‌ను ఇంత గ్రాండ్ సక్సెస్ చేసిన అందరికీ థాంక్స్. తెలుగులోనూ ఈ సిరీస్ అద్భుతంగా దూసుకుపోతోంది. ఈ సిరీస్‌కు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. బాలాజీ ఈ సిరీస్‌ను కేవలం 13 రోజుల్లోనే పూర్తి చేశారు. ఆయన వల్లే ఈ సిరీస్ ఇంత అద్భుతంగా వచ్చింది. ఆర్ట్ డైరెక్టర్ భావన మాకు ఎంతో సపోర్ట్ ఇచ్చారు. శరవణన్ సర్ ఈ సిరీస్‌కు బ్యాక్ బోన్‌లా నిల్చున్నారు. నమ్రత ప్రస్తుతం చాలా బిజీగా మారిపోయారు. ఈ సిరీస్‌లో అందరూ అద్భుతంగా నటించారు. నా భర్త ప్రభాకరణ్‌కు సిరీస్‌లు, సినిమాల పట్ల ఎంతో ప్యాషన్ ఉంటుంది. ఆయనకు ఈ ప్రాజెక్ట్ చాలా ప్రత్యేకం. ఈ సిరీస్ కోసం ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారు. ఇంత పెద్ద సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు. బాలాజీ సెల్వరాజ్ మాట్లాడుతూ,నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన నా నిర్మాతలు, జీ5 టీంకు థాంక్స్.

నా ఫస్ట్ హీరో శరవణన్ సర్. ఈ సిరీస్‌లో పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అందరూ ఈ సిరీస్‌ను చూసి ఎంజాయ్ చేస్తున్నారు. అన్నిభాషల్లో మంచి రెస్పాన్స్ వస్తుండటం ఆనందంగా ఉంది అని అన్నారు.లాయిడ్ జేవియర్ మాట్లాడుతూ,మమ్మల్ని మీడియా ఎప్పుడూ సపోర్ట్ చేస్తూనే ఉంటుంది. సట్టముం నీతియుం బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. పది రోజుల్లోనే వంద మిలియన్ల స్ట్రీమింగ్ మినిట్స్‌ను దాటేసింది. 13 రోజుల్లోనే ఇంత మంచి సిరీస్‌ను తెరకెక్కించడం మామూలు విషయం కాదు. పబ్లిక్ డిమాండ్ వల్లే ఈ సిరీస్‌ను ఇతర భాషల్లోకి డబ్ చేశాం. ప్రస్తుతం తెలుగులోనూ ఈ సిరీస్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ సిరీస్‌ను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కి థాంక్స్' అని అన్నారు. నటుడు శరవణన్ మాట్లాడుతూ,తమిళంలో ఈ సట్టముం నీతియుం సిరీస్ బ్లాక్ బస్టర్ అయింది. తెలుగులోనూ అంతే రెస్పాన్స్ వస్తోంది. ఈ సిరీస్‌ను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు. ప్రభాకరన్ మాట్లాడుతూ, 'సట్టముం నీతియుం' సిరీస్‌ను ఆడియెన్స్ బ్లాక్ బస్టర్ చేశారు. మమ్మల్ని నమ్మిన జీ5 టీంకు థాంక్స్. బాలాజీ సెల్వరాజ్ ఈ సిరీస్‌ను అతి తక్కువ రోజుల్లో పూర్తి చేశారు. ఏజీఆర్ సర్‌కి ఫస్ట్ ప్రివ్యూ వేసి చూపించాం. అందరూ సిరీస్‌ను ఆదరిస్తున్నారు. తెలుగులో మా సిరీస్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సిరీస్‌ను సక్సెస్ చేసిన అందరికీ థాంక్స్ అని అన్నారు.

## హిస్టారికల్ డ్రామా 'డేవిడ్‌రెడ్డి'



**మంచు మనోజ్,** హనుమ రెడ్డి యక్కంటి, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ పవర్ ఫుల్‌హిస్టారికల్ యాక్షన్ డ్రామా 'డేవిడ్ రెడ్డి' డైనమిక్ పోస్టర్‌తో అనౌన్స్‌మెంట్ రాకింగ్ స్టార్ మనోజ్‌మంచు తన పాత్రలను, స్క్రిప్ట్ లను సెలెక్టివ్‌గా జాగ్రత్త గా ఎంచు కుంటున్నారు. తన తాజాప్రాజెక్ట్‌హిస్టారికల్ యాక్షన్ డ్రామా. హనుమ రెడ్డి యక్కంటి దర్శకత్వం వహించగా, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై మోతుకూరి భరత్, నల్లగంగుళ వెంకట్ రెడ్డి నిర్మిస్తు న్నారు. హిస్టరీ, రెబెలియన్‌తో కూడిన ఈ చిత్రం తెలుగు సినిమాకి ఓ మైల్ స్టోన్ కానుంది. డేవిడ్ రెడ్డి అనే టైటిల్‌తో వస్తున్న ఈ సినిమా కథ 1897 నుంచి 1922 వరకూ నడుస్తుంది. ఈ స్టోరీలో మనోజ్ ఎన్నడూ చూడని పవర్ఫుల్ రోల్‌లో కనిపించనున్నారు. కుల వ్యవస్థ ఒత్తిడుల నుంచి తిరగబడి, బ్రిటిష్ సామ్రాజ్యంపై తిరుగుబాటు చేసిన ఓ రెబల్ కథ ఇది. కథ రా, గ్రౌండెడ్, ఎమోషనల్ మాస్ టచ్ తో జనం గుండెల్లో నిలిచిపోయేలా వుంటుంది. 21 సంవత్సరాల క్రితం, ఇదే రోజున మంచు మనోజ్ దొంగ దొంగదితో అరంగేట్రం చేశారు.ఇప్పుడు, సరిగ్గా రెండు దశాబ్దాల తర్వాత, తన న్యూ బ్లాస్టింగ్ వెంచర్ డేవిడ్ రెడ్డిని ప్రకటించడం విశేషం. సినిమా ప్రేమికులకి ఇది మరిచిపోలేని మెమొరబుల్ మూమెంట్. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్‌లో ఉన్న ఈ సినిమా టైటిల్ పోస్టర్ ఒక బోల్డ్ స్టేట్‌మెంట్ ఇస్తుంది. తెరపై చూపించే విప్లవానికి టోన్‌ను సెట్ చేస్తుంది. టైటిల్ డిజైన్‌ని మనోజ్ ఫేస్‌లోకి మార్చడం చాలా క్రియేటివ్‌గా వుంది. "మద్రాస్ ప్రెసిడెన్సీ లో పుట్టాడు, ఢిల్లీలో పెరిగాడు, ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వణికిస్తున్నాడు! అనే ట్యాగ్‌లైన్ కట్టిపడేసింది. విజువల్‌గా అద్భుతమైన పోస్టర్ సినిమా ఎంత పవర్ ఫుల్ గా వుంటుందో తెలియజేస్తోందన్నారు

## 'పరదా' బ్యూటిఫుల్ జర్నీ సాంగ్ రిలీజ్



**అనుపమపరమేశ్వరన్,** దర్శన రాజేంద్రన్, సంగీత, ప్రవీణ్ కాండ్రేగుల, విజయ్ డొంకడ, ఆనంద మీడియా 'పరదా' నుంచి బ్యూటీఫుల్ జర్నీ సాంగ్ ఎగరేయ్ నీ రెక్కలే రిలీజ్‌సినిమా బండి ఫేమ్ దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల 'పరదా' అనే మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతుఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఇప్పటికే రీలిజైన గ్లింప్స్, టీజర్, సాంగ్స్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు మేకర్స్ థర్డ్ సింగిల్ ఎగరేయ్ నీ రెక్కలే పాటని రిలీజ్ చేశారు.ఎగరేయ్ నీ రెక్కలే బ్యూటీఫుల్ జర్నీ సాంగ్.

స్టార్ కంపోజర్ గోపీ సుందర్ మనసు హత్తుకునేలా అద్భుతంగా కంపోజ్ చేశారు. వనమాలి రాసిన లిరిక్స్ మీనింగ్ ఫుల్‌గా వున్నాయి.

రితేష్ జిరావు తన వోకల్స్‌తోమెస్మరైజ్ చేశారు. అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్, సంగీత జర్నీ ఎమోషనల్ అండ్ హార్ట్ టచ్చింగ్‌గా వుంది. అద్భుతమైన లోకేషన్స్‌తో చిత్రీకరించిన ఈ సాంగ్ విజువల్‌గా చాలా గ్రాండ్ గా వుంది. ఈ సాంగ్ ఇన్స్టంట్‌గా హిట్ అయ్యింది. ఈ చిత్రంలో రాగ్ మయూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు.ఈ సినిమాకి మృదుల్ సుజిత్ సేన్ సినిమాటోగ్రాఫర్‌గా, ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.'పరదా' ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు రానుంది.

తారాగణం: అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్, సంగీత, రాగ్ మయూర్‌సాంకేతిక సిబ్బంది:బ్యానర్: ఆనంద మీడియాదర్శకత్వం: ప్రవీణ్ కాండ్రేగుల,నిర్మాతలు: విజయ్ డొంకాడ, శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రోహిత్ కొప్పు,సంగీతం: గోపీ సుందర్,సాహిత్యం: వనమాలి,రచయితలు: పూజిత శ్రీకాంతి, ప్రహాస్ బొప్పూడి,స్క్రిప్ట్: డాక్టర్ కృష్ణ, ప్రత్యూష,డీఓపీ: మృదుల్ సుజిత్ సేన్,ఎడిటర్: ధర్మేంద్ర కాకరాల,సౌండ్ డిజైన్: వరుణ్ వేణుగోపాల్, ఆర్ట్ డైరెక్టర్: శ్రీనివాస్ కళింగ, కాస్ట్యూమ్ డిజైనర్: పూజిత తాడికొండపీఆర్వో: వంశీశేఖర్, పబ్లిసిటీ డిజైన్స్: అనిల్ భాను.

## 'ధూమ్3' మ్యూజిక్ స్ట్రాటజీ వాడుతున్న ఆదిత్య చోప్రా





**ప్రీ రిలీజ్ గ్లింప్స్‌తో** వెండి తెరపై హృతిక్, ఎన్టీఆర్ డాన్సింగ్ మ్యాజిక్ హైప్‌ను మరింతగా పెంచే ఆలోచనలో మేకర్స్. ఆదిత్య చోప్రా గత ముప్పై ఏళ్లుగా ఇండియన్ ఇండస్ట్రీలో వైవిధ్యమైన, విప్లవాత్మకమైన ఆలోచనలతో కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తూ ఎన్నో భారీ చిత్రాలను అందించారు. తాజాగా 'వార్ 2'కోసం ఆయన తన కజ్రా రే, ధూమ్ 3 రేంజ్‌లో మ్యూజికల్ స్ట్రాటజీని ఫాలో అవ్వాలని ఫిక్స్ అయ్యారు. యశ్‌రాజ్ ఫిల్ నిర్మించిన 'వార్ 2'లో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ యాక్షన్, డ్యాన్ చూసేందుకు ఆడియెన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఆగస్టు 14 ఎప్పుడెప్పుడు వస్తుందా? అని అభిమానులు, సినీ లవర్స్ అంతా ఆసక్తితో వెయిట్ చేస్తున్నారు. ఈ క్రమంలో యశ్ రాజ్ ఫిల్మ్స్ వార్ 2 నుంచి హృతిక్, ఎన్టీఆర్ డాన్సింగ్ సాంగ్‌కు సంబంధించిన గ్లింప్స్‌ను ఈ వారంలో విడుదల చేస్తున్నారు. ఇలా గ్లింప్స్‌ను విడుదల చేయటానికి గల కారణం. ఇద్దరు మేటి డాన్సర్ చేసే డాన్సింగ్ మ్యాజిక్‌ను సిల్వర్ స్క్రీన్‌పై చూసి ఓ అనిర్వచనీయమైన అనుభూతిని పొందాలనేదే ఆలోచన.ఈ ఏడాదిలోనే అత్యంత భారీ హైప్ వచ్చిన, క్రేజ్ దక్కిన చిత్రంగా 'వార్ 2' నిలిచింది.'వార్ 2' నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ అందరినీ అలరిస్తూనే ఉంది. ప్రస్తుతం అందరి దృష్టి ఎన్టీఆర్, హృతిక్ డ్యాన్స్ నంబర్ పైనే ఉంది. ఈ విషయం నిర్మాత ఆదిత్య చోప్రాకు తెలుసు. విడుదల వరకు ఈ పాటకోసం హైప్‌ను పెంచేలా మేకర్లు ప్లానింగ్ చేస్తున్నారు. 'వార్ 2'ని బిగ్ స్క్రీన్‌లో చూసినప్పుడు, ఒకేసారి ఎన్టీఆర్, హృతిక్ కలిసి డ్యాన్స్ చేసే ఘట్టాన్ని చూసి ఎక్స్ పీరియెన్స్ చేయాలని దర్శక, నిర్మాతలు భావిస్తున్నారు అని ట్రేడ్ వర్గాలు చెబ ుతున్నాయి."ఇది క్లాసిక్ ఆదిత్య చోప్రా గొప్ప స్ట్రాటజీ. ఇప్పటి వరకు 'బంటీ ఔర్ బబ్లీ', కజ్రా రే వంటి పాటలను నేరుగా తెరపైనే చూపించారు. పైగా 'ధూమ్' పాటలన్నీ నేరుగా సిల్వర్ స్క్రీన్‌పైనే చూపించారు. =. ఇప్పుడు ఆడియెన్స్‌ను ఎన్టీఆర్‌హృతిక్ డ్యాన్స్ సాంగ్‌ను కూడా యూట్యూబ్‌లో రిలీజ్ చేయకుండా నేరుగా థియేటర్లో చూసి ఆడియెన్స్ ఎక్స్‌పీరియెన్స్ చేయాలనేది ఆదిత్య చోప్రా ప్లాన్.

# అమ్మ తొలి నేస్తం



ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో 10-19 ఏళ్ల మధ్య వయసువాళ్లున్న దేశం మనది. వీళ్ల సంఖ్య దాదాపు 5 కోట్లు ఆ దశలో శారీరక, మానసిక, సామాజిక మార్పులెన్నో చోటు చేసుకుంటాయి. అమ్మాయిలకు ఇది మరీ చిన్నదైన దశ ఈ సమయంలో తల్లిదండ్రులు ఆశ్రమంగా ఉండటం ఎంతైనా అవసరం. వాళ్లకు మీ, మార్గనిర్దేశం ఈ దశమ సాఫీగా చాటడమే కాదు, భవిష్యత్తునూ తీర్చిదిద్దుకోగలరు.

ఈ వయసు వాళ్ల ఎత్తు, బరువుల్లో మార్పులుంటాయి. అమ్మాయిల్లో రుతుక్రమం మొదలవుతుంది. భావోద్వేగాల్లో తీవ్ర మార్పులు ఉంటాయి. హార్మోన్ల ప్రభావంతో కొత్త అనుభూతులకు లోనవుతారు. కొత్త స్నేహాలు ఏర్పడతాయి. అదే సమయంలో పోల్చుకోవటం పెరిగి ఒత్తిడి ఉంటుంది. ఇష్టాలను ఏర్పరచుకోవడం, స్వతంత్రతను కోరుకోవడం మొదలవుతుంది. వాళ్ల ఆసక్తుల్ని ప్రోత్సహిస్తూనే, దారి తప్పకుండా చూడాలి.

**స్నేహం-ప్రేమ:** స్నేహాలు కీలకం. మంచినా, చెడు అయినా స్నేహితుల నుంచి వేగంగా నేర్చుకుంటారు. మంచి లక్షణాలు ఉన్నవారితో స్నేహం చేయడం గురించి చెబుతుండాలి. ఆకర్షణలకు లోనయ్యేది ఇప్పుడే ప్రేమకు, ఆకర్షణకు మధ్య తేడాలను గుర్తించడం చెప్పాలి. మానసిక ఆరోగ్యం.. ఏదైనా సమస్య ఉంటే, నిర్భయంగా చెప్పమనండి. ఒత్తిడి కారణంగా ఆత్మహత్య ఆలోచనలు తనకు గానీ, స్నేహితులకు గానీ వస్తుంటే గనుక మీతో పంచుకోమనండి. సమస్య తీవ్రంగా ఉంటే మానసిక నిపుణుల సాయం తీసుకోండి.

**నిద్ర ప్రాధాన్యం:** ఎనిమిది గంటల రాత్రి నిద్ర తప్పనిసరి. కచ్చితమైన నిద్రవేళల్ని పాటించేలా అలవాటు చేయాలి. పడకగది వాతావరణం ఆహ్లాదంగా, ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఉండాలి. నిద్రకు ముందు స్క్రీన్ టైమ్ లేకుండా చూడాలి.

**సోషల్ మీడియా ..**

ఇప్పుడు స్కూల్ పిల్లలకీ సోషల్ మీడియా ఖాతాలు ఉంటున్నాయి. ఏదైనా పోస్ట్ చేసేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోమనండి. వాస్తవాలు తెలుసుకోమనండి. వీళ్ల పెట్టే పోస్టులు ఎవరినీ కించపడిచేలా లేకుండా చూడమనాలి. చట్టపరంగా ఏవైనా చిక్కులు తెస్తాయేమో గమనించుకోమనాలి.

**వ్యాయామం- పరిశుభ్రత ..** వీళ్లలో ఊబకాయలూ ఎక్కువే నడక సైక్లింగ్ స్విమింగ్, డ్యాన్సింగ్.. ఇలా ఒకరకమైన వ్యాయమం అవసరం. వీలైతే మీరూ వాళ్లతో వెళ్లండి చేతులు కడుక్కోవడం, స్నానం, బ్రష్ చేయడం లాంటివీ గుర్తుచేస్తూ వారికి అలవాటు చేయాలి. వ్యక్తిగత పరిశుభ్రత, ముఖ్యంగా రుతుక్రమ సమయంలో పాటించాల్సిన అంశాల్ని చెప్పాలి. శానిటరీ ప్యాడ్‌ల వినియోగం, వాటిని డిస్పోజల్ చేయడం గురించి చెప్పాలి. వీటిలో ఏదీ ఒక్కరోజులో అలవాటు కాకపోవచ్చు. అలాగని నిర్లక్ష్యంగా ఉన్నారా, సమస్య జటిలం అవుతుంది. □

# సేంద్రియ సాగుతో ఆరోగ్యాన్ని పండిస్తోంది !

కన్నబిడ్డల్నే కాదు, పంటల్నీ పండించే భూమినీ కంటికి రెప్పలా కాపాడుకోగలిగేది మహిళే హైబ్రిడ్ విత్తనాలు, వాతావరణ మార్పులు. రసాయనాల వాడకంతో సంప్రదాయ పంటలెన్నో అంతరించిపోతున్నాయి.. ఆరోగ్యానికి చేటు చేస్తున్నాయి. అందుకే ఆ విత్తనాల్నీ వ్యవసాయ జీవ వైవిధ్యాన్నీ పరిరక్షిస్తూ సేంద్రియ సాగుకి శ్రీకారం చుట్టుంది. మహిళాలోకం భూమిని సంరక్షిస్తూ భవిష్యత్తుని చిగురింపచేస్తోంది. ఇలాంటి రైతుల ప్రయాణం మరెందరికో స్ఫూర్తిదాయకం !



రెక్కాడితే కానీ డొక్కాడని బతుకు పరమాత్ముల కోటేశ్వరమ్మది. ప్రమాదంలో కాలు పోగొట్టుకుంది. ఆ బాధ నుంచి కోలుకోకముందే చెయ్యి విరిగింది. అయినా నిరాశను దరిచేరనివ్వలేదు. సేంద్రియ వ్యవసాయం చేస్తూ ఆరోగ్యాన్ని పండిస్తోంది.

మాది ఫల్నారు. జిల్లా, యడ్లపాడు ఉన్నవ గ్రామం. వ్యవసాయమే జీవనాధారం. ఏడేళ్ల కిందట వ్యవసాయ శాఖ నుంచి కొందరు వచ్చి రసాయనాలు తగ్గించి, సేంద్రియ వ్యవసాయం చేయమన్నారు. దానిమీద ఆసక్తి నమ్మకం లేకపోయినా భూమికి కలుగుతున్న హాని గురించి తెలిశాక.. పదిహేను సెంట్లలో రసాయనాలు చల్లకుండా మిర్చి వేశా. మిగిలిన పాటలో తెగుళ్ల రాకుండా రసాయనాలు చల్లాను. అయినా తెగుళ్ల పట్టాయి. పంట పోయింది. కానీ, సేంద్రియ మిర్చి చెక్కు చెదరలేదు. అప్పట్నుంచీ సేంద్రియ వ్యవసాయం మొదలుపెట్టా. మంచి దిగుబడి వచ్చింది. మా జిల్లాలో ఇలా చేసిన మొదటి మహిళని నేనే. ఇంతలోనే కోవిడ్... మిర్చి లోడ్ చేసి ఇంటికి వెళ్తుంది.. వెనక నుంచి ఆటో వచ్చి ఢీకొట్టింది. తీవ్రగాయాలయ్యాయి. కోవిడ్ వల్ల ఏ ఆసుపత్రిలోనూ చేర్చుకోలేదు. రోజంతా చికిత్స అందలేదు. మరుసటి రోజు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చితే... ఇన్ఫెక్షన్ సోకింది, కాలు తీసేయాలి. ఇద్దరం కష్టపడితేనే మూడుపూటలా తినడం కష్టం... ఇప్పుడు అది కూడా సాధ్యం కాదని తెలిసి చాలా ఏడ్చాను.. ఆపరేషన్ కోసం ఉన్న ఏకరం పొలాన్నీ అమ్మేశాం. రూ.6 లక్షలకు పైగానే అప్పు చేశాం. కోలుకుని ఇంటికి వచ్చాక... సేంద్రియ వ్యవసాయం చేసిన మహిళగా నాపై వచ్చిన కథనాలు చూశా. ఆ స్ఫూర్తితోనే... పొలం కౌలుకు తీసుకుని పండించడం మొదలుపెట్టా. సర్జికల్ వాకర్ సాయంతో పొలంలోకి అడుగుపెట్టా. కానీ కొన్ని రోజులకి ఇంట్లో జారిపడితే చేయి విరిగింది. దెబ్బ మీద దెబ్బ... అయినా సాగు మానలేదు. పర్వాలేదు అనుకున్న సమయానికి తుపాను వచ్చింది. పది ఎకరాల్లో వేసిన మిర్చి, కంది, కూరగాయలన్నీ కళ్లముందే తుడిచిపెట్టుకుపోయాయి. రూ.3 లక్షల నష్టం.



అప్పుడే హైదరాబాద్, గుంటూరు నుంచి కొందరు వచ్చి... వ్యవసాయం మానేయొద్దనీ, పండించిన పంటనంతా వాళ్లే కొంటామని ఒప్పందం చేసుకున్నారు. అలా ప్రస్తుతం ఆరెకరాలు కౌలుకు తీసుకుని సేంద్రియ వ్యవసాయం చేస్తున్నా. మిర్చి, పత్తి, కంది, అరటి, క్యాబేజీ, క్యారెట్ ఇలా సుమారు 30 రకాల పంటల్ని పండిస్తున్నా. పదిమందికి ఉపాధీ కల్పిస్తున్నా. గట్టు పైనుంచే అజమాయిషీ చేస్తూ.. కూలీలతో పనిచేయించడం నాకు ఇష్టం ఉండదు. దుక్కిదున్నడం దగ్గర్నుంచీ కలుపు తీయడం, కూరగాయలు కోయడం, పత్తి ఏరడం లాంటి పనులన్నీ నేను చేస్తూ వాళ్లతోనూ చేయిస్తాను. చుట్టుపక్కల కాలనీలకు, కొన్ని ప్రైవేట్ కళాశాలలకు కూరగాయల్ని విక్రయిస్తున్నా. ప్రభుత్వమూ మాలాంటి వారికి సాయం చేస్తే రసాయన రహిత ఆహారం అందరికీ చేరువవుతుంది. □

# నల్లపూసల వైభవం







వైవాహిక బంధానికి సూచికగా, సౌభాగ్యానికి ప్రతీకగా భావించే నల్లపూసల్ని మెచ్చని మగువలుంటారా చెప్పండి! అందులోనూ శ్రావణ మాసంలో వీటికి ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. నల్లపూసల గొలుసు చేయించుకోవాలన్న ఆలోచన వచ్చిందంటే చాలు... వరలక్ష్మీ వ్రతం నాటికైనా అది తయారైతే బాగుండును అని కోరుకోని మనసుండదు. నిజానికి నలుపు రంగుని అశుభానికి గుర్తుగా భావించాం. కానీ, నల్లపూసల్ని మాత్రం మంగళకరంగా పరిగణిస్తాం. ఇవి వివాహితల స్టైల్ స్టేట్‌మెంట్‌లో ఓ భాగంగా మారిపోయాయి. అయితే ఒకప్పుడు వట్టి నల్లపూసల్నే గుచ్చుకుని వేసుకునేవారట. తర్వాత ఓ చిన్నపసిడి గొట్టం, తర్వాత గుండ్లూ, సూత్రాలు... ఇలా ఎన్నెన్నో డిజైన్లు వచ్చి చేరుతూనే ఉన్నాయి. ఆ మధ్య కనీకనిపించని బ్లాక్‌బోడ్స్‌ని ఏంచుకుంటే, తర్వాత హారాలు, నెక్లెస్‌లను పోలి ఉండేలా చేయించుకున్నారు. రాళ్లు, ముత్యాలు, పగడాలు, పచ్చలు.. వంటి నవరత్నాలతో మురిసిపోయారు. ఇప్పుడు నెటెడ్ నల్లపూసల గొలుసులే ఫ్యాషన్ అంటున్నారు. పసిడి గొలుసు చుట్టూ వల అల్లినట్లుగా వస్తుందీ డిజైన్. బంగారు తీగల మధ్యన ముత్యాలు, పగడాలు... ఉంచితే మరింత అందంగా కనిపిస్తుంది. మెడలో మరే ఆభరణం పెట్టుకోకపోయినా... నిండుగా కనిపించేలా చేస్తుంది. ఓసారి మీరూ చూడండి.









# వర్షాకాలం వచ్చిందంటే ఎముకల ఆరోగ్యానికి..

చాలు.. మార్కెట్లో ఎక్కడ చూసినా ఆలూబుఖారా పండ్లే కనిపిస్తాయి. ఈ సీజన్‌లో మాత్రమే దొరికేవీటిని తినడం వల్ల ఎన్ని లాభాలున్నాయంటే..



- ✦ క్యాలరీలు తక్కువగా, నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి కొలస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవాళ్లూ, అధిక బరువు ఉన్నవాళ్ల తరచూ తీసుకో వచ్చు.
- ✦ వీటిల్లో ఉండే పీచు పదార్థాలు జీర్ణక్రియను మెరుగు పరచడానికీ, పేగులను శుభ్రపరచడానికి తోడ్పడతాయి.
- ✦ రక్తంలో చక్కెర స్థాయులు పెరగకుండా చేసి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.
- ✦ వీటిల్లోని విటమిన్-సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. తరచూ ఇన్ఫెక్షన్ల బారినపడకుండా కాపాడుతుంది. ల. వీటిల్లోని సిట్రిక్‌యాసిడ్ ఆలసటనూ, నొప్పులను తగ్గిస్తుంది.
- ✦. మలబద్ధకం, ఇతర జీర్ణ సంబంధిత సమస్యలనుంచి కాపాడతాయి.
- ✦. ఇవి రక్తహీనతను నియంత్రీ స్తాయి.
- ✦ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. అంతేకాదు వృద్ధాప్యఛాయలను దూరం చేస్తాయి కూడా. □

## చెలి చిట్కా

- ✦ ఇంట్లో ఈగల ఎరాకుండా వుండాలంటే ఇల్లు కడిగేటప్పుడు గచ్చుమీద కొంచెం పసుపు చల్లి కడిగితే ఈగలు రాకుండా ఉంటాయి.
- ✦ కర్పూరం పొడిచేసి చల్లితే చీమలు రావు.
- ✦ సోపు నమిలితే నోటి దుర్వాసన వుండదు. □

# చికిత్స తరువాతే పెళ్లి చేయండి

వ్యథ

**ప్రశ్న:** నా వయస్సు 50 ఏళ్ళు. ఐదేళ్ళ క్రితం భర్త చనిపోయారు. చిన్న కొట్టు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాను. ఉన్న ఒక కూతురు అర్థం కాని రుగ్మతలతో బాధపడుతున్నది. ఎం.బి.ఎ చదివినప్పటికి లేని పోని భయాలతో ఆందోళన చెందుతున్నది. 30 ఏళ్ళు వస్తున్నప్పటికి పెళ్ళి వద్దంటోంది. చిన్నప్పటి నుంచి శుచి, శుభ్రత కొంత ఎక్కువగా పాటిస్తున్నది. గత ఐదేళ్ళుగా మరింత ఎక్కువ అయ్యింది. దారిలో ఎక్కడైనా గుట్కా కవర్లు కనిపిస్తే భయపడుతుంది. ఇక ఆ దారిలో వెళ్ళదు. మా బంధువులలో ఒక అతను ఎక్కువగా గుట్కా వాడేవాడు. ఆయన చిన్న వయస్సులోనే క్యాన్సర్ భారిన పడి చనిపోయాడు. అప్పటి నుంచి ఆమెకు గుట్కా అన్నా వాటిని ప్యాక్ చేసే కవర్లు అన్నా భయపట్టుకుంది. అలాగే ఎవరినీ ముట్టుకోలేదు. గుంపు వున్న చోటుకు వెళ్లదు. ఇంటికి బంధువులు వచ్చినా వారి పక్కన కూర్చోదు. వారికి నీళ్ళు ఇవ్వాలన్నా చేతికి ఇవ్వకుండా పక్కన పెడుతుంది. వాళ్ళు వెళ్ళి పోయిన తరువాత హాలు శుభ్రం చేస్తుంది. సోఫా, కుర్చీలను తడిగుడ్డతో తుడుస్తుంది. తరువాత తాను స్నానం చేస్తుంది. ఈ విషయం తెలియడం వల్ల మా యింటికి రావాలంటే బంధువులు స్నేహితులు భయపడుతున్నారు. వయస్సు మీరుతున్నందున పెళ్ళి చేయాలని ప్రయత్నం చేస్తున్నాను. ఏదో విధంగా మా అమ్మాయి లోపం తెలియడంతో సంబంధాలు రద్దవుతున్నాయి. అయితే నెల క్రితం మా బంధువుల అబ్బాయి పెళ్ళి చేసుకోవడానికి ముందుకు వచ్చాడు. అతనికి తల్లిలేదు. తండ్రి వ్యసనపరుడు అబ్బాయి ఎంబిఎ చదివి ఒక ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. నెలకు రూ.25వేలు జీతం వస్తోంది. మా అమ్మాయి లోపం తెలిసినప్పటికి, పరిస్థితుల వల్ల పెళ్లికి సుముఖత వ్యక్తం చేస్తున్నాడు. పెళ్ళియిన తరువాత మార్చుకుంటానని అంటున్నాడు. మా అమ్మాయిని అతి కష్టం మీద ఒప్పించాను. పెళ్ళి చేసుకోను అంటే ఆత్మహత్య చేసుకుంటానని భయ పెడితే సరే అన్నది. అయితే తెలిసిన వారు ఇలాంటి స్థితిలో పెళ్ళి చేస్తే అబ్బాయి కూడా బాధపడాల్సి వస్తుందని సైకియాట్రిస్టుకు చూపమని సలహా ఇస్తున్నారు. ఈ స్థితిలో మా అమ్మాయిని బాగు చేసి పెళ్లి చేసే మార్గం చెప్పండి. - ఒక సోదరి, మదనపల్లి



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు


**జవాబు:** మీ సమస్య, మీ అమ్మాయి రుగ్మత అర్థమయ్యింది. మీ అమ్మాయిలో ఫోబియా, అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఒసిడి) లక్షణాలు కనిపిస్తున్నాయి. ఒక మోస్తరు దశలో అయితే సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే సరిపోయేది. తీవ్ర స్థాయిలో ఉన్నందున సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయిస్తూ కౌన్సెలింగ్ కూడ చేస్తే మంచిది. ఇది తగ్గడానికి నెలల సమయం పట్టవచ్చు. కాబట్టి సైకియాట్రిస్టును కలసి క్రమబద్ధంగా మందులు వాడండి. ఇలాంటి వారుడాక్టరు వద్దకు రావడానికి కూడ భయపడే, అవకాశం ఉంది. అలాగే మందులు కూడా వాడటానికి ఇష్టపడక పోవచ్చు. అయితే మీరు ఓర్పు, సహనం వహించి చికిత్స చేయించండి. రుగ్మత పూర్తిగా తగ్గిన తరువాతనే పెళ్లి చేయండి. ఇలాంటి వారిలో ఫ్రిజెడిటి లక్షణాలు కూడా ఉంటాయి. అంటే శారీరక కలయిక సమయంలో సిగ్గు, బిడియం సంకోచం, భయం వ్యక్తం చేయడం కాబట్టి తొందరపడి, బలవంతంగా పెళ్లి చేస్తే కొత్త సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. పెళ్లయిన తరువాత ఆమెను మార్చుకోవడం అబ్బాయికి వీలుకాదు. వైద్య చికిత్సలు చేస్తేనే వెంటనే తగ్గుతుందన్న గ్యారెంటీ లేదు. మీరు బాధలు చెప్పుకుని, సానుభూతి పొందడం వల్ల ప్రయోజనం ఉండదు. చికిత్స చేసి పరిష్కారం కోసం ప్రయత్నం చేయండి. □



# ఐస్‌క్రీమ్ పౌడర్ ఇంట్లోనే..



మధుమేహం, సైనస్ లాంటి ఆరోగ్య సమస్యలు ఉంటే తప్ప ఐస్క్రీమ్ తినని వాళ్లు దాదాపుగా ఉండరు. పిల్లలకీ పెద్దలకీ కూడా అంతష్టం మరి. ఇది సాధారణంగా కొనుక్కుని తింటాం. ఒకవేళ ఇంట్లో చేసినా.. ఐస్‌క్రీమ్ పౌడర్ తెచ్చుకుంటాం. కానీ ఆ పౌడర్ కూడా ఇంట్లోనే చేయొచ్చు. అందుకు ఐదు పదార్థాలు అవసరమోతాయి. అవేమంటే. 200 గ్రాములు మిల్క్ పౌడర్ తీసుకుంటే అంతే పరిమాణంలో పంచదార, 10 ఎం.ఎల్ వెనీలా లేదా స్ట్రా పౌడర్ వంటి ఫుడ్ ఎసెన్స్, 10 గ్రాముల బేకింగ్ సోడా, 4 గ్రాముల పొటాషియం మెటాబైసల్ఫేట్.. అంటే నిలవుండేందుకు ఉపయోగించే ప్రిజర్వేటివ్ అన్నమాట. ఇప్పుడిక పంచదారను మెత్తగా పొడి చేసి.. ఒక పాత్రలో వేయాలి. దానికి మిల్క్ పౌడర్, బేకింగ్ సోడా, పొటాషియం మెటాబైసల్ఫేట్, వెనీలా లేదా మరేదైనా ఫుడ్ ఎసెన్స్.. వీటన్నిటినీ జోడించి బాగా కలపాలి. అంతే ఐస్క్రీమ్ పౌడర్ తయారైనట్లే దీన్ని తడి లేని, గాలి చొరబడని సీసాలోకి తీసి, ఫ్రిజ్‌లో భద్రం చేసుకోవాలి. ఇంకేముంది.. టేస్టీ టేస్టీ ఐస్క్రీమ్ ఎప్పుడంటే అప్పుడు చేసుకోవచ్చు. ఎప్పటిలా రెడీమేడ్ పౌడర్ కొనకుండా సొంతంగా చేశామన్న తృప్తి కూడా దక్కుతుంది. ఇందులో సూచించిన నిష్పత్తి ప్రకారం ఇంకా ఎక్కువ లేదా తక్కువ పరిమాణంలో చేయొచ్చు. □



# ఒకసారి శరణు వేడిన చాలును!

ఆధ్యాత్మికం

**నల్ల మస్తాన్ గారు గుంటూరుకు** వచ్చిన తొలి దినాలలో ఒక రోజు ఉరుములు, మెరుపులతో కుంభవృష్టిగా వాన కురవసాగింది. విశేషమేమిటంటే ధ్యానం చేస్తున్న మస్తాన్ గారి ఇంటిపై ఒక వర్షపుచుక్క కూడ పడకపోవటం. ఇంతలో పిడుగు పడి ఒక మేక పిల్ల. ఒక మనిషి మరణించారు. వర్షం తగ్గింది. మస్తాన్ గారు సమాధి నుండి లేవగానే మరణించిన మేకపిల్ల కనిపించింది. ఆయన దానివద్ద కూర్చొని, భగవధ్యానం చేసి, దాని చుట్టూ ముమ్మారు తిరిగి 'ఉరో' అన్నారు. ఆ మేకపిల్ల లేచి మస్తాన్ గారి పాదాల సందునుండి దూరి వెళ్లిపోయింది. ఈ వార్త ఊరంతా వ్యాపించగా పిడుగుపాటుతో మరణించిన వ్యక్తి తల్లి వచ్చి, మస్తాన్ గారి పాదాలను పట్టుకుని వల, వల దుఃఖించింది. కరుణా సముద్రుడు ఆ తల్లి దుఃఖం చూడలేకపోయాడు. శవం వద్దకు పోయి దైవ ధ్యానం చేసి, శరీరాన్ని తాకాడు. వెంటనే విగత జీవికి ప్రాణం వచ్చింది. లేచి కూర్చున్నాడు. సంగతి గ్రహించి మస్తాన్ గారి పాదాలపై పడ్డాడు. మహనీయుల కరుణకు పాత్రమైన ఏ జీవి అయినా అదృష్టవంతులే, జంతువు కావచ్చు, మనిషి కావచ్చు. షిరిడీలోని ద్వారాకామాయిలో కొలువై ఉన్న సాయి ఇందుకు భిన్నుడు కాదు. అది 1917వ సంవత్సరం.

వైశాఖ మాసం (మే నెల). ఎండలు మండిపోతాయని ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. ఒక పిచ్చి కుక్కచే కరవబడిన ఒక చిన్ని కుక్క వెంటబడ్డారు. దిక్కులేని వారికి దేవుడే దిక్కు అనే నానుడి జంతువులకు కూడా వర్తిస్తుంది. అది ద్వారకా మాయిలోనికిపరుగు తీసింది. గ్రామస్తులందరు అది బయటకు వస్తే చంపటానికి బయట నిలబడి 'బాబా! ఆ కుక్క పిచ్చిది. వెలుపలకు తరమండి, దానిని చంపెదము అనగా, సాయిబాబా పిచ్చివారలారా! దూరంగా పొండు. దిక్కులేని ఈ చిన్న జీవిని చంపదలచినారా. అన్నాడు. ఆ జీవి రక్షణ పొందింది. అంతియే కాదు దాని పిచ్చి కూడా మటుమాయమైంది. సాయినాథుని పాదధూళితో పరమ పావనమైన ద్వారకామాయిని శరణు వేడిన వారికి ఆపదలు ఆమడ దూరం పోతాయి. సాయి రక్షణ పొందిన చాలు - భీతికి తావు ఉండదు.

- యం.పి.సాయినాథ్

## జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్‌లో సెమీస్‌కు
# యుపి, పంజాబ్, జార్ఖండ్, ఎంపి



**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా 15వ సబ్ జూనియర్ పురుషుల జాతీయ ఛాంపియన్‌షిప్-2025లో ఉత్తరప్రదేశ్, పంజాబ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లాయి. తొలి మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ హాకీ జట్టు దాద్రా నాగర్ హావేలి డామన్ దయ్యూ హాకీపై 4-1 తేడాతో విజయం సాధించింది. అలీ షారుఖ్ (6, 23) రెండు గోల్స్‌తో తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించగా, రాజ్‌భర్ ప్రహ్లాద్ (42) మరియు మొహమ్మద్ అతీఫ్ రేనీ (58) కూడా గోల్స్ సాధించారు. కెప్టెన్ ధీరజ్ పాల్ (39) దాద్రా దయ్యూ తరపున ఒక గోల్ చేశాడు. అత్యధిక స్కోరుతో కూడిన పోటీలో, హాకీ పంజాబ్ 4-3 తేడాతో ఒడిశా హాకీ అసోసియేషన్‌ను ఓడించి సెమీఫైనల్లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఒడిశా కెప్టెన్ మన్దీప్ కెర్కెట్టా (10, 27, 41) తన జట్టును ప్రారంభంలోనే ఆధిక్యంలోకి నెట్టి హ్యాట్రిక్ సాధించాడు. కెప్టెన్ అర్ష్‌దీప్ సింగ్ (14) పంజాబ్ తరపున స్కోరును ముందుగానే సమం చేయడంతో వరీందర్ సింగ్ (39), అనురాగ్ సింగ్ (42), సుఖ్‌దేవ్ సింగ్ (58) విజయాన్ని సాధించారు. జార్ఖండ్ జట్టు చండీగఢ్‌ను 13-0 తేడాతో ఓడించింది. హెమ్రోమ్ టింటస్ (18, 30, 44, 45, 60) ఐదు గోల్స్‌తో ఆధిక్యంలో నిలిచాడు, దీనికి సబియన్ కిరో హ్యాట్రిక్ (1, 22, 37), హన్సా పాత్రస్ బ్రేస్ (5, 9) మద్దతు ఇచ్చాడు. గంగా టోప్నో (49), ఆశిష్ తని పూర్తి (53), మరియు అనిష్ డంగ్‌డుంగ్ (57) కూడా గోల్స్ సాధించారు. దీంతో ఛత్తీస్‌గఢ్, మణిపూర్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, పంజాబ్, హర్యానా హాకీ జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి.

## బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో
# భారత్ మహిళా బాక్సర్లకు 9 పతకాలు




**న్యూఢిల్లీ:** అండర్ 19, ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారత మహిళల బాక్సింగ్ బృందం పది వెయిట్ విభాగాలలో తొమ్మిదింటిలో పతకాలను ఖాయం చేసుకుంది. వీరిలో యక్షి క (51 కిలోలు), నిషా (54 కిలోలు), ముస్కాన్ (57 కిలోలు), విని (60 కిలోలు), నిషా (65 కిలోలు), ఆకాంక్ష ఫలస్వాల్ (70 కిలోలు), ఆర్తి కుమారి (75 కిలోలు) థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో బుధవారం జరిగిన బౌట్లలో ఘన విజయాలతో సెమీఫైనల్ బెర్తును ఖాయం చేసుకున్నారు. మరోవైపు, కృతికా వాసన్ (80 కిలోలు) మరియు ప్రాచి టోకాస్ (80+ కిలోలు) క్వార్టర్ ఫైనల్ బౌట్‌లలో బై పొందారు. అయితే, సుమన్ కుమారి (48 కిలోలు) ఉజ్బెకిస్తాన్‌కు చెందిన మప్తునా ముసుర్మోనోవా చేతిలో 2-3 తేడాతో చాలా దగ్గరగా తన క్వార్టర్ ఫైనల్ పోరులో ఓడిపోయింది. కానీ, యక్షి క తన క్వార్టర్ ఫైనల్ బౌట్‌లో మరో ఉజ్బెక్ ప్రత్యర్థి అలీవా ముక్తాసర్‌పై 3-2 తేడాతో మంచివిజయంతో భారత్ తరపున విజయాల పరంపరను ప్రారంభించింది. తరువాత, నిషా (54 కిలోలు) మరియు విని తమ కిర్గిజ్స్తాన్ ప్రత్యర్థులపై రెండు ఆధిపత్యంసాధించారు. దీంతోముస్కాన్ ఉజ్బెక్ బాక్సర్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్ బౌట్‌లో ఏకగ్రీవవిజయం సాధించి ఉదయం సెషన్‌ను ముగించింది.

## హాండ్రెడ్ లీగ్‌లో
# ఇన్విన్సిబుల్ ఘన విజయం
### 6 వికెట్లు తేడాతో లండన్ ఓటమి
### వార్నర్, కేన్ విలియమ్సన్ దారుణ ప్రదర్శన

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వేదికగా ప్రారంభమైన హండ్రెడ్ లీగ్ టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో ఇన్విన్సిబుల్ ఘన విజయం సాధించింది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఓవల్ ఇన్విన్సిబుల్స్, లండన్ స్పిరిట్ మధ్య పోటీ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇన్విన్సిబుల్స్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన లండన్ స్పిరిట్, ఇన్విన్సిబుల్స్ బౌలర్లు రషీద్ ఖాన్ (20-15-11-3), సామ్ కర్రన్ (19-10-18-3), జోర్డన్ క్లార్క్ (10-6-8-2) చెలరేగడంతో 94 బంతుల్లో 80 పరుగులకే కుప్పకూలింది. బెహ్రెన్‌డార్ఫ్, నాథన్ సౌటర్ తలో ఒక వికెట్ తీశారు. ఇక లండన్ ఇన్నింగ్స్‌లో ఆస్టన్ టర్నర్ (21), ర్యాన్ హిగ్గిన్స్ (12), మ్యాడ్‌సన్ (10) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. అంతర్జాతీయ స్టార్లు డేవిడ్ వార్నర్ (9), కేన్ విలియమ్సన్ (9) దారుణంగా విఫలమయ్యారు.

అనంతరం 81 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇన్విన్సిబుల్స్ ఆడుతూ పాడుతూ విజయతీరాలకు చేరింది. విల్ జాక్స్ 24, సామ్ కర్రన్ 14 పరుగులు చేసి ఇన్విన్సిబుల్స్‌ను గెలిపించారు. ఈ జట్టు కేవలం 69 బంతుల్లోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. సామ్ బిల్లింగ్స్ 6, డొనొవన్ ఫెరియోరా 9 పరుగులతో అజేయంగా నిలిచారు.

లండన్ బౌలర్లలో డాసన్ 2 వికెట్లు, వార్రల్, టర్నల్ తలో వికెట్ తీశారు.

# విండీస్ సిరీస్‌కు స్టార్స్ ఔట్



### బుమ్రా టు నాయర్ డౌట్
### టీమిండియాలో ఛేంజింగ్స్

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ముగిసింది. ఇప్పుడు డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్‌లో టీమ్‌ఇండియా ఆడే తదుపరి సిరీస్‌పై పడింది. ఈ సైకిల్‌లో భారత్ తదుపరి స్వదేశంలో వెస్టిండీస్‌తో రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈ టెస్టు మ్యాచ్ అక్టోబర్ 2 నుండి 14 వరకు జరగనుంది. వెస్టిండీస్‌తో తలపడే శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో టీమిండియాలో కీలక మార్పులు చేసే దిశగా భారత్ క్రికెట్ బోర్డు సెలక్టర్లు కసరత్తు చేస్తున్నారు. దీంతో ఇంగ్లాండ్‌లో రాణించిన జట్టులో ఉన్న ఆటగాళ్లలో కొందరికి వెస్టిండీస్ టెస్టులో చోటు దక్కకపోవచ్చు. ఎనిమిదేళ్ల తరువాత భారత జట్టులో చోటు దక్కించుకున్న కరుణ్ నాయర్ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఇంగ్లాండ్ పర్యటనలో నాలుగు మ్యాచ్‌లు ఆడి 21.83 సగటుతో 205 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. కీలకమైన మూడో స్థానంలో పలు మ్యాచ్‌లో ఆడినప్పటికి కూడా అక్కడ కూడా రాణించలేకపోయాడు. ఇంగ్లాండ్ పర్యటనకు అనూహ్యంగా శార్దూల్ ఠాకూర్ ఎంపిక అయ్యాడు. ఈ స్టార్ ఆల్‌రౌండర్ రెండు మ్యాచ్‌లు ఆడి కేవలం రెండు వికెట్లు మాత్రమే తీశాడు. నాలుగో టెస్టులో 41 పరుగులు చేయడమే ఈ సిరీస్‌లో అతడు బ్యాటింగ్‌లో ఇచ్చిన ఏకైక సహకారం. కండిషన్స్ దృష్ట్యా కూడా విండీస్ టెస్టులో అతడికి చోటు దక్కకపోవచ్చు. ఆకాశ్ దీప్, అర్ష్ దీప్ సింగ్ గాయాల కారణంగా అనూహ్యంగా సిరీస్ మధ్యలో అన్షుల్ కాంబోజ్‌ను ఎంపిక చేశారు. ఈ పేసర్ నాలుగో టెస్టు మ్యాచ్‌లో అరంగ్రేటం చేసినప్పటికి పెద్దగా ఆకట్టుకోలేదు. ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. సిరాజ్, ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ ఉండడంతో విండీస్‌తో సిరీస్‌లో ఇతడికి చోటు దక్కకపోవచ్చు. ఇక వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లాండ్ మ్యాచ్‌లో కేవలం 3 బుమ్రా ఆడాడు. దీని తరువాత పలు కీలక సిరీస్‌లు ఉండడంతో బుమ్రాకు స్వదేశంలో జరిగే విండీస్‌తో సిరీస్‌కు విశ్రాంతి ఇవ్వవచ్చు. కాగా రిషబ్ పంత్ గాయపడడంతో అతడి బ్యాకప్‌గా ఇంగ్లాండ్ పర్యటన మధ్యలో జగదీశన్ వచ్చాడు. ఇతడికి విండీస్ సిరీస్‌లో చోటు దక్కడం అనుమానమే. జిమ్ సెషన్‌లో గాయపడడంతో ఇంగ్లాండ్ పర్యటన మధ్యలోనే నితీశ్ కుమార్ వచ్చేశాడు. అతడు కోలుకునేందుకు చాలా సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. నాలుగో టెస్టులో రివర్స్ స్వీప్ షాట్ ఆడుతూ గాయపడిన రిషబ్ పంత్‌కు ఈ సిరీస్‌లో విశ్రాంతి ఇవ్వొచ్చు.




## ఐసిసి ర్యాంకింగ్స్‌లో
# బుమ్రా నంబర్ 1
### టాప్ 5కు జైస్వాల్.. 12 స్థానాలు ఎగబాకిన సిరాజ్



**న్యూఢిల్లీ:** ఐసీసీ ర్యాంకింగ్‌లో టెస్ట్ బౌలర్ల జాబితాలో భారత పేసర్ జస్ప్రిత్ బుమ్రా నెంబర్ వన్ గా కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న రబాడ కంటే బుమ్రా ఖాతాలో 38 రేటింగ్ పాట్లు ఎక్కువగా ఉన్నాయి. పాట్ కమిన్స్ 3, మాట్ హెన్రీ 4, జోష్ హేజిల్‌వుడ్ 5వ స్థానంలో ఉన్నారు. భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్ టాప్ 5లో చోటు దక్కించుకున్నాడు. టీమిండియా పేసర్ మహమ్మద్ సిరాజ్ 12 స్థానాలు ఎకబాకాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బుధవారం ర్యాంకింగ్‌లను విడుదల చేసింది.ఐదవ టెస్ట్‌లో సెంచరీ సాధించిన ఏకైక భారతీయ బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్ టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్‌లో 3 స్థానాలు ఎగబాకాడు. అతను టాప్ 5లో చేరాడు. అతను ఇంతకు ముందు 8వ స్థానంలో ఉన్నాడు. మరియు ఇప్పుడు 792 రేటింగ్‌తో ఐదవ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లాండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ ఒక స్థానం ఎగబాకి రెండో స్థానానికి చేరుకున్నాడు. నంబర్ 1 టెస్ట్ బ్యాట్స్‌మన్ కిరీటం జో రూట్ వద్దే ఉంది, అతను 5వ టెస్ట్‌లో సెంచరీ కూడా సాధించాడు. కాగా ఇంగ్లాండ్‌తో జరిగిన 5వ టెస్ట్‌లో సిరాజ్ మొత్తం 9 వికెట్లు తీశాడు. సిరీస్ లో బెస్ట్ బౌలింగ్ తో 23 వికెట్లు తీసి లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచిన సిరాజ్ 674 రేటింగ్‌తో టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్‌లో 15వ స్థానంలో ఉన్నాడు. ఇంతకు ముందు 27వ స్థానంలో ఉన్నాడు. అలాగే బౌలింగ్ ర్యాంకింగ్‌లో రవీంద్ర జడేజా 3 స్థానాలు కోల్పోయి 14 నుంచి 17వ స్థానానికి పడిపోయాడు.

# రెపోరేట్లు యధాతథం
### ట్రంప్ సుంకాల వార్నింగ్..అంతర్జాతీయ ధోరణులే కీలకం!



**ముంబయి, ఆగస్టు 6:** వడ్డీరేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన రిజర్వుబ్యాంకు ఈసారి మాత్రం అప్రమత్తంగా వ్యవహరించింది. ట్రంప్ ట్యారిఫ్ హెచ్చరికలు, అంతర్జాతీయ పరిణామాల రకమంలో వడ్డీరేట్లను యధాతథంగా 5.5శాతం వద్దనే ఉంచింది. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం ద్రవ్యపరపతి విధాన సమీక్ష వివరాలను తెలిపారు. ద్రవ్యోల్బణం అంచనాలకు మించి తగ్గినప్పటికీ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్‌పాయింట్లమేర తగ్గించిన ఆర్‌బిఐ జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లుకోత పెట్టింది. దీనితో ఈ ఏడాదిలో ఇప్పటివరకూ రెపోరేటు ఒకశాతంవరకూ దిగివచ్చింది. రుతు పవనాలు సమృద్ధిగా కొనసాగుతున్నందున ఆర్థి కవ్యవస్థలో కొంత ఉత్తేజం ఉందని, సాధారణం కంటే సగటు వర్షపాతం ఎక్కువ నమోదయిం దని, అమెరికా ట్యా రిఫ్‌లపై అనిశ్చితులు ఇంకా తొలగ లేదని ఆర్బీఐ గవర్నర్ అన్నారు. అందువల్లనే రెపోరేటును యధా తథంగా 5.5శాతంవద్దనే ఉంచా లని కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిందన్నారు. ఇక స్థిరమైన విధాన వైఖరిని కమిటీ మరికొంతకాలం కొనసాగిస్తుందని చెప్పారు. ఈ ద్రవ్యోల్బణం మరింత దిగివస్తుందని, ఆర్థికవ్యవస్థకు మరింత ఊతం ఇస్తుందని ఎంపిసి భావించింది.ప్రస్తుత ద్రవ్యోల్బణం స్థిరంగా 4శాతం వద్దనే ఉంది. 2025-26 ఆర్థికసంవత్స రానికిగాను ద్రవ్యోల్బణం 3.1శాతంవరకూ దిగిరావచ్చని అంచనా. కరెంటుఖాతాలోటు స్థిరమైన స్థాయిలోనే ఉండే అవకాశం ఉంది. వ్యవస్థలో ద్రవ్యలభ్యత మిగులుస్థాయిలోనే ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను వృద్ధిరేటు 6.5శాతంగా ఉంటుందని, భౌగోళిక ఆర్థిక రాజకీయ ఉద్రిక్తతలు వృద్ధికి కొంతమేర ఆటంకంగా మారే ప్రమాదం ఉన్నా భారత ఆర్థికవ్యవస్థ స్థిరంగా ముందుకువెళుతున్నదని ధరల స్థిరీకరణ కొనసాగుతోందన్నారు. బ్యాంకు లాకర్లలో ఉంచిన వస్తువులు,ఖాతాలకు సంబంధించి క్లెయిమ్ పరిష్కారాన్ని ఆర్బీఐ ప్రామాణీకరించనున్నట్లు ప్రకటించింది.


## ఇకపై మ్యూల్ ఖాతాల సెటిల్‌మెంట్లు ఈజీ..

**ముంబయి, ఆగస్టు 6:** మరణించిన వ్యక్తులకు చెందిన బ్యాంక్ ఖాతాలు, లాకర్లకు సంబంధించి క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియను ఆర్‌బిఐ ప్రామాణీకరిస్తోంది. మరణించిన వ్యక్తుల ఖాతాలు లాకర్ల పరంగా నామినీల క్లెయిమ్ సెటిల్‌మెంట్‌ప్రక్రియను సులభతరంచేయనుంది. మరణించిన వారి బ్యాం కు ఖాతాల్లోని నగదు, లాకర్లలోని ముఖ్యమైన వస్తువులను తమ వారికి సులువుగాచేరవేయడం లక్ష్యంగా ఈవిధానం మారుస్తున్నట్లుగవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ఆర్‌బిఐఎంపిసి నిర్ణయాలను వెల్లడించిన ఆయన మాట్లాడుటూ బ్యాంకింగ్ క్రమబద్ధీకరణ చట్టం 1949 ప్రకారం మరణించిన వ్యక్తుల ఖాతాల్లోని నగదు, లాకర్లు,సేఫ్‌కస్టడీలోని వస్తువులు నామినీకి చెందుతాయి. నామినీ లేదా చట్టబద్ధ వారసులుచేసే క్లెయిమ్‌లను పరిష్కరించడమే దీని ఉద్దేశ్యమని ప్రస్తుతం వివిధ బ్యాంకులు వేరువేరు పద్ధతులు అవలంభిస్తున్నాయని, ఒక్కోబ్యాంకు ఒక్కో డాక్యుమెంట్ అడు గుతున్నాయన్నారు. కానినీ లేని ఖాతాల పరంగా ఒక్కోబ్యాంకు ఒక్కోపద్ధతిపాటిస్తున్నాయి. ఇకపై అన్ని బ్యాంకుల్లోను ఒకే డాక్యుమెంటేషన్‌ప్రక్రియ ఉండటంతో పాటు ఇది సులువుగా ఉండేలా ముసాయిదా సర్క్యులర్ త్వరలో జారీచేయనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ తెలిపారు. దీనిపై ప్రజలనుంచి అభిప్రాయాలను సేకరిస్తామన్నారు. అలాగే ప్రభుత్వం జారీచేసే ట్రెజరీ బిల్స్ సిప్ పద్ధతిలో పెట్టుబడులు పెట్టే వెసులుబాటును రిటైల్ డైరెక్ట్ వేదిక ద్వారా రిటైల్ ఇన్వెస్టర్లకు కల్పించనున్నట్లు తెలిపారు.

## ట్రంప్ సుంకాల ప్రభావం తక్కువే



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** భారత ఉత్పత్తులపై అమెరికా 25 శాతం మేర సుంకాలు (టారిఫ్‌లు) విధిస్తామని, 24 గంటల్లో మరిన్ని సుంకాలు తప్పవని ట్రంప్‌చేసిన హెచ్చరికలు, వాటివల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావం చాలా పరిమితంగానే ఉంటుందని ప్రముఖ పరిశ్రమల సమాఖ్య పీహెచ్‌డీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (పీహెచ్‌డీసీసీఐ) స్పష్టం చేసింది. ఈ సుంకాల వల్ల దేశ జీడీపీపై కేవలం 0.19 శాతం మేరకే ప్రభావం ఉంటుందని బుధవారం విడుదల చేసిన ఒక నివేదికలో అంచనా వేసింది. ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానున్న ఈ సుంకాల వల్ల అమెరికాకు భారత్ నుంచి వెళ్లే సుమారు 8.1 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులపై ప్రభావం పడనుంది. ఇది భారతదేశ మొత్తం అంతర్జాతీయ వాణిజ్య ఎగుమతుల్లో 1.87 శాతానికి సమానమని పీహెచ్‌డీసీసీఐ తెలిపింది. తమ విశ్లేషణ ప్రకారం, స్థూల ఆర్థిక స్థాయిలో ఈ ప్రభావం నిర్వహించదగినదేనని పేర్కొంది. అమెరికా విధించనున్న ఈ టారిఫ్‌ల వల్ల ప్రధానంగా ఇంజనీరింగ్ వస్తువులు (1.8 బిలియన్ డాలర్లు), ఎలక్ట్రానిక్ వస్తువులు (1.4 బిలియన్ డాలర్లు), ఫార్మాస్యూటికల్స్ (986 మిలియన్ డాలర్లు), రత్నాలు, ఆభరణాలు (932 మిలియన్ డాలర్లు), రెడీమేడ్ దుస్తులు (500 మిలియన్ డాలర్లు) వంటి రంగాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని నివేదిక వివరించింది. ఈ సుంకాల ప్రభావాన్ని అధిగమించేందుకు పీహెచ్‌డీసీసీఐ నాలుగు సూత్రాల వ్యూహాన్ని ప్రతిపాదించింది. అమెరికాలోని ప్రముఖ రిటైలర్లతో చర్చించి, మెరుగైన ధరలకు ఒప్పందాలు కుదుర్చుకోవడం, ఐరోపా సమాఖ్య (ఈయూ), కెనడా, లాటిన్ అమెరికా వంటి కొత్త మార్కెట్లపై దృష్టి సారించడం వంటివి ఈ వ్యూహంలో భాగమని తెలిపింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.